ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

28-3-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 55 పేజీలు: 12 వెల: 6.50

## భారత్‌లో పర్యటనకు పుతిన్ అంగీకారం

## 2వేల వీసా అపాయింట్‌మెంట్లు రద్దు చేసిన అమెరికా

9లో

# రెండేళ్లలో పోలవరం పూర్తి



గురువారం పోలవరం ప్రాజెక్టును సందర్శించి నిర్వాసితుల సమస్యలు తెలుసుకుంటున్న సిఎం చంద్రబాబు

## 2027 డిసెంబర్ నాటికి కల సాకారం

### 11 యేళ్ల తర్వాత నిర్వాసితులను ఆదుకున్న ఘనత కూటమిదే

### ప్రాజెక్టునుంచి నీరు వదిలేలోపే పునరావాసం పూర్తి

### నిర్మాణ పనులు ఏరియల్ సర్వేద్వారా పరిశీలించిన సిఎం చంద్రబాబు

**ఏలూరు/పోలవరం,మార్చి,27, ప్రభాతవార్త :** పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. ఇప్పటికి 829 కోట్ల రూపాయలు నేరుగా నిర్వాసితుల ఖాతాల్లోకి వేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని ఆయన అన్నారు. పోలవరానికి నీరు వదిలే ముందే నిర్వాసితులందరికీ పునరావాసం పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. పోలవరం ప్రాజెక్టు ఎపికి జీవనాడి. ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను సిఎం చంద్రబాబు గురువారం ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు.అనంతరం నిర్వాసితులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. 2014లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాకముందు నిర్వాసితులకు చాలా తక్కువ పరిహారం ఇచ్చారని, 2014లో ప్రభుత్వం వచ్చాక రూ. 4,311 కోట్ల పరిహారం చెల్లించినట్లు ఆయన వివరించారు. ప్రాజెక్ట్ నిర్మాణం చురుగ్గా సాగుతున్న తరుణంలో 2019లో కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్కసారిగా పనులు నిలిచిపోయాయని ఆయన విచారం వ్యక్తం చేశారు. వైఎస్సార్సీ ప్రభుత్వం ఆదేళ్లలో ఒక్కసారి >>2


గురువారం స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ కళాశాలలో నిర్వహించిన సదస్సులో ప్రసంగిస్తున్న మంత్రి నారాయణ

## 2047కు రాష్ట్రంలో మురికివాడలుండవు..

### మౌలికవసతుల కల్పనలో మరింత అభివృద్ధి - మంత్రి నారాయణ

**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి:** మన రాష్ట్రాన్ని 2047 నాటికి మురికివాడ (స్లమ్ ఏరియాలు)ల రహితంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు పట్టణాభివృద్ధి మంత్రి నారాయణ అన్నారు. స్వర్ణాంధ్ర 2047పై >>2

# ఉగాది రోజున 'పి4' ప్రారంభానికి ఏర్పాట్లు

### ప్రతి జిల్లాకు ఓ నోడల్ అధికారి: సిఎస్ విజయానంద్



**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి:** పి4 విధానాన్ని ఈనెల30వతేది ఆదివారం మధ్యాహ్నం రాష్ట్ర సచివాలయం వెనుక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు రాష్ట్ర స్థాయిలో లాంఛనంగా ప్రారంభించనున్నారని అందుకు తగిన పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన జిల్లా కలక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో సమావేశం ద్వారా చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షించారు. పి4 (ప్రభుత్వ, ప్రవేట్,ప్రజల, భాగస్వామ్యం)తో సమాజంలోని పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ఈకార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందని తెలిపారు. ముఖ్యంగా సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న 10 శాతం మంది అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేదలను దత్తత తీసుకుని వారికి అండగా నిలిచి పేదరికం నుండి పైకి తీసుకురావాలనే ఆశయంతో పి4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే ఈ పి4 విధానంపై ప్రభుత్వం ప్రజల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించడం జరుగుతోందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న పి4 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉగాది పర్వదినం నాడు అమరావతి వేదికగా నిలవనుందన్నారు. 30వ తేదీ సాయంత్రం 5గం.ల నుండి రాత్రి 7గం.ల వరకూ ఈకార్యక్రమం జరగనుందన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చే వారందరినీ ఆదివారం మధ్యాహ్నం 3గం.ల లోపు వేదిక వద్దకు తీసుకురావాల్సి ఉందని ఆదిశగా అందరు జిల్లా కలక్టర్లు తగిన తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఇప్పటికే ఇందుకు సంబంధించి అమరావతి ప్రధాన వేదిక వద్ద ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమం కోసం రాష్ట్రవ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల నుండి స్వయం సహాయక >>2

# త్వరలో పట్టాలపైకి 'సూర్యలంక'

### రూ. 97.52 కోట్ల నిధుల విడుదలకు కేంద్రం ఆమోదం

### బీచ్‌లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి

### పర్యాటకులకు పూర్తి సౌకర్యాలతో నిర్మాణాలు: మంత్రి దుర్గేష్



**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని బాపట్ల జిల్లాలో ఉన్న సూర్యలంక బీచ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ స్వదేశీదర్శన్‌స్కీమ్ 2.0 క్రింద రూ.97.52 కోట్ల నిధుల విడుదలకు ఆమోదం లభించిందని మంత్రి కందుల దుర్గేష్ గురువారం ఒకప్రకటనలో పేర్కొన్నారు. త్వరలోనే అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో సూర్యలంక బీచ్ రూపురేఖలు మారుస్తామని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. త్వరలోనే సూర్యలంక ప్రాజెక్టు పట్టాలెక్కనుందని, సరికొత్త హంగులతో పర్యాటకులకు దర్శనమివ్వబోతుందని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ప్రధానంగా సూర్యలంక బీచ్‌లో మౌలిక వసతుల కల్పన, బీచ్‌ను పరిశుభ్రంగా ఉంచే అంశంపై దృష్టిసారించి అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించే విధంగా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. నిధుల వినియోగం విషయానికి వస్తే రూ.15.43 కోట్లతో సూర్యలంక బీచ్‌లో పర్యాటకులకు ఆహ్లాదకరమైన అనుభూతి కల్పన, రూ.4.37 కోట్లతో షాపింగ్ స్ట్రీట్ అభివృద్ధి,రూ. 7.76 కోట్లతో స్థిరమైన పర్యాటకాభివృద్ధి, పర్యాటకుల వాహనాలకు పార్కింగ్ సౌకర్యం, రూ.11.69 కోట్లతో కెనాల్ ఎక్స్‌పీరియన్స్ డెవలప్‌మెంట్, రూ.19.36 కోట్లతో సూర్యలంక ఎక్స్‌పీరియన్స్ జోన్, రూ.18 కోట్లతో ఇతర మౌలిక వసతులు కల్పించనున్నామన్నారు. అనంతరం బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్ కోసం కృషి చేస్తామన్నారు. ఇప్పటికే సూర్యలంక బీచ్ అభివృద్ధి కోసం, పర్యాటకుల స్వర్గధామంగా తీర్చిదిద్దడానికి అవసరమైన ప్రణాళికలతో కూడిన ప్రతిపాదనలు కేంద్రానికి పంపించామన్నారు. ఇటీవల న్యూఢిల్లీ వెళ్లినప్పుడు కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను కలిసి సూర్యలంక బీచ్ కు నిధులు ఇవ్వమని కోరానని అందుకు ఆయన సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే ఇచ్చిన మాట ప్రకారం త్వరితగతిన నిధులు విడుదలకు ఆమోదం తెలిపినందుకు కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌కు మంత్రి దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా నూతనటూరిజం పాలసీ, పర్యాటకరంగానికి పరిశ్రమ హోదాకల్పన తదితర వినూత్న నిర్ణయాలతో రాష్ట్ర పర్యాటకాభివృద్ధిని ప్రోత్సహిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనునిత్యం క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ, అధికారులకు విలువైనసలహాలు, సూచనలు ఇస్తూ రాష్ట్ర పర్యాటక ప్రగతికి కృషిచేస్తున్న టూరిజంసెక్రటరీ అజయ్ జైన్,ఎండీ ఆమ్రపాలి కాట, పర్యాటకశాఖ అధికారులను మంత్రి దుర్గేష్ అభినందించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రానికి మరిన్ని భారీ పర్యాటక ప్రాజెక్టులు వస్తాయని మంత్రి దుర్గేష్ అన్నారు.సమిష్టి కృషితో రాష్ట్రాన్ని పర్యాటకాంధ్రప్రదేశ్ గా తయారుచేసుకుందామని అధికారులకు పిలుపునిచ్చారు. పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తో చొరవతో కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా రాష్ట్ర పర్యాటక రంగానికి రూ.269.86 కోట్లు నిధులు విడుదలయ్యాయి. అందులో భాగంగా ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ శాస్కి స్కీమ్ క్రింద అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టులకు రూ.172.34 కోట్లు మంజూరు కాగా సంబంధిత పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తయ్యింది. తాజాగా బాపట్ల జిల్లాలోని సూర్యలంక బీచ్ కు రూ.97.52 కోట్ల విడుదలకు ఆమోదం లభించింది.పర్యాటక రంగానికి నిధుల వెల్లువతో రాష్ట్ర పర్యాటకానికి మంచి రోజులు వచ్చాయని పలువురు కొనియాడుతున్నారు.


గురువారం విజయవాడలో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న సిఎం చంద్రబాబు

## ప్రతి మైనారిటీ కుటుంబాన్ని ఉన్నత స్థితికి తెస్తా

### ప్రభుత్వ ఇఫ్తార్ విందులో సిఎం చంద్రబాబు

**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రతి ముస్లిమ్ కుటుంబాన్ని ఆర్థికంగా పైకి తీసుకుని వస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. వక్ఫ్‌బోర్డు ఆస్తులను కాపాడతామన్నారు. ముస్లిములందరికి పూర్తి గౌరవం, భద్రత ఇస్తామన్నారు. మత సామరస్యాన్ని కాపాడాతమన్నారు.తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి మైనార్టీలకు అండగా ఉందని స్పష్టం చేశారు. వారి సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. గురువారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మైనార్టీ సంక్షేమశాఖ విజయవాడలోని ఓ సమావేశ ప్రాంగణంలో ముస్లిం సోదరులకు ప్రభుత్వం ఇఫ్తార్ విందు ఇచ్చింది. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా >>2

# ఇక విదేశాలకు 'వెంకన్న'!



### అన్ని దేశాల్లోనూ తిరుమల తరహాలో ఆలయాల నిర్మాణానికి ప్రణాళికలు

### దేశంలోని రాష్ట్రాల రాజధానులకు విస్తరణ



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కోట్లాదిమంది భక్తుల ఇష్టదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వైభవాన్ని, సేవలను ఖండాంతరాలకు వ్యాప్తి చేయడానికి అవసరమైన దేవాలయాల నిర్మాణం చేపట్టాలని తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఇందుకు ప్రణాళికలు కూడా సిద్ధం చేస్తోంది. నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న తిరుమల ఏడుకొండల వేంకటేశ్వరుడు అందరి దేవుడని, మహిమాన్వితగల స్వామిగా వైఖానస ఆగమోక్తంగా పూజలందుకుంటున్నాడు. హిందువులు ఉన్న ప్రతి చోటా ఆలయాలు ఉండాలనే ధృడ సంకల్పం ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యక్తంచేయడంతో టిటిడి పాలకమండలి, అధికారులు కార్యాచరణ అమలుచేసే దిశగా అడుగులేస్తున్నారు. దేశంలోనేగాక విదేశాల్లోనూ అత్యధికంగా హిందువులు ఉన్న ప్రతి చోటా శ్రీనివాసుడి ఆలయాలు నిర్మాణం చేసి,హిందూ సనాతన ధర్మవ్యాప్తికి మరింతగా కృషి చేయాలనే భావన వ్యక్తమవుతోంది. ఇప్పటికే దేశంలోని అనేక రాష్ట్రాల రాజధానుల్లోనూ వెంకన్న ఆలయాల నిర్మాణం చేయాలని టిటిడి కృత నిశ్చయంతో ఉంది. ఈ మేరకు అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆయా రాజధానుల్లో ఆలయాల నిర్మాణం కోసం భూమి కేటాయించాలని కోరుతూ లేఖలు కూడా రాశారు. మరికొన్ని రాష్ట్రాలకు లేఖలు రూపంలో విజ్ఞప్తి చేస్తోంది. శేషాచలం కొండల్లోని సప్తగిరులపై సాక్షాత్తు శ్రీమహావిష్ణువే కలియుగంలో శ్రీవేంకటేశ్వరునిగా సాలగ్రామ శిల ద్వారా స్వయంభువుగా ...అర్చనా మూర్తిగా ఆవిర్భవించారనేది పురాణాలద్వారా తెలుస్తున్న విషయం. తిరుమల ఆలయంలో జరిగే తరహాలోనే అన్ని చోట్లా ఆలయాలు నిర్మించి నిత్యం శ్రీవారి కైంకర్యాలు, సేవలు, పూజలు జరిపించి అక్కడి భక్తులకు స్వామివారి దర్శనం కల్పించాలనే అభిప్రాయంతో ముందుకు కదులుతున్నారు. ఇప్పటికే తెలుగురాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణాతోబాటు తమిళనాడు, కర్నాటక, ఒరిస్సా,మహారాష్ట్ర, జమ్మూకాశ్మీర్, ఉత్తరాఖండ్, హర్యానా, కన్యాకుమారి, రామేశ్వరం వంటి నగరా >>2

## యువత ఉపాధికోసం ప్రతినెల జాబ్ మేళా

### రాయలసీమ హార్టీకల్చరల్ హబ్‌గా తీర్చిదిద్దుతాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పూర్తిస్థాయిలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని సిఎం చంద్రబాబు వెల్లడించారు, రెండు రోజుల కలెక్టర్ల సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నామన్నారు. రెండు రోజులు పాటు జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంపై గురువారం సిఎంఒ విడుదల చేసిన సమాచార పత్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పలు అంశాలను వివరించారు. ఇప్పటికి మూడు కలెక్టర్ల సమావేశం నిర్వహించామన్నారు. వచ్చే కలెక్టర్ల సదస్సులోగా 175 నియోజకవర్గాల్లోనూ జాబ్ మేళాలు నిర్వహించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రతి 3,6 నెలలకొకసారైనా జరగాలన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి 9 నెలలైనా ఇంకా నైపుణ్య గణన పూర్తికాకపోవడంపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక సూచనలు చేశారు. ప్రతి కలెక్టర్ ఇతరులతో పోటీ పడి పనిచేయాలని, సృజనాత్మకంగా ఆలోచించి పాలన సాగించాలని సీఎం దిశానిర్దేశం చేశారు. జోన్4లోని ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల కలెక్టర్లు సమర్పించిన నివేదికపై సీఎం చంద్రబాబు సమీక్షించామన్నారు. వృద్ధి రేటు సాధించడంతోపాటు తలసరి ఆదాయం పెంచుకునేందుకు ఏం చేయాలనే విషయాలను కలెక్టర్లు సూచించాలని సీఎం చెప్పారు. ముఖ్యంగా పాడి పరిశ్రమతోపాటు ఉద్యానవన పంటల సాగుపై రైతులను ప్రోత్సహించాలన్నారు.

రాయలసీమను హార్టీకల్చరల్ హబ్‌గా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. పాడి ద్వారా రైతులకు ఉపాధి కల్పించాలని, ప్రతి పాడి రైతుకు కనీసం రెండు పశువులు ఉండేలా చర్యలు తీసుకోవాలని సిఎం ఆదేశించారు. పాడి పశువుల మేతకు జాతీయ ఉపాధి హామీ పథకం నిధులను వాడుకోవాలని సూచించారు. కరువు వచ్చినా పాడి రైతుల ఉపాధికి ఢోకా ఉండదని, పాడి వృద్ధి చెందితే కూలీలకు ఉపాధి కూడా లభిస్తుందని సీఎం వివరించారు.తిరుపతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తిరుపతిలో ఏర్పాటు చేయనున్న రతన్ టాటా ఇన్నో వేషన్ హబ్ కు త్వరితగతిన భూమి, భవనాలను సేకరించాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఈ కేంద్రాల ద్వారా వృత్తి నిపుణులను తయారు చేయాలని సీఎం సూచించారు. రాష్ట్రంలోని ఉన్న ప్రధాన విద్యాలయాలు, వర్సిటీలను నోడల్ కేంద్రాలుగా వినియోగించుకోవాలని సూచించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్స్ ద్వారా జాతీయ, అంతరా జతీయ స్థాయిలో అవసరమైన వృత్తి నిపుణులను తయారు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ కల్పించుకుని జపాన్, జర్మనీ దేశాల్లో హోమ్ కేర్ నర్సులకు శిక్షణ ఇస్తున్నామని సిఎం చంద్రబాబుకు వివరించారు. రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పనకు ప్రతి నెలా క్రమం తప్పకుండా జాబ్ మేళాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

## చేనేత మరమగ్గాలకు ఉచిత విద్యుత్

### రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు

**విజయవాడ.మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి:** నేత కార్మికులకు, చేనేత మరమగ్గాలకు ఉచిత విద్యుత్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. కార్మికులకు నెలకు 200 యూనిట్లు, మగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కల్పిస్తూ పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి ఎన్ యువరాజ్ జిఓ 44ను బుధవారం విడుదల చేశారు. ఈ నిర్ణయం వల్ల 93 వేల మంది కార్మికులకు, 10,534 పవర్ లూమ్స్ కంపెనీలకు లబ్ధి చేకూరుతుం దని ప్రభుత్వం అంచనా వేస్తుంది. చేనేత కార్మికుల మర మగ్గాలకు ఉచిత విద్యుత్తును ఇవ్వాలని ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావే శాల్లో కీలక బిల్లుగా ప్రవేశపెట్టి ఆమోదించారు. ఈ మేరకు ఇప్పుడు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.వీటిని వెంటనే అమలు చేస్తోంది.

## భారీగా పెరగనున్న కేంద్ర జీతాలు, పెన్షన్లు

### త్వరలో 8వ వేతన కమిషన్ సిఫారసులు అమలు

**న్యూఢిల్లీ, మార్చి 27:** ఎనిమిదవ వేతన సవరణసంఘం సిఫారసులు అమలుచేస్తే ప్రస్తుతంమ ధ్యస్థాయి ఉద్యోగులు పొందుతున్న నెలసరి వేతనం లక్షరూపాయలనుంచి 1.15 లక్షల రూపాయలవరకూ పొందుతారని ట్యాక్స్ నిపుణులు పేర్కొంటున్నారు. కేవలం ఉద్యోగుల జీతభత్యాలకే కేంద్ర బడ్జెట్‌లో 1.75 లక్షలకోట్లు కేటాయించిందని దీనివల్ల ఉద్యోగుల జీతభత్యాలు మరింతగా పెరుగుతాయని అంచనా. రెండు లక్షల కోట్లు కేటాయింపులు జరిపితే జీతాలు 1,16,700చొప్పున పెరుగుతాయి. అదే బడ్జెట్‌లో జీతభత్యాలకు 2.25 లక్షలకోట్లు కేటాయింపులు జరిపితే మిడ్‌లెవల్ జీతాలు 1,18,800కు చేరతాయని ట్యాక్స్ నిపుణులు పేర్కొంటున్నారు. ఎనిమిదవ వేతన కమిషన్ 2025 ఏప్రిల్‌నాటికి ఏర్పాటుచేస్తే 2026 లేదా 2027లో వేతనసంఘం సిఫారసులు వస్తాయి. పదేళ్లకోసారి జీతభత్యాల సవరణలకోసం వేతన సంఘాలను నియమిస్తున్నారు ఏడో వేతన సంఘం 2016లో సిఫారసులు అమలుచేసారు. దీనివల్ల ప్రభుత్వంపై 1.02 లక్షలకోట్లుభారం పడింది. సవరించిన జీతాలు, పింఛన్లను 2016 జులైనుంచి అమలులోకి వచానచయి. ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌ను 2.57రెట్లుగా అంచనావేసారు. దీనితో మూలవేతనం ఏడువేలనుంచి 18వేలకు పెరిగింది.

అదే ఎనిమిదో వేతనసంఘం సిఫారసులు అమలుకువస్తే మూడు లేదా అంతకుమించి ఉంటుంది. దీనివల్ల ఉద్యోగులకు మరింతగా జీతాలు పెరుగుతాయి. ఉద్యోగసంఘాలు ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌ను 2.57 లేదా అంతకుమించి గాని లేదా ఏడో వేతన సంఘానికి అనుగుణంగా మాత్రమే ఉంటుందని అంచనావేస్తున్నాయి. ఆర్థికశాఖ మాజీకార్యదర్శి సుభాష్‌చంద్ర గార్గ్ మాట్లాడుతూ ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ 1.92గా నిర్ధారించడం అవాస్తవికంగా ఉందని అన్నారు. అలాగే పింఛన్ కూడా ప్రస్తుతం ఉన్న కనీస పింఛన్ రూ.9వేల నుంచి కొత్త వేతన సంఘం సిఫారసులు అమలుకు తెస్తే రూ.25,740లుగా ఉంటుందని ఉద్యోగసంఘాలు పేర్కొంటున్నాయి. ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌కూడా 2.86గా ఉంటుందని చెపుతున్నాయి.

28-03pg2exHMNWJQEBV.qxd:28-03pg2exHMNWJQEBV.qxd 01/01/01 9:38 AM Page 1







గురువారం పోలవరం ప్రాజెక్టు వద్ద నిర్మాణ పనులను పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు

# రెండేళ్లలో పోలవరం పూర్తి

>> కూడా నిర్వాసితుల గురించి ఆలోచించడం కానీ, పట్టించుకోవడం కానీ చేయలేదని ఆరోపించారు. కనీసం నిర్వాసితుల సమస్యల పట్ల ఆలోచించిన దాఖలాలు కూడా లేవని ఆయన అన్నారు. పోలవరం పూర్తవ్వాలంటే తెలంగాణలోని 7 ముంపు మండలాలు ఎపిలో విలీనం చేయాలని అప్పట్లో ప్రధాని మోడీని ఒప్పించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వీలైనంత వరకు నిర్వాసితులకు న్యాయం చేసి ఆదుకోవాలని ముందుకెళ్లామని. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్వాసితుల అకౌంట్లో రూ.829 కోట్లు జమ చేసినట్లు ఆయన వివరించారు. 2014-19 మధ్య అప్పటి ప్రభుత్వం ఇచ్చే పరిహారం సరిపోదని జగన్ రూ.10 లక్షలు పరిహారం ఇస్తానని అబద్దపు హామీలు ఇచ్చారని ఆయన ఆరోపించారు. ఐదేళ్ల వైఎస్సార్సీ ప్రభుత్వంలో ఒక్కపైసా బాధితులకు కూడా ఇచ్చింది లేదని. కనీసం వరదలు వచ్చినప్పుడు కూడా మిమ్మల్ని పట్టించుకోలేదని ఆయన విచారం వ్యక్తం చేశారు. మళ్లీ రానున్న రోజుల్లో మీ దగ్గరకు వచ్చి అది చేస్తాం... ఇది చేస్తాం అని చెప్పి మాయమాటలు చెబుతాడని, ప్రజలు అప్రమత్తతో ఉండాలని ఆయన సూచించారు. గత పాలకులు పోలవరం ప్రాజెక్టుకు ఏ గతి పట్టించారో కళ్లారా చూశారని, 2019లో తెలుగు దేశం ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చి ఉండుంటే 2020కి ప్రాజెక్టు పూర్తయ్యేదని ఆయన అన్నారు. ఆలస్యం చేయడం వల్ల ఖర్చు భారీగా పెరిగిపోయిందని, రూ.400 కోట్లతో డయాఫ్రం వాల్ కడితే వైఎస్సార్సీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కొట్టుకుపోయిందని అన్నారు. ఇప్పుడు మళ్లీ రూ.990 కోట్లతో కొత్త డయాఫ్రం వాల్ నిర్మిస్తున్నామని. ప్రజాధనాన్ని విచ్చలవిడిగా వృథా చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సొమ్మును ప్రజల కోసమే ఖర్చు చేయాలి తప్ప దుర్వినియోగం చేయకూడదని ఆయన అన్నారు. గత పాలకులు పోలవరం నిధులు మళ్లించారని, తాను సోమవారాన్ని పోలవరంగా మార్చుకుని పనిచేశానని అన్నారు. అప్పట్లో 33 సార్లు ప్రాజెక్టును సందర్శించి ఎప్పటికప్పుడు పనులు పర్యవేక్షించినట్లు చెప్పారు. దళారులు, మోసగాళ్లకు అవకాశం లేకుండా 2027 నాటికి పునరావాసాలు పూర్తి చేస్తామని అన్నారు. కొందరి పేర్లు తొలగించారని బాధితులు చెబుతున్నారని. విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం చెల్లిస్తామని, ఏ ఒక్కరికీ అన్యాయం జరగనివ్వమని ఆయన స్పష్టం చేశారు. పోలవరానికి కేంద్రం ఇచ్చిన నిధులను గత పాలకులు ఇతర అవసరాలకు మళ్లించారని, ప్రాజెక్టు సకాలంలో పూర్తయి ఉంటే ఈ ప్రాంత రైతులు ఈ పాటికే స్థిరపడేవారని, పోలవరం హైడల్ ప్రాజెక్టు పూర్తయి ఉంటే రూ. 2,500 కోట్ల ఆదాయం వచ్చేదని, దాన్ని కూడా ఆలస్యం చేయడంతో అదనపు భారం పడి ఖర్చు కూడా పెరిగిందని ఆయన విచారం వ్యక్తం చేశారు. భూనిర్వాసితులు బ్రహ్మాండంగా ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించారని ఆయన అభినందించారు. మీరు ధైర్యంగా ఉండాలని, ఇది ప్రజల ప్రభుత్వమని, మనందరి ప్రభుత్వమని. మంచిని మంచిగా చెప్తే మరింత మంచి జరుగుతుందని, మంచి చేసిన వారికి సహకరించకపోతే తప్పే అవుతుందని అన్నారు. ఇళ్లు నిర్మించుకునే గిరిజనులకు రూ.75 వేలు అదనంగా మన కూటమి ప్రభుత్వం అందిస్తోందని అని సీఎం చంద్రబాబు అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ పనులను పరిశీలించేందుకు గురువారం పోలవరం చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రాష్ట్రమంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు.

గురువారం మధ్యాహ్నం 12.10 ని॥లకు హెలికాప్టర్ ద్వారా పోలవరం చేరుకున్న ముఖ్యమంత్రి ముందుగా ఏరియల్ సర్వే ద్వారా ప్రాజెక్ట్ పనులను పరిశీలించారు. ముఖ్యమంత్రికి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి నాదెండ్ల మనోహర్, రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి డా॥ నిమ్మల రామానాయుడు, రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, శాసనసభ్యులు చిర్రి బాలరాజు, బడేటి రాధాకృష్ణయ్య (చంటి), మద్దిపాటి వెంకటరాజు, పత్సమట్ల ధర్మరాజు, డా॥ కామినేని శ్రీనివాస్, పితాని సత్యనారాయణ, చింతమనేని ప్రభాకర్, సొంగా రోషన్ కుమార్, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ,ఏలూరు రేంజి ఐజి జి.వి.జి. అశోక్ కుమార్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఎస్పీ కె.ప్రతాప్ శివకిశోర్, జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి,ఏపి కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, ఎపి ఎస్ సిపిసి చైర్మన్ పీతల సుజాత, ప్రభృతులు ముఖ్యమంత్రికి పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు.

# మురికివాడలుండవు..

>> నేషనల్ కాన్ఫరెన్స్‌లో భాగంగా ఒక రోజు వర్క్ షాపును స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ కళాశాలలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ విజన్ 2047లో పది సూత్రాల అమలుతో మన రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో మొదటి స్థానంలో నిలపాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధ్యేయమని తెలిపారు. 2047 నాటికి దేశం వందేళ్ల స్వాతంత్ర్య వేడుకలు జరుపుకుంటుందని, ఆ సమయానికి మన రాష్ట్రాన్ని సమగ్రమైన, సమతుల్యమైన అభివృద్ధికి నమూనాగా రూపొందిస్తామన్నారు. వికసిత్ భారత్ ఆశయాలను దృష్టిలో ఉంచుకుని సిఎం చంద్రబాబు విజన్ 2047ను రూపొందించారని పేర్కొన్నారు. విజన్ 2047లో కీలక అంశంగా అమరావతి కూడా ఉందన్నారు. అమరావతిని కేవలం మౌలిక వసతుల ప్రాజెక్ట్ మాత్రమే కాకుండా నాణ్యమైన జీవన ప్రమాణాలు కలిగి ఉండేలా డిజైన్ చేశామని చెప్పారు. పట్టణాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో అర్బన్ డెవలప్మెంట్‌కు నిధులు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అందించే నిధులతో రాష్ట్రంలో పట్టణాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఆర్థిక వనరుల వినియోగం ద్వారా పట్టణాల అభివృద్ధికి ప్లానర్‌లు, ఆర్కిటెక్ట్‌లు తమ వంతు సహకారం అందించాలని కోరారు. 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ వ్యూహాత్మక పెట్టుబడులు, సహకారం ద్వారా స్థిరమైన పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల వృద్ధి, ఆర్థిక స్థితిస్థాపకతపై ప్రాధాన్యత ఉంటుందన్నారు. భారత దేశంలోనే ఏపీని ఒక ప్రముఖ రాష్ట్రంగా తీర్చిదిద్దటానికి ఒక రోడ్ మ్యాప్‌ను రూపొందిస్తున్నామన్నారు. ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి పనికి ఒక ప్రణాళిక అవసరమని, ఒక్క రోజులో అద్భుతాలు జరగవని, మన రాష్ట్రాన్ని దేశంలోనే ప్రత్యేక గుర్తింపు రాష్ట్రంగా తీర్చిదిద్దటానికి పక్కా ప్రణాళిక అవసరమని, ఆ దిశగా ముందుకు సాగుతున్నామన్నారు,నిత్య కృషి ఉత్తమ ఫలితాలను ఇస్తుందని తెలిపారు. మన దేశంలో ప్లానింగ్ సిటీలు లేవన్నారు. ఇప్పటికీ వరదల సమయంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటున్నామని, కాని అమరావతిని ఒక ప్లానింగ్ సిటీగా రూపొందిస్తున్నామన్నారు. క్లీన్, గ్రీన్ సిటీగా అమరావతి నిలవనుందన్నారు. అనంతరం నిపుణులు నీతి అయోగ్, ఆర్థిక సలహా, ప్రజా విధానం, పట్టణ పాలన మరియు పట్టణ ప్రణాళిక తదితర అంశాలపై తమ విలువైన సూచనలు, సలహాలను అందించారు. కార్యక్రమంలో టీసీపీవో చీఫ్ ప్లానర్ ఎన్. ధీరేన్, డాక్టర్ అమోఘ్ కుమార్ గుప్తా, డాక్టర్ రమేష్ శ్రీకొండ తదితరులు పాల్గొన్నారు.

## పుష్కరాలకన్న ముందే పోలవరం జాతికి అంకితం

**ఏలూరు/పోలవరం, ప్రభాతవార్త :** పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేయడం నిర్వాశితులకు నీడకల్పించడం, 2027 డిసెంబర్ నాటికి పూర్తిచేయాలని సంకల్పించినా 2027 పుష్కరాల కన్నా ముందే ప్రాజెక్టును జాతికి అంకితం చేయడానికి కాంట్రాక్టర్లు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. గురువారం ప్రాజెక్టు వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. నిర్ధేశిత సమయానికి పని పూర్తిచేయని కాంట్రాక్టర్లలను బ్లాక్ లిస్ట్‌లో పెట్టగలమన్నారు. కాంట్రాక్టర్ల అలసత్వం వహించొద్దని హెచ్చరించారు. డయాఫ్రం వాల్ నిర్మాణాన్ని 2025 డిసెంబర్ నాటికి పూర్తిచేయాలన్నారు. ఇసిఆర్ఎఫ్ గ్యాప్ -2 పనులను 2027 డిసెంబర్ నాటికి పూర్తిచేయాలని అనుకున్న ఈ పనులను ఏప్రియల్ నాటికి పూర్తయ్యేలా కృషిచేయాలన్నారు.పర్యాటకులను ఆకర్షించే విధంగా ఐకానిక్ బ్రిడ్జ్ నిర్మించాలన్నారు. ఒక్కసారి ఓట్లు వేసినందుకు రాష్ట్రానికి ముఖ్యమైన జీవనాడి దెబ్బతినే పరిస్థితి ఏర్పడిందన్నారు. వైఎస్సార్సీ హాయాంలో జరిగిన తప్పులను చరిత్ర ఎప్పటికి క్షమించదన్నారు. గత పాలకులు అహంభావం, తెలియనితనం, రాజకీయ వివక్షత వల్ల జాతికి నష్టం చేకూరిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్రమంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

# ఇక విదేశాలకు 'వెంకన్న'!

>> ల్లోనూ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాలు ఉన్నాయి. రాష్ట్రంలో ఇటీవల కాలంలో అమరావతి, విశాఖపట్నంలో శ్రీవారి ఆలయాలు నిర్మించిన టిటిడి అక్కడ తిరుమల ఆలయంలో జరిగేలాగే పూజలు,సేవలు నిర్వహిస్తున్నారు. దాదాపు 14రాష్ట్రాల్లో ఇప్పటికే వెంకన్న ఆలయాలు నిర్మించిన టిటిడి దైనందిన పూజా కార్యక్రమాలు చేపడుతోంది. అక్కడి స్థానిక ప్రజలకు, హిందు భక్తులకు స్వామివారి సేవలను చేరువచేసింది.

**ఇక విదేశాల్లో 'వెంకన్న' ఆలయాలు:**

సనాతనహిందూధర్మం ఆచరింపబడుతున్న భారతదేశంలో హిందువులు పవిత్రంగా, విశ్వాసంతో నమ్మికొలిచే శ్రీవేంకటేశ్వరస్వామిపట్ల భక్తిభావంతో ఉంటున్నారు. హిందు కుటుంబాల్లో ఏ చిన్న కష్టం వచ్చినా, ఆపద కలిగినా వెంటనే తిరుమల వేంకటేశ్వరస్వామిని మొక్కుకుని ముడుపు కట్టి మొక్కులు తీర్చుకోవడం జరుగుతుంది. ఇందుకోసం దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి ప్రతిరోజూ లక్షమంది వరకు భక్తులు తిరుమలకు వస్తున్నారు. ఇప్పుడు విదేశాల నుండి తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య పెరిగింది. దేశంలోని తెలుగురాష్ట్రాల్లో విశాఖపట్నం, అమరావతి,హైదరాబాద్, కరీంనగర్,సిద్దిపేట, తమిళనాడులోని చెన్నై, కన్యాకుమారి, రామేశ్వరం, వేలూరు ఉలుందూరుపేట, కర్నాటక బెంగుళూరు, రాయపూర్, మహారాష్ట్ర నవీముంబై, ఒరిస్సా భువనేశ్వర్, దేశరాజధాని నగరం ఢిల్లీ, హర్యానా కురుక్షేత్ర, జమ్మూకాశ్మీర్ జమ్మూలో,ఉత్తరాఖండ్ రుకిషకేశ్‌లో, గుజరాత్ అహమ్మదాబాద్‌నగరాల్లో ఇలా అనేక చోట్ల వేంకటేశ్వరస్వామి ఆలయాలు ఉన్నాయి. ఈ ఆలయాల్లో తిరుమల తరహాలోనే వైఖానస ఆగమోక్తంగా నిత్యపూజలు, సేవలు చేస్తూ ఆయా ప్రాంత భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పిస్తున్నారు. ఇంకా దేశంలోని అనేక రాష్ట్రాల్లోనూ శ్రీవారి ఆలయాలు నిర్మించాలనే ఆశయంతో ఆయారాష్ట్రాలకు టిటిడి లేఖలు కూడా రాసింది. ఇంకా అనేక గ్రామాల్లో, మారుమూల ప్రాంతాల్లో, ఎస్సీ,ఎస్టీ,మత్స్యకార ప్రాంతాల్లోనూ ఆలయాలు నిర్మించడానికి, అసంపూర్తిగా ఉన్న ఆలయాలను పూర్తిచేయడానికి సంకల్పించింది. కాగా ప్రస్తుతానికి అమెరికా దేశంలో ప్రవాసభారతీయులు అత్యధికంగా స్థిరపడ్డారు. అమెరికా,అనుబంధ రాష్ట్రాల్లోనూ మన భారతీయులు నివాసముంటున్నారు. అక్కడ యుఎస్‌ఎలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం ఉంది. నిత్యం తిరుమల ఆలయం తరహాలోనే పూజలు,సేవలు చేస్తున్నారు. ఇక రానున్న రోజుల్లో విదేశాల్లోని ప్రతి దేశంలోనూ,రాష్ట్రాల్లోనూ హిందువులు ఉన్న ప్రతిచోటా తిరుమల ఆలయాలు నిర్మించాలనే సంకల్పం రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచనలతో టిటిడి ప్రతిపాదనలతో సిద్ధమవుతోంది.

**అన్నిరాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయాలు: టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు**

హిందూ ధర్మపరిరక్షణ వ్యాప్తికి, సనాతన ధర్మం పరిరక్షణలో బాగంగా దేశంలోని అన్ని రాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయాలు నిర్మించేందుకు ధృడసంకల్పంతో ఉన్నామని, కార్యాచరణ అమలుచేస్తున్నామని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు హిందువులు ఎక్కువగా ఉన్న ప్రతిచోటా ఆలయాలు నిర్మిస్తామన్నారు. ఆలయాల నిర్మాణం కోసం భూమి కేటాయించాలని లేఖలు కూడా రాశామన్నారు. వేగంగా అన్ని రాజధానుల్లో ఆలయాల నిర్మాణాన్ని మొదలుపెడతామన్నారు. అదేగాక చిన్నచిన్నపట్టణాలు, గ్రామాల్లో ఆర్థికస్థోమత లేక నిర్మాణంలో ఆగిపోయిన దేవాలయాలను, శిధిలావస్థకు చేరిన ఆలయాలను పునరుద్దరిస్తామని నాయుడు తెలిపారు.

# 'పి4' ప్రారంభానికి ఏర్పాట్లు

>> సంఘాలు, విద్యార్థులు, రైతులు,ఉపాధి కూలీలను ఆహ్వానించి ప్రత్యేక బస్సులు ద్వారా వారిని అమరావతి పి4 ప్రారంభోత్సవ వేదిక వద్దకు తీసుకురావాల్సి ఉంటుందని సిఎస్ చెప్పారు. సుమారు 11వేల 500 మందిని వారిలో సుమారు 3వేల మంది మహిళలు ఉండేలా ఈకార్యక్రమానికి తీసుకు రావాల్సి ఉందని తెలారు.అమరావతి సమీప జిల్లాలైన ఏలూరు,కృష్ణా,ఎన్టిఆర్,గుంటూరు జిల్లాల నుండి సుమారు 7వేల మందిని,పల్నాడు,తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల నుండి కనీసం 500 మంది వంతున ఈకార్యక్రమానికి తీసుకు రావాలన్నారు.అదే మిగతా జిల్లాల నుండి 300 మంది వంతున,దూర ప్రాంత జిల్లాలైన మన్యం,అల్లూరి సీతారామరాజు,చిత్తూరు,అన్నమయ్య,కర్నూల్,అనంతపురం,శ్రీ సత్యసాయి జిల్లాల నుండి 50 మంది వంతున తీసుకురావాలని చెప్పారు.ఇందుకు అవసరమైన ఆర్టీసు బస్సులను ఆయా జిల్లాల నుండి అందుబాటులో ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు. బస్సులు ద్వారా కార్యక్రమానికి తీసుకువచ్చే వారిని సురక్షితంగా తరలించి సురక్షితంగా వారి గమ్య స్థానాలకు తిరిగి చేర్చేందుకు వీలుగా ట్రాఫిక్,భద్రత తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పిలు తగిన ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.ప్రజలను తరలించే ప్రక్రియను రాష్ట్ర స్థాయి నుండి ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు రాష్ట్ర స్థాయిలో స్టాంప్స్ అండి రిజిస్ట్రేషన్ శాఖ ఐజి హరినారాయణను మరో ముగ్గురు ఉన్నతాధికారులను నియమించడం జరిగిందని ప్రతి జిల్లాకు ఒక నోడలు అధికారిని,ప్రతి బస్సుకు ఒక లైజన్ అధికారిని నియమించాలని సిఎస్ కలక్టర్లకు చెప్పారు. గతంలో బహిరంగ సభలకు తరలించినట్టు రొటీన్ విధానంలో కాకుండా ఒక ప్రత్యేక ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్న ఈకార్యక్రమానికి ఆయా వర్గాల ప్రజలను తీసుకురావాలని అంతేగాక ఉగాది పర్వదినాన్ని కోల్పోతున్నామనే భావన వారిలో కలగకుండా ఉండే రీతిలో తగిన వసతులు కల్పించి తీసుకురావాలని స్పష్టం చేశారు. అమరావతికి సమీప జిల్లాల నుండి తరలించే వారిని అదే రోజు ఉదయం బయలు దేరే విధంగా చూసుకుని వారికి అల్పాహారం, మధ్యాహ్న భోజనం,రాత్రి భోజన ఏర్పాట్లు,దూర ప్రాంత జిల్లాలకు చెందిన వారు ఒక రోజు ముందే బయలుదేరాల్సి ఉన్నందున రెండు రోజులకు తగిన వసతి ఏర్పాట్లు చేయాలని సిఎస్ విజయానంద్ స్పష్టం చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 28-03-2025, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
చతుర్దశి రా.7.56
పూర్వాభాద్ర రా.10.09
వర్జ్యం ఉ.6.19-7.45
దు.ఉ.8.41-9.30,
2) మ.12.45-1.34
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆర్థిక పరిస్థితి కొంతవరకు అనుకూలం.

**వృషభం:** వృత్తి, వ్యాపారాలలో విస్తరిస్తారు. నూతన ఉద్యోగావకాశాలు పొందుతారు. వాహనసౌఖ్యం.

**మిథునం:** రుణవత్తిడులు తొలగుతాయి. దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు.

**కర్కాటకం :** అనుకోని అతిథుల నుండి శుభవార్తలు అందుకుంటారు. ఆకస్మిక ధనలాభాలు పొందుతారు.

**సింహం:** దీర్ఘకాలిక సమస్యలు ఎదురైన నిదానంగా పరిష్కరించుకుంటారు. ఖర్చులు పెరుగుతాయి.

**కన్య :** దూరప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి.

**తుల :** బంధువులను కలిసి కష్ట సుఖాలను పంచుకుంటారు. సంతానం నూతన విద్యావకాశాలు పొందుతారు.

**వృశ్చికం:** ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**ధనుస్సు:** కుటుంబ సమస్యలు తీరి ఊరట చెందుతారు. కొత్త పరిచయాలు పెరుగుతాయి. క్రయవిక్రయాలు.

**మకరం:** చేపట్టిన కార్యక్రమాలలో విజయం సాధిస్తారు. రుణబాధల నుండి విముక్తి పొందుతారు.

**కుంభం:** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. నూతన వస్తు వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**మీనం :** వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## వల్లభనేని బెయిలు పిటిషన్ డిస్మిస్

**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్‌పార్టీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి సెషన్స్ కోర్టు బిగ్ షాక్ ఇచ్చింది. వంశీ బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో బెయిల్ కోరుతూ విజయవాడ 12 అదరపు డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్టులో వంశీ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై విచారణను నిర్వహించింది. వాదోపవాదాలను పరిశీలించిన న్యాయస్థానం ఇటీవల ఈ అంశంపై తీర్పు రిజర్వు చేసింది. గురువారం తీర్పును ప్రకటిస్తూ బెయిల్ పిటిషనన డిస్మిస్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారిచేసింది ధర్మాసనం. గన్నవరంలో టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వల్లభనేని వంశీ ఏ71గా ఉన్నారు. ఇక సత్య వర్ధన్ కిడ్నాప్ కేసులోనూ వంశీ ముద్దాయిగా ఉన్నారు. ఈ కేసుల్లో వంశీ రిమాండ్ ఖైదీగా ఉన్నారు. బెయిల్ కోరుతూ కోర్టులను ఆశ్రయిస్తు న్నప్పటికీ.. ఆయనకు చుక్కెదురవుతుంది.

## ఎపి-గేట్స్ ఫౌండేషన్ మధ్య ఒప్పందం

### అమలుకు టాస్క్ ఫోర్స్

**విజయవాడ మార్చి 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి-బిల్‌గేట్స్ ఫౌండేషన్ మధ్య ఒప్పందం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసింది. సుపరిపాలన, సాగులో ఏఐ సాంకేతికత, వైద్యారోగ్యం, జీవన ప్రమాణాల పెంపుపై ఏపీ ప్రభుత్వం గేట్స్ ఫౌండేషన్‌తో ఇటీవల ఒప్పందం చేసుకున్న సంగతి తెలిసిందే దీని అమలుపై మొత్తం 26 మంది అధికారులతో తాజాగా టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసింది మానవ వనరుల అభివృద్ధి సాధారణ పరిపాలన శాఖతో పాటు గ్రామవార్డు సచివాలయశాఖ కార్యదర్శులు ఇందులో సభ్యులుగా ఉంటారు. ఎంవోయూ కుదుర్చుకున్న అంశాల అమలును పర్యవేక్షించాల్సిందిగా టాస్క్ ఫోర్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది.

# కొత్త బడ్జెట్ పన్ను శ్లాబ్‌లు ఏప్రిల్ 1 నుంచి అమలు

**న్యూఢిల్లీ, మార్చి 27:** బడ్జెట్‌లో పొందుపరిచిన కొత్త అంశాలన్నీ కూడా మరో రెండుమూడు రోజుల్లో అమలుకు రానున్నాయి.ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి క్రెడిట్‌కార్డు రివార్డులు, యుపిఐ సేవలు, ఆదాయపు పన్ను శ్లాబుల్లో మార్పులు అమలులోకి వస్తాయి. ఐటికి సంబందించినంతవరకూ ఇటీవల బడ్జెట్‌లో 12 లక్షల రూపాయల వరకూ ఎలాంటి పన్నులేదని తేల్చారు. ప్రామాణిక తగ్గింపు కింద రూ.75 వేలు కలుపుకుంటే రూ.12.75 లక్షలవరకూ ఎలాంటిపన్ను చెల్లించనవసరంలేదని వేతన జీవులకు ఊరట ఇచ్చారు.

రూ.25 వేలుగా ఉన్న రిబేట్‌ను ఇపుడు రూ.60 వేలకు పెంచారు. బ్యాంకు డిపాజిట్లపై సీనియర్ సిటిజన్లకు వార్షిక వడ్డీ 50 వేలు దాటితే టిడిఎస్ వసూలుచేస్తారు. ఇపుడు ఆమొత్తం వడ్డీ పరిమితి రూ.లక్షకు పెంచారు. అలాగే 60 ఏళ్లలోపు వారికి రూ.40 వేలనుంచి ఉన్న పరిమితి 50 వేలకు పెంచారు. ఇక సరళీకృత విదేశీ చెల్లింపులు కింద ఒక ఆర్థికసంవత్సరంలో ఏడు లక్షలు దాటితే టిడిఎస్‌కింద వసూలు చేస్తున్నారు.

ఈ పరిమితిని ఇపుడు రూ.10 లక్షలకు పెంచారు. బ్యాంకులనుంచి విద్యారుణం తీసుకుని ఆ మొత్తం విద్యార్థి ఫీజుకోసం విదేశాలకు పంపిస్తే ఇకపై ఎలాంటి టిసిఎస్ ఉండదు. క్రెడిట్‌కార్డులపై రివార్డుల్లో ఎస్బీఐ కోతపెట్టింది. స్విగ్గీ, ఎయిరిండియా టికెట్ బుకింగ్‌లపై లభించే రివార్డులను కుదించింది. ఎస్బీఐ సింప్లీక్లిక్ క్రెడిట్‌కార్డు, ఎయిరిండియా ఎస్‌బిఐ ప్లాటినమ్ కార్డు, ఎయిరిండియాఎస్బీఐ సిగ్నేచర్‌కార్డు హోల్డర్లకు ఏప్రిల్‌నుంచి వచ్చే రివార్డుల్లో కోతపడుతుంది. యాక్సిస్‌బ్యాంకు విస్తారా క్రెడిట్‌కార్డులు ఏప్రిల్ 18 నుంచి సవరిస్తామని ప్రకటించింది. ఆ తర్వాతఎ వరైనా కార్డును రెన్యువల్‌చేస్తారో వారికి ఎలాంటి వార్షిక ఛార్జీలు ఉండవు.

ఐడిఎఫ్‌సి ఫస్ట్‌బ్యాంక్ కూడా మార్చి 31 తర్వాత రెన్యువల్ అయ్యే విస్తారా కార్డులకు వార్షిక రుసుం తొలగిస్తుంది. అలాగే వాడుకలలోలేని, ఇతరులకు కేటాయించిన మొబైల్‌నంబర్లకు ఏప్రిల్ ఒకటినుంచి యుపిఐ సేవలు నిలిచి పోతాయి.

బ్యాంకులు, పేమెంట్ సేవల కంపెనీలకు ఎన్పీసీఐ ఆదేశాలు జారీచేసింది. యుపిఐలో లోడ్‌చేసిన మొత్తాలను మళ్లీ బ్యాంక్ ఖాతాలకు పంపించే సదుపాయి కూడా ఏప్రిల్‌నుంచి అందుబాటులోకి వస్తుంది. యుపిఐ లైట్ సేవలు వినియోగించుకోవాలంటే ఇకపై యాప్ పిన్; పాస్‌కోడ్, బయోమెట్రిక్ వంటివి ఉపయోగించాలి. యులిప్స్‌లో పెట్టుబడులు పెడుతుంటే ప్రీమియం మొత్తం రూ.2.5 లక్షలు దాటితే ఉపసంహరణ సమయంలో క్యాపిటల్ గెయిన్ ట్యాక్స్ చెల్లించాలి. 2025 బడ్జెట్‌లోనే ఈ మార్పులు వచ్చాయి.

అలాగే పిల్లల భవిషనయత్తుకోసం దీర్ఘకాలిక పెట్టుబడి పెట్టాలనుకునేవారికోసం ఎన్పీఎస్ వాత్సల్య కింద కొత్త ఆర్థికసంవత్సరంనుంచి పన్ను మినహాయింపు ఉంటుంద.ఇ సెక్షన్ 80సిసిడి(1బి) కిందప న్నుప్రయోజనాలను కల్పించారు. అయితే ఇది పాత పన్ను చెల్లింపు దారులకు మాత్రమే వర్తిస్తుంది.



# సొంతగడ్డపై ఖంగుతిన్న ఆరెంజ్ ఆర్మీ

## ఐదు వికెట్ల తేడాతో సన్‌రైజర్స్‌పై లక్నో సూపర్‌జెయింట్స్ విక్టరీ

**హైదరాబాద్, మార్చి 27:** ఐపిఎల్ 2025 సీజన్‌లో ఏడో మ్యాచ్‌గాజరిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్, లక్నోసూపర్‌జైయింట్స్ మధ్యజరిగిన మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగింది. చివరివరకూ ఉత్కంఠగా సాగిన ఈమ్యాచ్‌లో చివరకు ఎల్ఎస్జీ జట్టు ఐదు వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన సన్‌రైజర్స్ 20 ఓవర్లలో 9 వికెట్లనష్టానికి 190 పరుగులుచేసింది. ఈ లక్ష్యాన్ని లక్నో జట్టు 16.1 ఓవర్లలోనే ఛేదించింది. నికోలస్ పూరన్ 26 బంతుల్లో ఆరుఫోర్లు, ఆరుసిక్స్‌లుచేసి 70 పరుగులతో విధ్వంసం సృష్టించాడు. ఈమ్యాచ్‌లో మిచేల్‌మార్ష్, నికొలస్ పూరన్‌ల భాగస్వామ్యంలోనే 116 పరుగులు వచ్చాయి. ఐపిఎల్‌లో ఎల్ఎస్జీ రెండో రికార్డును సాధించింది. అంతకుముందు సాధించిన కెఎల్‌రాహుల్ దీపక్‌హూడాల 95 పరుగుల రికార్డును ఎల్ఎస్జీయే అధిగమించింది. టాపార్డర్ వైఫల్యంతో భారీ స్కోరు సాధించలేకపోయిన పాట్‌కమిన్స్ ఆరెంజ్ ఆర్మీ లక్నో బ్యాటర్లను కట్టడిచేయడంలో కూడా విఫలం అయింది.

190 పరుగుల ఛేదనలో నికొలస్ పూరన్ 70, ఓపెనర్ మిచెల్‌మార్ష్‌లు 52 పరుగులతో విధ్వంస అర్థసెంచరీలతో ఆడారు. బౌండరీలతో ఉప్పల్‌స్టేడియాన్నిహోరెత్తించిన ఇద్దరూ లక్నోను గెలుపుదిశగా నడిపారు. అబ్దుల్‌సమద్ 22 పరుగులుచేసినా నాటౌట్‌గా నిలిచాడు. డేవిడ్‌మిల్లర్ 13 నాటౌట్‌లు దూకుడుగా ఆడి లాంఛనం ముగించారు. ఐదు వికెట్ల తేడాతో జయభేరి మోగించిన లక్నో 18వ సీజన్‌లో అదిరే బోణీ కొట్టింది. కాగా హైదరాబాద్ జట్టులో విధ్వంసంచేసే బ్యాటర్లు చేతులెత్తేసారు. ట్రావిస్ హెడ్ 47, అనికిత్‌వర్మ 36లపోరాటంతో 190 పరుగులుచేసింది. ఛేదనలో తన తొలి ఓవర్‌లోనే మహ్మద్‌షమీ డేంజరస్ బౌలింగ్‌తో ఎయిడెన్ మార్క్‌రమ్‌ను ఒకే ఒక్క పరుగుతో వెనక్కిపంపించాడు. మిడాఫ్‌దిశగా మార్క్‌రమ్ ఆడిన బంతిని అక్కడే కాచుకుని ఉన్న కమిన్స్ ఒడిసిపట్టుకున్నాడు. దాంతో నాలుగు పరుగుల వద్ద లక్నో మొదటి వికెట్‌పడినా మార్ష్,పూరన్‌లు నిలబెట్టారు.

## మైనారిటీ కుటుంబాన్ని ఉన్నత స్థితికి తెస్తా

>> పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేదలతో తానుండాలనేదే తన జీవితాశమయని ఆయన పేర్కొన్నారు. నూటికి నూరు శాతం పేదల్నిపైకి తీసుకొచ్చేందుకే పీ4ను మార్చి 30వ తేదీ నుంచి చేపడుతున్నామని ఆయన వివరించారు. సమైఖ్య ఆంధ్రలోనైనా.. నవ్యాంధ్రలోనైనా ముస్లింలకు న్యాయం చేసింది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని గుర్తు చేశారు. ఉర్దూని రెండో భాషగా గుర్తించటంతో పాటు వక్ఫ్ బోర్డు ఆస్తుల్ని కాపాడుతూ వచ్చామని సీఎం చంద్రబాబు నాయుడు వివరించారు.అలాగే హైదరాబాద్, కర్నూల్‌లో ఉర్దూ విశ్వవిద్యాలయాలు తీసుకొచ్చామన్నారు. ఇక హైదరాబాద్, కర్నూల్, విజయవాడల్లో హజ్ హౌస్ నిర్మాణాలు చేపట్టామని తెలిపారు. రంజాన్ పండగ సందర్భంగా తోఫా ఇవ్వటంతో పాటు ఇమామ్‌లు, మోజమ్‌లను ఆదుకుంది తెలుగుదేశం పార్టీనేనని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో గతంలో కంటే ఈ సారి రూ. 1,300 కోట్లు అదనంగా మైనార్టీలకు కేటాయించామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ప్రతీ పేదవాడినిపైకి తీసుకొచ్చే కార్యక్రమమే పీ4 అని ఆయన అభివర్ణించారు.

రంజాన్ మాసంలో ఈ రోజు మీ అందరికి కలవడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా అందరికి సిఎం చంద్రబాబు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. క్రమ శిక్షణ, దాతృత్వంతోపాటు ధార్మికచింతన కూడికే రంజాన్ మాసమని ఆయన పేర్కొన్నారు. ఉదయం నుంచి ఖురాన్ చదవడం.. ఇతరులకు సహాయం చేయడం వంటి మంచి పనులు చేస్తున్నారంటూ ముస్లిం సోదరులపై ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రశంసల జల్లు కురిపించారు. ఈ ఇఫ్తార్ విందులో మైనార్టీ శాఖ మంత్రి ఎన్.ఎండి ఫరూక్ పాల్గొన్నారు. అంతకుముందు ముస్లిం సోదరులతో కలిసి సీఎం చంద్రబాబు నమాజ్ చేశారు. ఇఫ్తార్ విందుకు వచ్చిన ముఖ్యమంత్రికి మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఫరూక్,వక్ఫ్‌బోర్డు అధ్యక్షుడు ఘన స్వాగతం పలికారు.సీఎం చంద్రబాబుకు రంజాన్ సంప్రదాయక కానుకను మంత్రి ఫరూక్ అందించారు.



ఉగాది పురస్కారాల ప్రధానోత్సవానికి సీఎం చంద్రబాబును ఆహ్వానించిన మంత్రి కందుల

## ఉగాది పురస్కారాల ప్రదానోత్సవానికి సిఎం చంద్రబాబును ఆహ్వానించిన మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి:** ఉగాది పురస్కారాల ప్రదానం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కోరుతూ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ , రాష్ట్ర పర్యాటక శాఖ కార్యదర్శి అజయ్ జైన్ ఆహ్వానం అందించారు.ఏపీ సంస్కృతి. సృజనాత్మక శాఖ రాష్ట్ర స్థాయిలో ప్రతి ఏటా ఉగాదికి వివిధ రంగాల్లో ప్రతివంతులకు కళారత్న, పురస్కారాలు అందిస్తుంది.అయితే గత ఆరేళ్ళగా ఈ ఉత్సవాలు జరుగడం లేదు.తిరిగి ఈ ఉగాదికి వీటిని నిర్వహిస్తాన్నారు. ఎన్నడులేని రీతిలో ఉగాది పురస్కారాలు 100 మందికి,76 మందికి కళారత్న అవార్డులను అందిస్తారు.జ్ఞాపికతో పాటు అవార్డు గ్రహీతలకు నగదు పురస్కారం ఆయా అవార్డుల స్థాయిని బట్టి ఇస్తారు.ఈ నెల 30వ తేది ఆదివారం ఉగాది రోజున అవార్డుల ప్రధానం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబును ముఖ్య అతిథిగా కందుల దుర్గేష్ ఆహ్వానించారు.

## కొడాలి నానికి మాజీ సీఎం జగన్ పరామర్శ

**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి:** హృద్రోగ సమస్యలతో ఇబ్బంది పడుతున్న మాజీ మంత్రి కొడాలి వెంకటేశ్వర రావు(నాని)ని మాజీ సీఎం జగన్ గురువారం ఫోన్లో పరామర్శించారు.కొడాలి నాని అనారోగ్య సమస్యలతో హైదారాబాద్‌లోని ఓ కార్పొరేట్ ఆస్పత్రిలో చేరారు.గ్యాస్ సంబంధమైన సమస్యతో వెళ్ళిన నానికి పరీక్షల అనంతరం నానికి హృద్రోగపరమైన కారణాలున్నట్లు ఆస్పత్రి వైద్యులు గుర్తించారు.సంబంధిత వైద్యచికిత్సను ప్రారంభించడంతో పాటు నాలుగు స్టంట్‌లు వేయాల్సి ఉంటుందని ప్రకటించారు.ఈ నేపథ్యంలో మాజీ సీఎం జగన్ ఆయనకు ఫోన్‌చేసి ధైర్యం చెప్పారు.త్వరంగా కొలుకుని రావాలని ఆకాంక్షించారు.

## రాష్ట్రంలో ఇంజినీరింగ్ క్వాంటం కంప్యూటింగ్!

**విజయవాడ మార్చి 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉన్నత విద్యారంగంలో ప్రభుత్వం పలు మార్పులు చేస్తోంది.ఈ క్రమంలోనే ఇంజినీరింగ్ విద్యలో నూతన పాఠ్యంశాలను అందు బాటులోకి తీసుకుని రానున్నది. బీటెక్‌లో క్వాంటం కంప్యూటింగ్ సబ్జెక్టును ప్రవేశ పెట్ట డంతో పాటు పరిశ్రమల అవసరాలకు అను గుణంగా సిలబస్ ఉండేలా ఉన్నత విద్యా మండలి కసరత్తు చేస్తోంది. ఇంజినీరింగ్ లో మూడు నాలుగో ఏడాది సిలబస్ లో మార్పులు సూచించేందుకు ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి ఐఐటీ తిరుపతి డైరెక్టర్ సత్యనారాయణను ఛైర్మన్‌గా ఎనిమిది మందిని సభ్యులుగా నియమించింది. ప్రత్యేక ఆహ్వా నితులుగా ఆరుగురు నిపుణులు ఉండనున్నారు. అఖిల భారత సాంకేతిక విద్యామండలి ఇప్పటికే క్వాంటం కంప్యూటింగ్ కు సంబంధించిన సిలబస్, దానికి ఇవ్వాల్సిన క్రెడిట్లను సూచించింది. ఈ నేపథ్యంలో ఇంజినీరింగ్ , డిగ్రీ కళాశాలలు పరిశ్రమలతో అనుసంధానమై ఇంటర్న్‌షిప్ నిర్వహించేలా కొత్త సిలబస్‌ను తీసుకురానున్నారు. స్వయంప్రతిపత్తి కళాశాలలు నూతన సిలబస్‌లో 20% వరకు మార్పు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని ఉన్నత విద్యామండలి భావిస్తోంది. సిలబస్ మార్పు ప్రకియలో ప్రభుత్వం పారిశ్రామికవేత్తలను భాగస్వాములను చేస్తోంది.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
**రహదారులు మరియు భవనముల శాఖ**
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
సుమారు రూ.15.90 లక్షల విలువ గల (1) ఒక పనికి షార్ట్ నిట్ నెం.207/EE/R&B/GNT/ 2024-25, తేది: 21.03.2025 ద్వారా టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. వివరములకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in నందు చూడగలరు. టెండర్లు దాఖలు చేయుటకు చివరి తేది: 01.04.2025, మ.3.30 గం.ల వరకు.
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ) డివిజను, గుంటూరు
DIPR.No.15680/CL/Advt/1/1/2022-23, తేది: 26.03.2025



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
**గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ**
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
నిట్ నెం.15/టి.ఓ/ఇ-ప్రొక్యూర్‌మెంట్/2024-25, తేది: 25.03.2025
కార్యపాలక ఇంజనీరు, గ్రా.నీ.స & పారిశుద్ధ్య డివిజన్, గుంటూరు వారి కార్యాలయ పరిధిలో జల్ జీవన్ మిషన్ గ్రాంట్ ద్వారా గ్రామ గ్రాగునీటి సౌకర్యాలు కల్పనకు 1 పనికి అంచనా విలువ: రూ.40.00 లక్షలకు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు డాక్యుమెంట్లు ఇ-సైటు నందు తేది: 01.04.2025 నుండి అందుబాటులో ఉండును. ఇతర వివరాలను www.apeprocurement.gov.inలో చూడగలరు.
సం/- కార్యపాలక ఇంజనీరు, గ్రా.నీ.స మరియు పారిశుద్ధ్య డివిజన్, గుంటూరు
DIPR.No.15694/CL/Advt/1/1/2022-23, తేది: 27.03.2025


## ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ కెపిసి గాంధీ సలహాదారుగా నియామకం: హోంమంత్రి అనిత



ఫోరెన్సిక్ సైన్స్ రంగానికి చెందిన ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ కేపీసీ గాంధీతో హోంమంత్రి అనిత

విజయవాడ,మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో ఏ కేసులోనైనా నేరస్తుడు తప్పించుకోరని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేసారు.ఈ విషయంలో ఏపీ పోలీసు పూర్తిస్థాయి సాంకేతికతను వినియోగించుకుంటుందన్నారు.ఫోరెన్సిక్ సైన్స్ విషయంలోను నూతన ఆవిష్కరణలను వినియోగిస్తున్నామన్నారు.ఫోరెన్సిక్ సైన్స్ రంగానికి చెందిన ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ కేపీసీ గాంధీ ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల రాష్ట్ర కూటమి ప్రభుత్వం కేబినెట్ హోదాతో ఆయనను సలహాదారుగా నియమించిన నేపథ్యంలో ఫోరెన్సిక్ సామర్థ్యాలను బలోపేతం చేయడం, మౌలిక వసతుల కల్పనపై ఆయనతో మంత్రి అనిత చర్చించారు. ఏపీలో నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ విశ్వవిద్యాలయం ఏర్పాటు దిశగా చేపట్టాల్సిన బాధ్యతలపై మాట్లాడారు. ఈ విషయాన్ని "ఎక్స్" వేదికగా అనిత వెల్లడించారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం శివారు కొంతమూరు వద్ద పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల మృతిపై వస్తున్న ఆరోపణలపట్ల పోలీసు అధికారులను ఆరా తీసినట్లు హోం మంత్రి అనిత తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి.నరసింహకిశోర్ ఫోన్ చేసి జరిగిన ఘటనపై గల కారణాలపై కచ్చితమైన నివేదికతో పాటు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు వివరించారు. పాస్టర్ ప్రవీణ్ ప్రమాదం జరిగిన సమీపంలోని సీసీ టీవీ ఫుటేజీలు క్షుణ్ణంగా పరిశీలించాలని హోంమంత్రి ఆదేశించామన్నారు. క్రైస్తవసంఘాలు కోరిన మేరకు పోస్టుమార్టం వీడియో రికార్డింగ్‌కు కూడా అంగీకరించినట్లు ఎస్పీ నరసింహకిశోర్ హోంమంత్రికి వివరించారు.ఇక విశాఖపట్నం వన్ టౌన్ పరిధిలో ఎనిమిదేళ్ల చిన్నారిపై అత్యాచార ఘటనపట్ల హోంమంత్రి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చితో ఫోన్ లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అమాయక చిన్నారిపై అత్యాచారానికి పాల్పడిన కీచకుడిని వెంటనే పట్టుకుని కఠినంగా శిక్షించాలని హోంమంత్రి ఆదేశించారు. విశాఖ నగరంలోని చంగల్రావ్ పేట ప్రాంతానికి చెందిన వ్యక్తిగా గుర్తించామని పోలీసులు హోంమంత్రికి తెలిపారు. పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పేర్కొన్నారు.

## మంత్రి లోకేశ్ చొరవతో ఒకరికి అవయవ దానం, మరొకరికి ప్రాణదానం

**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి** : గుంటూరు రమేష్ హాస్పిటల్స్ లో తీవ్ర అనారోగ్యంతో చేరిన చెరుకూరి సుష్మ అనే మహిళకి బ్రెయిన్ డెడ్ అయ్యింది. జీవచ్ఛవంలా మారిన తమ ఇంటి వెలుగు సుష్మ మరణం సజీవం చేయడానికి కుటుంబ సభ్యులు నిర్ణయించుకున్నారు. ఆమె అవయవదానానికి అంగీకరించారు. వెంటనే రమేష్ హాస్పిటల్స్ గుంటూరు వైద్యలు ఆగమేఘాలపై అవయవాలు తరలించి మరికొందరికి ప్రాణ దానం చేసే అవకాశం కల్పించాలని మంత్రి నారా లోకేష్ కు ఒక్క మెసేజ్ పంపారు వెంటనే ఆసుపత్రి వైద్యులు అవయవాలు తరలించి మరికొందరికి ప్రాణ దానం చేసే అవకాశం కల్పించాలని మంత్రి నారా లోకేశ్ ను కోరారు. తక్షణమే స్పందించిన మంత్రి సొంత ఖర్చుతో గుండె తరలింపునకు అవసరమైన ప్రత్యేక విమానం ఏర్పాటు చేశారు.



తిరుపతిలోని ఆస్పత్రికి గుండె చేరే వరకు గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసేలా సంబంధిత యంత్రాంగంతో మాటాడారు. రాత్రి 7 గంటలకు గ్రీన్ ఛానెల్ ద్వారా గుంటూరు రమేష్ ఆస్పత్రి సిబ్బంది గుండెను తరలించనున్నారు. మంత్రి నారా లోకేశ్ కు ఆయా కుటుంబ సభ్యులు, రమేష్ హాస్పటల్ వైద్యులు కృతజ్ఞతలు తెలిపారు. విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సకాలంలో స్పందించడంతో వైద్యులు ఒకరి అవయవ దానం, మరొకరికి ప్రాణ దానం చేయనున్నారు. సొంత ఖర్చులతో గుండె తరలింపునకు ప్రత్యేక విమానం ఏర్పాటు చేయడమే కాకుండా, గ్రీన్ ఛానల్‌కు మార్గం సుగమం చేసిన మంత్రి నారా లోకేష్‌కు ఆయా కుటుంబ సభ్యులు తెలిపారు.

## ఇక డిగ్రీలో రెండు మేజర్ సబ్జెక్టుల విధానం

**విజయవాడ మార్చి 27 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో డిగ్రీ పాఠ్యప్రణాళికను మార్చబోతున్నారు.ఇకపై వచ్చే విద్యా సంవత్సరం నుంచి రెండు మేజర్ సబ్జెక్టుల విధానాన్ని తీసుకురానున్నారు. రాష్ట్రంలో డిగ్రీ కరిక్యులమ్ మార్పు చేసేందుకు ఉన్నత విద్యామండలి కమిటీ ఏర్పాటు చేసింది. కృష్ణా విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపకులపతి వి.వెంకయ్య ఛైర్మన్‌గా 12 మందిసభ్యులతో ఈ కమిటీని ఏర్పాటు చేసింది . ఉన్నత విద్యామండలి అకడమిక్ అధికారి శ్రీరంగం ఈ కమిటీకి సభ్య కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. ప్రత్యేక ఆహ్వానితులుగా ట్రిపుల్ ఐటీ బెంగుళూరు మాజీ డైరెక్టర్ ఎస్ సదాగోపన్, అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ నార్త్ కరోలినా విల్మింగ్టన్ చాన్సలర్ అశ్వనీ కె.వోలేటిని నియమించారు. ఈ కమిటీ మూడు వారాల్లో డిగ్రీలో రెండు మేజర్ సబ్జెక్టుల విధానంపైఉ నివేదిక సమర్పించాల్సి ఉంటుందని ఉన్నత విద్యామండలి ఇన్‌చార్జి కార్యదర్శి కృష్ణమూర్తి తెలిపారు. గత ప్రభుత్వంలో 2023-24 సంవత్సరం నుంచి సింగిల్ మేజర్ సబ్జెక్టు విధానాన్ని తీసుకొచ్చారు. అంతకుముందు మల్టీడిసిప్లీనరీ విధానంలో మూడు సబ్జెక్టుల విధానం ఉండేది. దాన్ని తొలగించి సింగిల్ మేజర్, మరో మైనర్ సబ్జెక్టుల విధానాన్ని తీసుకొచ్చారు. సింగిల్ మేజర్ కారణంగా చాలా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అన్ని సబ్జెక్టులను అందుబాటులో ఉంచలేని పరిస్థితి ఏర్పడింది. మేజర్ , మైనర్ సబ్జెక్టులను విద్యార్థులకు అందుబాటులో ఉంచితే అధ్యాపకుల సమస్య ఏర్పడుతుందని , కొన్ని సబ్జెక్టులను కొన్ని కళాశాలలకే పరిమితం చేశారు. దీంతో అనేక ఇబ్బందులు వచ్చాయి. ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు బీఎస్సీ కంప్యూటర్, బీకాం కంప్యూటర్ లాంటి కోర్సులనే అత్యధికంగా ప్రవేశపెట్టాయి. విద్యార్థుల డిమాండ్‌కు అనుగుణంగా కోర్సులను మార్పు చేసుకున్నాయి. సింగిల్ మేజర్‌పై ఎప్పటి నుంచో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కొత్తగా రెండు మేజర్ సబ్జెక్టుల విధానంతోపాటు ప్రాధాన్యత కలిగిన సబ్జెక్టులను మైనర్లుగా అమలు చేయాలని భావిస్తున్నారు. విశ్వవిద్యాలయాల నిధుల సంఘం ప్రకారం మూడేళ్ల డిగ్రీకి 120 కెడిట్లు ఉండాలి. నాలుగేళ్ల డిగ్రీకి 160 క్రెడిట్లు ఉండాలి. రాష్ట్రంలో 2020-21 నుంచి నాలుగేళ్ల డిగ్రీని అమలు చేస్తున్నా ఎక్కువ మంది విద్యార్థులు మూడేళ్ల డిగ్రీనే చదువుతున్నారు. యూజీసీ ప్రకారం మేజర్ సబ్జెక్టుకు 50% క్రెడిట్లు ఇవ్వాల్సి ఉంటుంది. రెండో మేజర్‌కు 40% క్రెడిట్లు ఇవ్వాల్సి ఉంటుంది. దీంతోపాటు కృత్రిమ మేధ, క్వాంటం కంప్యూటింగ్, డాటా అనలిటిక్స్ లాంటి వాటిల్లో మైనర్ డిగ్రీని ప్రవేశ పెట్టడంపైనా కసరత్తు చేస్తున్నారు. ఇలా మూడు సబ్జెక్టుల విధానం వస్తే ఇది మల్టీడిసిప్లీనరీ అవుతుందని విద్యానిపుణులు సూచిస్తున్నారు.

## ఉమ్మడి కడప జిల్లా జడ్పీ చైర్మన్‌గా ముత్యాల రామగోవింద రెడ్డి

**కడప కార్పొరేషన్, మార్చి 27 ప్రభాతవార్త:** ఉమ్మడి కడప జిల్లా జడ్పీ చైర్మన్ గా వైయస్సార్సీపీ బ్రహ్మంగారిమఠం జడ్పిటిసి సభ్యులు రామ గోవిందరెడ్డి ఎన్నికయ్యారు. గురువారం కడప ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎన్నిక ప్రత్యేక సమావేశం కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి నేతృత్వంలో నిర్వహించారు. పోరుమామిళ్ల జడ్పిటిసి సభ్యులు ముత్యాల ప్రసాద్ చెన్నయ్య, వేముల జడ్పీటీసీ కోకటం వెంకట బయపురెడ్డిలు బి. మఠం జెడ్పీటీసీ సభ్యులు ముత్యాల రామగోవింద రెడ్డి పేరును ఉమ్మడి కడప జిల్లా జడ్పీ చైర్మన్ గా ప్రతిపాదించడంతో పాటు ఆయన అభ్యర్థిత్వాన్ని బలపరిచారు. ఏ ఒక్క అభ్యర్థి పేరును కూడా ప్రాదేశిక సభ్యులు ప్రతిపాదించకపోవడం, వైఎస్ఆర్సిపికి చెందిన ప్రాదేశిక సభ్యుల కోరం కూడా సరిపడా ఉండడంతో.. బి.మఠం మండలానికి చెందిన ముత్యాల రామ గోవిందా రెడ్డిని ఉమ్మడి కడప జిల్లా పరిషత్ చైర్మన్ గా జిల్లా ఎన్నికల అధికారి ప్రకటించడం జరిగింది. అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ గా ముత్యాల రామ గోవింద రెడ్డితో.. జిల్లా కలెక్టర్ ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. అమలులో వున్న శాసనం, రాజ్యాంగం పట్ల శ్రద్ధతో స్వీకరించ బోవు బాధ్యతలను సత్యనిష్ఠతో భగవంతుని సాక్షి గా నిర్వహిస్తానని జడ్పీ చైర్మన్ గా ఎన్నికైన ముత్యాల రామ గోవిందరెడ్డితో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ప్రమాణ స్వీకారం చేయించారు. అంతకుముందు ఉదయం 10 గంటలకు బ్రహ్మంగారిమఠం జడ్పిటిసి సభ్యుడు ముత్యాల రామ గోవిందరెడ్డి జడ్పీ సీఈఓ ఓబులమ్మకు నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఆయన వెంట కడప ఎంపీ అవినాష్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే డా. దాసరి సుధా, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఎమ్మెల్సీలు ఆర్.వి రమేష్ యాదవ్, యంవి. రామచంద్రారెడ్డి, డిసీ గోవింద రెడ్డి, ఇతర నేతలు పాల్గొన్నారు. జిల్లాలో మొత్తం 50 మంది జెడ్పీటీసీ సభ్యులుండగా ఇందులో పులివెందుల జెడ్పీటీసీ, ఒంటిమిట్ట జెడ్పీటీసీ స్థానాలు ఖాళీ ఏర్పడగా.. ప్రస్తుతం జిల్లా పరిషత్లో 48 మంది జెడ్పీటీసీ సభ్యులున్నారు. వారిలో గోపవరం మండల జెడ్పీటీసీ జయరామిరెడ్డి మాత్రమే తెలుగుదేశం పార్టీ నుంచి ఎన్నికయ్యారు. మిగతా అందరూ వైఎస్సార్సీపీ నుంచి ఎన్నికైన జెడ్పీటీసీ సభ్యులే వుండడంతో జడ్పిటిసి అధ్యక్ష ఎన్నిక లాంఛన ప్రాయంగా ముగిసింది.



## మాజీ మంత్రి విడదల రజిని ముందస్తు బెయిల్ పిటిషన్ వాయిదా

**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ నాయకురాలు, మాజీ మంత్రి విడదల రజినిపై శ్రీ లక్ష్మీబాలాజీ స్టోన్‌క్రషర్ యజమాన్యం నుండి అక్రమంగా వసూలు చేశారనే ఎసిబి నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్ పై విచారణను హైకోర్టు వాయిదా వేసింది. ఈ పిటిషన్ పై విచారణను వచ్చే బుధవారం వాయిదా వేస్తున్నట్లు కోర్టు పేర్కొంది. జగన్ హయాంలో పల్నాడు జిల్లా యడ్లపాడులోని శ్రీ లక్ష్మీబాలాజీ స్టోన్‌క్రషర్ యజమాన్యాన్ని విజిలెన్స్ తనిఖీల ముసుగులో బెదిరించి.. రూ.2.20 కోట్లు అక్రమంగా వసూలు చేశారనే అభియోగంపై వైకాపా నాయకురాలు, మాజీ మంత్రి విడదల రజిని, అప్పటి గుంటూరు ఆర్‌వీఈవో, ఐపీఎస్ అధికారి పల్లె జాషువాతో పాటు మరికొందరిపై ఏసీబీ కేసు నమోదు చేశారు.విడదల రజని ముందస్తు బెయిల్‌ను కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు.

## ఉగాదికి ముస్తాబైన శ్రీకాళహస్తి

**శ్రీకాళహస్తి,మార్చి 27 ప్రభాతవార్త** దక్షిణ కైలాసం తెలుగుసంవత్సరాదికి ముస్తాబౌతుంది. ఆలయంలోనూ, నాలుగుమాడావీధుల్లోనూ దేవస్తానం ముస్తాబులు ప్రారంభించారు. దేవస్థానం నాలుగు మాడావీధుల్లో తెలుగు సంవత్సరాది సంబరాలకు సిద్ధం చేస్తున్నారు. నాలుగు మాడావీదుల్లో మామిడి తోరణాలు, అరటి చెట్లతో నిత్య కళ్యాణం పచ్చతోరణం అన్నట్లు తీర్చిదిద్దుతున్నారు.ఇక ఆలయంలో ప్రత్యేకలైటింగ్‌ను ఏర్పాటు చేయగా బిక్షాల గాలిగోపురానికి విద్యుత్ దీపాల అలంకరణతో కన్నులు మిరుమిట్లు గోల్పునట్లు ముస్తాబు చేశారు.గతంలో ఆలయం ఆంగ్ల సంవత్సరాదికి భారీ ఎత్తున ముస్తాబు చేసే వారు.అయితే దేవాదాయశాఖ గత కొన్ని సంవత్సరాలుగా మన పండగలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించటంతో తెలుగు సంవత్సరాది ఉగాదికి ప్రత్యేక చోటు చేసుకుంది.దాంతో నాలుగు గోపురాల వద్ద ఇట్టే ఆకట్టుకునేటట్లు పూల ముస్తాబులు చేస్తున్నారు. దక్షిణ గోపురం నుంచి కంచుగడప వరకు పూల ముస్తాబులు అలాగే విజయస్థంభం, ధ్వజస్థంభంలను చక్కగా బెంగుళూరు పూలతో అలంకరించుటకు నిర్ణయించారు. శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని ఉగాది సంబరాలకు ముస్తాబులు చేస్తున్నారు. ఈ మేరకు ఆదివారం తెలుగుసంవత్సరాది దర్శనాలకు సిద్ధం చేస్తున్నారు.ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతున్నారు. ఆలయంలో వేకువ జాము నుంచి దర్శనాలకు అనుమతిస్తు న్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని నాలుగు మాడావీధుల నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి విశేష సంఖ్యలో భక్తులు హాజరౌతారనే అంచనాలతో ఏర్పాట్లు చేపట్టారు. ఏర్పాట్లను ఇఓ డికె బాపిరెడ్డి ఆదేశాలతో వారి సిబ్బంది పర్యవేక్షిస్తు న్నారు. ఇక పలు సంస్థలు సామాజిక సేవా కార్యక్రమాలకు సిద్ధమౌతున్నారు. ఉగాది సందర్భంగా స్వామి అమ్మ వార్లకు స్వామి సన్నిధి ముందు ఉత్సవ మూర్తులకు అబిషేకం నిర్వహించబడు తుందని ఇఓ తెలిపారు. సాయంత్రం నాలుగుగంటలకు పంచాంగ పఠనం,శ్రవణం నిర్వహించబడుతుందన్నారు.సాయంత్రం 7గంటలకు కోట మండపం వద్ద కవి సమ్మేళనం,కవి సత్కారం ఏర్పాటు చేసినట్లు వివరించారు. రాత్రి 8గంటలకు రాత్రి స్వామి అమ్మవార్ల ఉత్సవాలకు సింహాసనం వాహనం మరియు చప్పర వాహనాలపై గ్రామోత్సవం నిర్వహించబడుతుందన్నారు.



## ఎఐతో మరింత సమర్ధవంతంగా సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్

### - పద్మావతి వర్సిటీలో ఎఐ స్కిల్స్‌సదస్సులో వక్తలు

**తిరుపతి, మార్చి 27ప్రభాత వార్తప్రతినిధి:** ఎఐ ఆధారిత టూల్స్ తో సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌ను మరింత సమర్ధవంతంగా, సులభంగా చేయ గలమనే అంశాలపై విద్యార్థినులకు శిక్షణ నిర్వ హించారు. డిఎస్‌టి క్యూరీ ఏఐ కేంద్రం ఆధ్వ ర్యంలో ,ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ విభా గం, మైక్రోసాఫ్ట్,కోయినిగ్ సోల్యూషన్స్ తో తిరుపతి పద్మావతి మహిళ విశ్వవిద్యాలయంలో మూడురోజుల జరిగిన సదస్సు గురువారం ముగిసింది. ఈ సందర్భంగా ఆచార్య పి.వెంకట కృష్ణ, అక్విందర్‌కౌర్ ,శాలిని రఘువంశీ వక్తలుగా పాల్గొని విద్యార్థినులకు ఏఐ సాంకేతికత, పరిజ్ఞానం, ప్రాక్టికల్ అను భవం అందించి వారి నైపుణ్యాలను పెంపొందించే వేదికగా మారింది.


**పంజాబ్ నేషనల్ బ్యాంక్** ... విశ్వాసానికి మరో పేరు ! (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

**CIRCLE SASTRA CENTRE** డి.నెం.9-35, కావూరి టవర్స్, 1వ అంతస్తు, కామయ్య తోపు సెంటర్, కానూరు, విజయవాడ - 520007, ఆంధ్రప్రదేశ్. E Mail: cs8332@pnb.co.in

**స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద **పంజాబ్ నేషనల్ బ్యాంక్, సర్కిల్ శాస్త్ర సెంటర్, విజయవాడ (833200)** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు,సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుకోవలసిన సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసులు అందిన తేది నుండి 60 రోజులలోపు ఆ నోటీసులలో పేర్కొనబడిన మొత్తములను మరియు వాటిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా క్రింద పేర్కొనబడిన ఋణగ్రహీతలను / హామీదారులను కోరుతూ దిగువ ఉదహరించిన తేదీలలో డిమాండ్ నోటీసులను జారీచేశారు.

ఋణగ్రహీతలు/హామీదారులు సదరు బకాయి సొమ్మును సదరు సమయములోపుగా తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలకు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సదరు నిబంధనలలోని నిబంధన 8తో చదువుకోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు క్రింద సూచించిన తేదీలలో దిగువ వివరించిన **ఆస్తులపై తేది.25-03-2025న స్వాధీనత తీసుకున్నారు.**

ముఖ్యంగా ఋణగ్రహీతలకు/హామీదారులకు/తనఖాదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎవరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తులకు సంబంధించిన ఏవిధమైన లావాదేవీలైనా దిగువ పేర్కొనబడిన బాకీల మొత్తములకు మరియు వాటిపై వడ్డీకి మరియు ఇతర ఖర్చులకు **పంజాబ్ నేషనల్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

**SARFAESI** చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలకు/హామీదారులకు/తనఖాదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**ఋణ గ్రహీతలు / హామీదార్ల పేర్లు మరియు చిరునామా**

1) బ్రాంచ్ పేరు: నరసరావుపేట (585800)
ఎ) **ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: శ్రీమతి అత్తలూరి గౌరి,** భర్త : అత్తలూరి కృష్ణ, డి.నెం.3-7-23/67, పాతూరు, నరసరావుపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522601. **శ్రీమతి అత్తలూరి గౌరి,** భర్త : అత్తలూరి కృష్ణ, బ్లాక్ నెం. బి43, ఫ్లాట్ నెం. ఎఫ్ఎఫ్-7, మొదటి అంతస్తు, జగనన్న నగర్, చిలకలూరిపేట రోడ్డు, నరసరావుపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522601. **(A/C No. 585800NT00000084)**
బి) **బకాయిపడిన సొమ్ము : తేది.04-12-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.4,00,076.80** పై (అక్షరాల నాలుగు లక్షల డెబ్బై ఆరు రూపాయల ఎనభై పైసలు మాత్రమే)+ **తేది.05.12.2024** నుండి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
సి) **డిమాండ్ నోటీసు తేది : 09-12-2024, దినపత్రికలలో ప్రచురించబడిన తేది.18.12.2024**
డి) **స్థిరాస్తి వివరములు: రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.12471/2022, తేది.16.06.2022 మరియు ఎమ్ఓడి నెం.24297/2022, తేది.07.10.2022** ప్రకారం **శ్రీమతి అత్తలూరి గౌరి, భర్త : అత్తలూరి కృష్ణ గారి పేరున గల ఆస్తి: ఐటమ్ నెం.1:** నరసరావుపేట మున్సిపాలిటీ పరిధిలో, పల్నాడు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, నరసరావుపేట సబ్ రిజిస్ట్రేషన్, నరసరావుపేట, మున్సిపల్ భూమి, చిలకలూరిపేట రోడ్డు, సర్వే నెం.244, 245/ఎ, 251/ఇ, 253, PMAY (U) వై.ఎస్.ఆర్. జగనన్న నగర్, నరసరావుపేట లోని ఎ.15.00 సెంట్లు విస్తీర్ణం గల భూమి. **హద్దులు : తూర్పు** : బ్లాక్ నెం.బి42, **ఉత్తరం** : బ్లాక్ నెం.బి34, **పడమర** : 9.0 మీ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం** : 12.0 మీ॥ల వెడల్పు రోడ్డు.
**ఐటమ్ నెం.2 :** పల్నాడు జిల్లా, PMAY (U) వైఎస్ఆర్ జగనన్న నగర్, నరసరావుపేట, మున్సిపల్ భూమి, చిలకలూరిపేట రోడ్డు వద్ద ఐటమ్ నెం.1 లోని సర్వే నెం.253 లోని మొత్తం బ్లాక్ ఏరియా 319.61 చ॥గ॥ల భూమి విస్తీర్ణంలో 19 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటాతో గల బ్లాక్ నెం.బి43 లోని మొదటి అంతస్తు నందు 365 చ॥అ॥లు (కామన్ ఏరియాలలోని దామాషా వాటాతో సహా) విస్తీర్ణంతో గల నివాస ఫ్లాట్ నెం.ఎఫ్ఎఫ్-7. **హద్దులు : తూర్పు** : బ్లాక్ నెం.బి42, **దక్షిణం** : ఫ్లాట్ నెం.ఎఫ్ఎఫ్8 (బ్లాక్ నెం.బి43), **పడమర** : ఫ్లాట్ నెం.ఎఫ్ఎఫ్-2 (బ్లాక్ నెం.బి43), **ఉత్తరం** : ఫ్లాట్ నెం.ఎఫ్ఎఫ్-6 (బ్లాక్ నెం.బి43).

2) బ్రాంచ్ పేరు: నరసరావుపేట (585800)
ఎ) **ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: శ్రీమతి బెజ్జం సంధ్య,** తండ్రి : సంగీతరావు, డి.నెం. 11-2-52/5ఎ, ప్రశాంతి నగర్, తుల్లూలు, నరసరావుపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522601. **శ్రీమతి బెజ్జం సంధ్య,** తండ్రి : సంగీతరావు, ఫ్లాట్ నెం.టిఎఫ్-4, 3వ అంతస్తు, బ్లాక్ నెం.బి40, చిలకలూరిపేట రోడ్డు, నరసరావుపేట, వై.ఎస్.ఆర్. జగనన్న నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522601. **(A/C No. 585800NT00000316)**
బి) **బకాయిపడిన సొమ్ము : తేది.01-12-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.3,93,323.06** పై (అక్షరాల మూడు లక్షల తొంభై మూడు వేల మూడు వందల ఇరవై మూడు రూపాయల ఆరు పైసలు మాత్రమే)+ **తేది.02.12.2024** నుండి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
సి) **డిమాండ్ నోటీసు తేది : 09-12-2024, దినపత్రికలలో ప్రచురించబడిన తేది.18.12.2024**
డి) **స్థిరాస్తి వివరములు: రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.28631/2022, తేది.29.11.2022 మరియు ఎమ్ఓడి నెం.8346/2023, తేది.11.04.2023** ప్రకారం **శ్రీమతి బెజ్జం సంధ్య, తండ్రి : సంగీతరావు గారి పేరున గల ఆస్తి: ఐటమ్ నెం.1:** నరసరావుపేట మున్సిపాలిటీ పరిధిలో, పల్నాడు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, నరసరావుపేట సబ్ రిజిస్ట్రేషన్, నరసరావుపేట, మున్సిపల్ భూమి, చిలకలూరిపేట రోడ్డు, సర్వే నెం.244, 245/ఎ, 251/ఇ, 253, PMAY (U) వై.ఎస్.ఆర్. జగనన్న నగర్, నరసరావుపేట లోని ఎ.15.00 సెంట్లు విస్తీర్ణం గల భూమి. **హద్దులు : తూర్పు:** ఓపెన్ స్పేస్, **ఉత్తరం** : బ్లాక్ నెం.బి37, **పడమర** : బ్లాక్ నెం.బి41, **దక్షిణం** : 12.0 మీ॥ల వెడల్పు రోడ్డు.
**ఐటమ్ నెం.2 :** పల్నాడు జిల్లా, PMAY (U) వైఎస్ఆర్ జగనన్న నగర్, నరసరావుపేట, మున్సిపల్ భూమి, చిలకలూరిపేట రోడ్డు వద్ద ఐటమ్ నెం.1 లోని సర్వే నెం.253 లోని మొత్తం బ్లాక్ ఏరియా 319.61 చ॥గ॥ల భూమి విస్తీర్ణంలో 19 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటాతో గల బ్లాక్ నెం.బి40 లోని మూడవ అంతస్తు నందు 365 చ॥అ॥లు (కామన్ ఏరియాలలోని దామాషా వాటాతో సహా) విస్తీర్ణంతో గల నివాస ఫ్లాట్ నెం.టిఎఫ్-4. **హద్దులు : తూర్పు** : ఫ్లాట్ నెం.టిఎఫ్-5 (బ్లాక్ నెం.బి40), **దక్షిణం** : ఫ్లాట్ నెం.టిఎఫ్3 (బ్లాక్ నెం.బి40), **పడమర** : బ్లాక్ నెం.బి41, **ఉత్తరం** : బ్లాక్ నెం.బి37.

3) బ్రాంచ్ పేరు: నరసరావుపేట (585800)
ఎ) **ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: శ్రీమతి బొమ్ము జ్యోతి,** భర్త : బొమ్ము జయ సుధాకర్, డి.నెం.17-1-74, కమ్యూనిటీ హాల్ దగ్గర, క్రిస్టియన్ పేట, నరసరావుపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522601. **శ్రీమతి బొమ్ము జ్యోతి,** భర్త : బొమ్ము జయ సుధాకర్, ఫ్లాట్ నెం.టిఎఫ్-5, 3వ అంతస్తు, బ్లాక్ నెం.బి43, చిలకలూరిపేట రోడ్డు, మున్సిపల్ భూమి, నరసరావుపేట, వై.ఎస్.ఆర్. జగనన్న నగర్, పల్నాడు జిల్లా - 522601. **(A/C No. 585800NT00000130)**
బి) **బకాయిపడిన సొమ్ము : తేది.05-12-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.3,94,629/-** (అక్షరాల మూడు లక్షల తొంభై నాలుగు వేల ఆరు వందల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) + **తేది.06.12.2024** నుండి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
సి) **డిమాండ్ నోటీసు తేది : 09-12-2024, దినపత్రికలలో ప్రచురించబడిన తేది.18.12.2024**
డి) **స్థిరాస్తి వివరములు: రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.26586/2022, తేది.05.11.2022 మరియు ఎమ్ఓడి నెం.8348/2023, తేది.11.04.2023** ప్రకారం **శ్రీమతి బొమ్ము జ్యోతి, భర్త : బొమ్ము జయ సుధాకర్, గారి పేరున గల ఆస్తి: ఐటమ్ నెం.1:** నరసరావుపేట మున్సిపాలిటీ పరిధిలో, పల్నాడు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, నరసరావుపేట సబ్ రిజిస్ట్రేషన్, నరసరావుపేట, మున్సిపల్ భూమి, చిలకలూరిపేట రోడ్డు, సర్వే నెం.244, 245/ఎ, 251/ఇ, 253, PMAY (U) వై.ఎస్.ఆర్. జగనన్న నగర్, నరసరావుపేట లోని ఎ.15.00 సెంట్లు విస్తీర్ణం గల భూమి. **హద్దులు : తూర్పు** : బ్లాక్ నెం.బి42, **ఉత్తరం** : బ్లాక్ నెం.బి34, **పడమర** : 9.0 మీ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం** : 12.0 మీ॥ల వెడల్పు రోడ్డు.
**ఐటమ్ నెం.2 :** పల్నాడు జిల్లా, PMAY (U) వైఎస్ఆర్ జగనన్న నగర్, నరసరావుపేట, మున్సిపల్ భూమి, చిలకలూరిపేట రోడ్డు వద్ద ఐటమ్ నెం.1 లోని సర్వే నెం.253 లోని మొత్తం బ్లాక్ ఏరియా 319.61 చ॥గ॥ల భూమి విస్తీర్ణంలో 19 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటాతో గల బ్లాక్ నెం.బి43 లోని మూడవ అంతస్తు నందు 365 చ॥అ॥లు (కామన్ ఏరియాలలోని దామాషా వాటాతో సహా) విస్తీర్ణంతో గల నివాస ఫ్లాట్ నెం.టిఎఫ్-5. **హద్దులు : తూర్పు** : బ్లాక్ నెం.బి42, **దక్షిణం** : ఫ్లాట్ నెం.టిఎఫ్6 (బ్లాక్ నెం.బి43), **పడమర** : ఫ్లాట్ నెం.టిఎఫ్4 (బ్లాక్ నెం.బి43), **ఉత్తరం** : బ్లాక్ నెం.బి34.

4) బ్రాంచ్ పేరు: నరసరావుపేట (585800)
ఎ) **ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: శ్రీమతి లతికే వెంకట రమణ,** భర్త : లతికే రాంబాబు, డి.నెం.12-3-45/ఎ, ప్రకాష్ నగర్, నరసరావుపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522601. **శ్రీమతి లతికే వెంకట రమణ,** భర్త : లతికే రాంబాబు, బ్లాక్ నెం. బి43, ఫ్లాట్ నెం. టిఎఫ్-1, మూడవ అంతస్తు, జగనన్న నగర్, చిలకలూరిపేట రోడ్డు, నరసరావుపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522601. **శ్రీమతి లతికే వెంకట రమణ,** భర్త : లతికే రాంబాబు, డోర్ నెం.15-8-22, పాత డివిజన్ నెం.362, టి.ఎస్.నెం.910, మున్సిపల్ వార్డు నెం.4, పనసతోట, నరసరావుపేట మున్సిపాలిటీ, పల్నాడు జిల్లా - 522601. **(A/C No. 585800NT00000219)**
బి) **బకాయిపడిన సొమ్ము : తేది.04-12-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.3,80,065.07** పై (అక్షరాల మూడు లక్షల ఎనభై వేల అరవై ఐదు రూపాయల ఏడు పైసలు మాత్రమే) + **తేది.05.12.2024** నుండి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
సి) **డిమాండ్ నోటీసు తేది : 09-12-2024, దినపత్రికలలో ప్రచురించబడిన తేది.18.12.2024**
డి) **స్థిరాస్తి వివరములు: రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.11829/2022, తేది.10.06.2022 ప్రకారం శ్రీమతి లతికే వెంకట రమణ, భర్త : లతికే రాంబాబు గారి పేరున గల ఆస్తి: ఐటమ్ నెం.1:** నరసరావుపేట మున్సిపాలిటీ పరిధిలో, పల్నాడు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, నరసరావుపేట సబ్ రిజిస్ట్రేషన్, నరసరావుపేట, మున్సిపల్ భూమి, చిలకలూరిపేట రోడ్డు, సర్వే నెం.244, 245/ఎ, 251/ఇ, 253, PMAY (U) వై.ఎస్.ఆర్. జగనన్న నగర్, నరసరావుపేట లోని ఎ.15.00 సెంట్లు విస్తీర్ణం గల భూమి. **హద్దులు : తూర్పు** : బ్లాక్ నెం.బి42, **ఉత్తరం:** బ్లాక్ నెం.బి34, **పడమర** : 9.0 మీ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం** : 12.0 మీ॥ల వెడల్పు రోడ్డు.
**ఐటమ్ నెం.2 :** పల్నాడు జిల్లా, PMAY (U) వైఎస్ఆర్ జగనన్న నగర్, నరసరావుపేట, మున్సిపల్ భూమి, చిలకలూరిపేట రోడ్డు వద్ద ఐటమ్ నెం.1 లోని సర్వే నెం.253 లోని మొత్తం బ్లాక్ ఏరియా 319.61 చ॥గ॥ల భూమి విస్తీర్ణంలో 19 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటాతో గల బ్లాక్ నెం.బి43 లోని మూడవ అంతస్తు నందు 365 చ॥అ॥లు (కామన్ ఏరియాలలోని దామాషా వాటాతో సహా) విస్తీర్ణంతో గల నివాస ఫ్లాట్ నెం.టిఎఫ్-1. **హద్దులు: తూర్పు** : ఫ్లాట్ నెం. టిఎఫ్-8 (బ్లాక్ నెం.బి43), **దక్షిణం** : 12.00 మీ॥ల వెడల్పు రోడ్డు, **పడమర** : 9 మీ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం** : ఫ్లాట్ నెం.టిఎఫ్-2 (బ్లాక్ నెం.బి43).

5) బ్రాంచ్ పేరు: నరసరావుపేట (585800)
ఎ) **ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: శ్రీమతి నాయుడు సాయి భార్గవి,** భర్త : నాయుడు శ్రీనివాస్, డి.నెం.15-2-16, పనసతోట, నరసరావుపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522601. **శ్రీమతి నాయుడు సాయి భార్గవి,** భర్త : నాయుడు శ్రీనివాస్, బ్లాక్ నెం. బి44, ఫ్లాట్ నెం. టిఎఫ్-5, మూడవ అంతస్తు, జగనన్న నగర్, చిలకలూరిపేట రోడ్డు, నరసరావుపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522601. **(A/C No. 585800NT00000273)**
బి) **బకాయిపడిన సొమ్ము : తేది.06-12-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.3,75,234.90** పై (అక్షరాల మూడు లక్షల డెబ్బై ఐదు వేల రెండు వందల ముప్పై నాలుగు రూపాయల తొంభై పైసలు మాత్రమే) + **తేది.07.12.2024** నుండి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
సి) **డిమాండ్ నోటీసు తేది : 09-12-2024, దినపత్రికలలో ప్రచురించబడిన తేది.18.12.2024**
డి) **స్థిరాస్తి వివరములు: రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.11715/2022, తేది.09.06.2022 మరియు ఎమ్ఓడి నెం. 24756/2022, తేది.13.10.2022** ప్రకారం **శ్రీమతి నాయుడు సాయి భార్గవి, భర్త : ఎన్. శ్రీనివాస్ గారి పేరున గల ఆస్తి: ఐటమ్ నెం.1:** నరసరావుపేట మున్సిపాలిటీ పరిధిలో, పల్నాడు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, నరసరావుపేట సబ్ రిజిస్ట్రేషన్, నరసరావుపేట, మున్సిపల్ భూమి, చిలకలూరిపేట రోడ్డు, సర్వే నెం.244, 245/ఎ, 251/ఇ, 253, PMAY (U) వై.ఎస్.ఆర్. జగనన్న నగర్, నరసరావుపేట లోని ఎ.15.00 సెంట్లు విస్తీర్ణం గల భూమి. **హద్దులు : తూర్పు** : 9 మీ॥ల వెడల్పు రోడ్డు, **పడమర:** బ్లాక్ నెం.బి46, **ఉత్తరం** : బ్లాక్ నెం.బి33, **దక్షిణం** : ఓపెన్ స్పేస్.
**ఐటమ్ నెం.2 :** పల్నాడు జిల్లా, PMAY (U) వైఎస్ఆర్ జగనన్న నగర్, నరసరావుపేట, మున్సిపల్ భూమి, చిలకలూరిపేట రోడ్డు వద్ద ఐటమ్ నెం.1 లోని సర్వే నెం.253 లోని మొత్తం బ్లాక్ ఏరియా 319.61 చ॥గ॥ల భూమి విస్తీర్ణంలో 19 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటాతో గల బ్లాక్ నెం.బి44 లోని మూడవ అంతస్తు నందు 365 చ॥అ॥లు (కామన్ ఏరియాలలోని దామాషా వాటాతో సహా) విస్తీర్ణంతో గల నివాస ఫ్లాట్ నెం.టిఎఫ్-5. **హద్దులు: తూర్పు** : 9 మీ॥ల వెడల్పు రోడ్డు, **పడమర:** ఫ్లాట్ నెం.టిఎఫ్-4 (బ్లాక్ నెం.బి44), **దక్షిణం** : ఫ్లాట్ నెం.టిఎఫ్-6 (బ్లాక్ నెం.బి44), **ఉత్తరం** : బ్లాక్ నెం.బి33.

6) బ్రాంచ్ పేరు: నరసరావుపేట (585800)
ఎ) **ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: శ్రీమతి రావిక్రింది శివకుమారి,** భర్త : ఆర్. రావిక్రింది శ్రీనివాసరావు, డి.నెం.12-3-38, ప్రకాష్ నగర్, నరసరావుపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522601. **శ్రీమతి రావిక్రింది శివకుమారి,** భర్త : ఆర్. శ్రీనివాసరావు, బ్లాక్ నెం. బి43, ఫ్లాట్ నెం. ఎఫ్ఎఫ్-2, మొదటి అంతస్తు, జగనన్న నగర్, చిలకలూరిపేట రోడ్డు, నరసరావుపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522601. **(A/C No. 585800NT00000352)**
బి) **బకాయిపడిన సొమ్ము : తేది.04-12-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.3,83,376.07** పై (అక్షరాల మూడు లక్షల ఎనభై మూడు వేల మూడు వందల డెబ్బై ఆరు రూపాయల ఏడు పైసలు మాత్రమే) + **తేది.05.12.2024** నుండి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
సి) **డిమాండ్ నోటీసు తేది : 09-12-2024, దినపత్రికలలో ప్రచురించబడిన తేది.18.12.2024**
డి) **స్థిరాస్తి వివరములు: రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.11563/2022, తేది.08.06.2022 మరియు ఎమ్ఓడి నెం.24295/2022, తేది.07.10.2022** ప్రకారం **శ్రీమతి రావిక్రింది శివకుమారి, భర్త : ఆర్. శ్రీనివాసరావు గారి పేరున గల ఆస్తి: ఐటమ్ నెం.1:** నరసరావుపేట మున్సిపాలిటీ పరిధిలో, పల్నాడు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, నరసరావుపేట సబ్ రిజిస్ట్రేషన్, నరసరావుపేట, మున్సిపల్ భూమి, చిలకలూరిపేట రోడ్డు, సర్వే నెం.244, 245/ఎ, 251/ఇ, 253, PMAY (U) వై.ఎస్.ఆర్. జగనన్న నగర్, నరసరావుపేట లోని ఎ.15.00 సెంట్లు విస్తీర్ణం గల భూమి. **హద్దులు : తూర్పు** : బ్లాక్ నెం.బి42, **ఉత్తరం** : బ్లాక్ నెం.బి34, **పడమర** : 9.0 మీ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం** : 12.0 మీ॥ల వెడల్పు రోడ్డు.
**ఐటమ్ నెం.2 :** పల్నాడు జిల్లా, PMAY (U) వైఎస్ఆర్ జగనన్న నగర్, నరసరావుపేట, మున్సిపల్ భూమి, చిలకలూరిపేట రోడ్డు వద్ద ఐటమ్ నెం.1 లోని సర్వే నెం.253 లోని మొత్తం బ్లాక్ ఏరియా 319.61 చ॥గ॥ల భూమి విస్తీర్ణంలో 19 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటాతో గల బ్లాక్ నెం.బి43 లోని మొదటి అంతస్తు నందు 365 చ॥అ॥లు (కామన్ ఏరియాలలోని దామాషా వాటాతో సహా) విస్తీర్ణంతో గల నివాస ఫ్లాట్ నెం.ఎఫ్ఎఫ్-2. **హద్దులు: తూర్పు** : ఫ్లాట్ నెం. ఎఫ్ఎఫ్-7 (బ్లాక్ నెం.బి43), **దక్షిణం:** ఫ్లాట్ నెం. ఎఫ్ఎఫ్-1 (బ్లాక్ నెం.బి43), **పడమర** : 9 మీ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం** : ఫ్లాట్ నెం.ఎఫ్ఎఫ్-3 (బ్లాక్ నెం.బి43).

7) బ్రాంచ్ పేరు: నరసరావుపేట (585800)
ఎ) **ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: శ్రీమతి షేక్ యస్మీన్,** భర్త : షేక్ బాజీ, డి.నెం. 1-20-18/24, సత్తెనపల్లి రోడ్డు, బరంపేట, నరసరావుపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522601. **శ్రీమతి షేక్ యస్మీన్,** భర్త : షేక్ బాజీ, బ్లాక్ నెం. బి44, ఫ్లాట్ నెం. టిఎఫ్-7, మూడవ అంతస్తు, జగనన్న నగర్, చిలకలూరిపేట రోడ్డు, నరసరావుపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522601. **(A/C No. 585800NT00000194)**
బి) **బకాయిపడిన సొమ్ము : తేది.04-12-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.3,78,986.32** పై (అక్షరాల మూడు లక్షల డెబ్బై ఎనిమిది వేల తొమ్మిది వందల ఎనభై ఆరు రూపాయల ముప్పై రెండు పైసలు మాత్రమే) + **తేది.05.12.2024** నుండి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
సి) **డిమాండ్ నోటీసు తేది : 09-12-2024, దినపత్రికలలో ప్రచురించబడిన తేది.18.12.2024**
డి) **స్థిరాస్తి వివరములు: రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.11826/2022, తేది.10.06.2022 మరియు ఎమ్ఓడి నెం.24299/2022, తేది.07.10.2022** ప్రకారం **శ్రీమతి షేక్ యస్మీన్, భర్త : షేక్ బాజీ గారి పేరున గల ఆస్తి: ఐటమ్ నెం.1:** నరసరావుపేట మున్సిపాలిటీ పరిధిలో, పల్నాడు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, నరసరావుపేట సబ్ రిజిస్ట్రేషన్, నరసరావుపేట, మున్సిపల్ భూమి, చిలకలూరిపేట రోడ్డు, సర్వే నెం.244, 245/ఎ, 251/ఇ, 253, PMAY (U) వై.ఎస్.ఆర్. జగనన్న నగర్, నరసరావుపేట లోని ఎ.15.00 సెంట్లు విస్తీర్ణం గల భూమి. **హద్దులు : తూర్పు:** 9.00 మీ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం** : బ్లాక్ నెం.బి33, **పడమర** : బ్లాక్ నెం.బి46, **దక్షిణం** : ఓపెన్ స్పేస్.
**ఐటమ్ నెం.2 :** పల్నాడు జిల్లా, PMAY (U) వైఎస్ఆర్ జగనన్న నగర్, నరసరావుపేట, మున్సిపల్ భూమి, చిలకలూరిపేట రోడ్డు వద్ద ఐటమ్ నెం. 1 లోని సర్వే నెం.253 లోని మొత్తం బ్లాక్ ఏరియా 319.61 చ॥గ॥ల భూమి విస్తీర్ణంలో 19 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటాతో గల బ్లాక్ నెం.బి44 లోని మూడవ అంతస్తు నందు 365 చ॥అ॥లు (కామన్ ఏరియాలలోని దామాషా వాటాతో సహా) విస్తీర్ణంతో గల నివాస ఫ్లాట్ నెం.టిఎఫ్-7. **హద్దులు: తూర్పు** : 9.00 మీ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం** : ఫ్లాట్ నెం.టిఎఫ్-8 (బ్లాక్ నెం.బి44), **పడమర** : ఫ్లాట్ నెం.టిఎఫ్-2 (బ్లాక్ నెం.బి44), **ఉత్తరం** : ఫ్లాట్ నెం.టిఎఫ్-6 (బ్లాక్ నెం.బి44).

తేది : 25-03-2025 
ప్రదేశం : నరసరావుపేట 
సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

వార్త

దూరంగా ఏముందో ఆలోచన చేయనివారికి, సమీపంలోనే ప్రమాదం కాచుకుని ఉంటుంది.

-హెచ్.లాంగ్‌ఫెలో

# చేటు తెస్తున్న అటవీ విధ్వంసం!

మానవ తప్పిదాల వల్లనే విపత్తులు ఒకదాని వెంట ఒకటి తోసుకువస్తున్నాయి. అపార ప్రాణ, ఆస్తి నష్టాలకు కారణమవుతున్నాయి. వాతావరణంలో ఊహించని విధంగా తలెత్తుతున్న మార్పులు, ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తున్నాయి. ఇందుకు ముందుగా నిందించాల్సింది, తప్పుపట్టాల్సింది మానవుడినే. మానవుడి పర్యావరణ విధ్వంస చర్యలే ఈ బీభత్సానికి, విపత్తులకు కారణమవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టం చేశాయి. పర్యావరణాన్ని కాపాడుకోలేకపోతే మానవుడి మనుగడే భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణశాస్త్రవేత్తలు, ప్రేమికులు దశాబ్దాల తరబడి పదేపదే చెబుతున్నా పట్టించుకునే నాథుడే లేకుండాపోయాడు. పర్యావరణాన్ని కాపాడడం అటుంచి తూట్లు పొడవడం దరదృష్టకరం. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు కూడా పర్యావరణానికి చేటుతెలుస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాల నుంచి మొదలు పెడితే కొండలను తొలచి ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణం, నగరీకరణ పేరుతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిఎకరాల పంటపొలాలు జనావసాలుగా మార్చడం ఒకటేమిటి ఎన్ని విధాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతారో అన్ని మార్గాల్లో నిత్యం అన్వేషణ, విధ్వంసం కొనసాగుతూనే ఉన్నది. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం మరో ఏడెనిమిదేళ్లలో ఇండియా జనాభా నూటయాభై కోట్లకుపైగా చేరుకుంటుందని అందుకు అనుగుణంగా దేశంలోని సహజవనరులపై ఒత్తిడి పెరుగుతుందని ప్రధానంగా అటవీ సంపద హరించుకుపోతుందని స్పష్టం చేసింది. అడవులను విధ్వంసం నుండి కాపాడేందుకు దేశంలో ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు కానీ అటు కేంద్ర ప్రభుత్వంకానీ చేపడుతున్న చర్యలు సఫలీకృతం కావడం లేదు. వందలాది ఎకరాల అటవీ సంపద రోజూ అదృశ్యమైపోతున్నది. ఈ విషయం ఐక్యరాజ్యసమితి నివేదికల్లో కూడా స్పష్టంచేసింది. విచక్షణా రహితంగా అడవులను నరికివేయడంపట్ల న్యాయస్థానాలు కూడా తీవ్ర ఆందోళన వ్యక్తంచేశాయి. తాజాగాపర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని గుర్తుచేస్తూ దేశ అత్యున్నత న్యాయస్థానం కీలకమైన తీర్పు వెలువరించింది. చెట్లను నరికిన వ్యక్తికి చెట్టుకు లక్ష రూపాయల చొప్పున నాలుగు కోట్లయాభై లక్షల రూపాయలు జరిమానా విధించింది. పెద్దసంఖ్యలో చెట్లను నరికివేయడం,మనుషులను చంపడం కంటే దారుణమైందని జస్టిస్ అభయ్ ఎస్‌ఓకా, జస్టిస్ ఉజ్వల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనంవ్యాఖ్యానించింది. అంతేకాదు పర్యావరణం విషయంలో కనికరం చూపొద్దని కూడా ప్రభుత్వాలను దేశ అత్యున్నత న్యాయస్థానం హెచ్చరించింది. మధుర బృందవనంలోని దాల్మీయా ఫామ్స్‌లో ప్రైవేట్ భూమిలో ఒక వ్యక్తి నాలుగు వందల యాభై చెట్లను చట్టవిరుద్ధంగా నరికివేశారు.వాటిలో ముప్పైరెండు చెట్లు రక్షిత అటవీ భూమిలోని రోడ్డు పక్కనే ఉన్నాయి. దీంతో ప్రభుత్వం కోర్టును ఆశ్రయించడంతో ఈ సంఘటనపై దర్యాప్తు చేసిన సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ (సిఈసి) కొన్ని సిఫారసులు చేసింది. దీన్ని పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం ఆ వ్యక్తికి జరిమానా విధిస్తూ ఒక్కసారిగా అంతపెద్ద మొత్తంలో చెట్లను కూల్చివేయడం వల్ల కోల్పోయిన పచ్చదనాన్ని తిరిగి తీసుకురావడానికి అంతవృక్షజాలాన్ని పెంపొందించడానికి కనీసం వందేళ్లపైగా పడుతుందని వ్యాఖ్యానించింది. జరిమానా తగ్గించాలని నిందితుని అభ్యర్థనను కూడా సుప్రీం తిరస్కరించింది. న్యాయస్థానాల చర్యలతో అక్కడక్కడ ఈ అటవీ నరికివేత కొంతమేరకు తగ్గుతున్నా క్రమేపీ అటు స్మగ్లర్లు, ఇటు మరికొందరు దళారుల గొడ్డలివేటుకు అడవితల్లి గిలగిలలాడుతున్నది. ప్రభుత్వం కూడా బొగ్గు గనులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు,పరిశ్రమలు,నదీలోయలోని ప్రాజెక్టుల కోసం అడవులను నరికివేస్తున్నారు. ఇలాంటి కారణాలెన్నో పర్యావరణానికి విఘాతం కలుగుతున్నాయి. మరొకపక్క కొన్ని ప్లాస్టిక్ వస్తువులను నిషేధించినా అవి కాగితాలకే పరిమితమైపోతున్నాయి. ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి ఎంతటి హాని చేస్తున్నదో ప్రజల్లో అవగాహన కల్పించడంలో అధికారవర్గాలు విఫలమవుతున్నాయని చెప్పొచ్చు. పరిశ్రమలు వదులుతున్న పొగ, ధూళికణాలు తదితరవన్నీ వాయుకాలుష్యాన్ని పెంచుతున్నాయి.ఇలాంటి రకరకాల కారణాలతో భూమి ఉష్ణోగ్రత పెరిగిపోక తప్పదు. ఇదే పరిస్థితి కొనసాగితే ఉష్ణోగ్రత పెరిగి ప్రపంచంలోని తీర ప్రాంతాలు, దీవులతోసహా అనేక దేశాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని ఏనాటి నుంచో పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తూనే ఉన్నారు. ఇలా ప్రకృతితో మనిషి ఆటలాడుకుంటుంటే అందుకు ప్రకృతి ప్రతిగా తీవ్రంగా స్పందిస్తున్నది. పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్న కారణంగా సకాలంలో వర్షాలు కురియకపోవడం, కురిస్తే ఒకే ప్రాంతంలో కుంభవృష్టి కురియడం, అకాల వర్షాలు, రాళ్ల వానలు ఇటీవల కాలంలో పెరిగిపోతున్నాయి. అంతేకాదు వరదలు, తుఫాన్‌లు, భూకంపాలు లాంటి ఉపద్రవాలు చోటు చేసుకుంటున్నాయి. యేటా దాదాపు మూడువందల ఎనభైకిపైగా ప్రపంచవ్యాప్తంగా ఉపద్రవాలు సంభవిస్తుంటే లక్షలాది మంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ఆస్తి నష్టాల గురించి చెప్పాల్సిన అవసరం లేదు. తుఫాన్‌లతో వ్యవసాయ రంగం కుదేలవుతున్నది. ఏదిఏమైనా ఉపద్రవాల నియంత్రణకు పర్యావరణాన్ని కాపాడేందుకు త్రికరణ శుద్ధిగా కృషి చేయాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా మరెన్నో ప్రళయాలు తప్పవు. భారీమూల్యం చెల్లించాల్సి వస్తుంది.



ఘర్షణల వల్ల శక్తి వృథా అవుతుంది. హెచ్చుతగ్గులు వస్తాయి. ఆందోళనలు చెలరేగుతాయి. అశాంతి కలుగుతుంది.

ఐ.జన్సాన్



జీవితంలో ఏదీ వ్యసనంగా పరిణమించకూడదు. అదే జీవితానికి ప్రధాన సూత్రం.

మార్షల్

# విలువలు పెంచే బడులు పెరగాలి

**విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా వారి ఆరోగ్య భద్రతల గురించి తగు జాగ్రత్తలను సూచిస్తూ వారికి కౌన్సిలింగ్ ఇచ్చేందుకు స్టూడెంట్ వెల్‌బీయింగ్ ప్రోగ్రామ్స్‌ను ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో కొత్త అకాడమిక్ క్యాలెండర్‌లో పొందుపరుస్తుంది. విద్య అంటే బోలెడన్ని పుస్తకాలు చదవడం, బట్టీపట్టడం, పరీక్షలు రాయడంకాదు. విద్యఅంటే శీలనిర్మాణం.విద్య అంటేమానవులలో విలువలను పెంపొందించేది. మీరు అలాంటి విలువలను పెంపొందించుకుంటే అదేగొప్ప విద్య అని అంటారు గాంధీజీ. అయినప్పటికీ ప్రస్తుత కాలంలో మన సమాజంలో విలువలు లోపిస్తున్నవి అనేది అక్షరసత్యం. ఆ విలువలు పతనం కాకుండా వాటిని విద్యార్థి దశనుండి నిలబెట్టేందుకు తగు ప్రణాళికలను ఈ క్యాలెండర్‌లో పొందుపరచబడింది.**

**వి.వి రమణ నాయక్**

దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపొందుతుందనేదిసత్య వాక్కు అనేందుకు ఆశ్చర్యమేమీలేదు. శాస్త్ర సాంకేతికత ఆధారంగా ముందుకెళుతున్న నేటి ప్రపంచంలో విద్యయే ఆ దేశ సౌభాగ్యాన్ని, సంక్షేమాన్ని, భద్రతను నిర్ధారిస్తుంది. అందుకనే ఒక దేశాన్ని నాశనం చేయాలంటే అణుబాంబులు వేసినా మళ్లీ పునర్నిర్మాణం చేసుకోగలం. దానికి ఉదాహరణయే నేటి జపాన్. ఏ దేశంలో అయితే విద్యా వ్యవస్థను నాశనం చేస్తామో ఆ దేశం శతాబ్దాల తరబడి అభివృద్ధి వైపు పయనించదనేది మేధావుల అభిప్రాయం. అందుకనే మన జాతి పునర్నిర్మాణము చెందాలంటే మన పాఠశాలలు, కళాశాలలో నుండి బయటకు వచ్చే విద్యార్థుల గుణాత్మకతపై ఆధారపడి ఉంటుంది. ఈ దశగానే మన ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం పాఠశాలస్థాయి నుండి గుణాత్మక విద్యను అందించడానికి ప్రస్తుతం విద్యావిధానాలలో అనేకరకాలమార్పులను చేసి పాఠశాల విద్య బలోపేతానికి కృషి చేస్తుంది. ఇందులో భాగంగానే నూతన విద్యా సంవత్సరానికి ఐదు రకాల బడుల విధానాన్ని తీసుకొచ్చే క్రమంలో అనేక రకాల సంస్కరణలకు పునాది వేయడం జరుగుతుంది. ప్రతి సంవత్సరం నిర్వహించే నేషనల్ అచీవ్మెంట్ సర్వే ప్రకారం ప్రస్తుతం రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు ఆశించినంతగా లేదని జాతీయ సగటు కంటే మూడవ తరగతి విద్యార్థులు 5శాతం నుంచి 8శాతం వరకు వారి విద్యాలక్ష్యాల పరంగా తక్కువగా ఉన్నదని తెలియజేయటం జరుగుతుంది. పై తరగతులలో ఈ అంతరం మరింత ఎక్కువగా కనబడుతుంది. అసర్ 2024 నివేదిక సైతం రాష్ట్రంలో ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసి నైపుణ్యాలనేది విద్యార్థులలో క్షీణతయే కనబడుతుందని ప్రకటించింది. ఇలాంటి పరిస్థితులకు ధీటుగా పాఠశాలలను సమూలంగా మార్పులు చేసి విద్యా విధానాలలో సంస్కరణలకు శ్రీకారం చుట్టేందుకు సమాయత్తం అవుతుంది ఆంధ్రరాష్ట్ర విద్యాశాఖ. విద్యాలక్ష్యాల సాధనలో ఎదురయ్యే సమస్యలను అధిగమించేందుకు విద్యాశాఖ తీసుకొచ్చే నూతన సంస్కరణలలో భాగంగా 117 జీవోను అనుసరించి ఇప్పటివరకు జరిగిన మార్పులు సరైన ప్రతిఫలాన్ని ఇవ్వలేకపోతున్నదని భావించడం, కొన్ని వర్గాల నుండి వ్యతిరేక భావనలు రావడం వలన, ప్రస్తుతం దీనిని రద్దుచేసి మరింత సంస్కరణలవైపు విద్యాశాఖ అడుగులేయడం జరుగుతుంది. దీనిలో భాగంగానే ఐదు రకాల బడుల విధానాన్ని అందుబాటులోకి తీసుకురావడం కోసంప్రభుత్వం కృషి చేస్తుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతుంది. సాటిలైట్ ఫౌండేషన్, ఫౌండేషన్, బేసి ప్రైమరీ స్కూల్స్, మోడల్ ప్రైమరీ స్కూల్స్, ఉన్నత పాఠశాలలు వీటిలో ఉంటుంది. అందులో భాగంగానే విద్యార్థులకు గుణాత్మక విద్యను పెంపొందింప చేసే ఉద్దేశంతో మోడల్ ప్రైమరీ స్కూల్స్ విద్యా విధానాన్ని విద్యాశాఖ తీసుకురావడం జరిగింది. 45 నుండి 60 మంది విద్యార్థులున్న ప్రతి పాఠశాలను మోడల్ పాఠశాలలుగా గుర్తించటం జరుగుతుంది. అలాంటి పాఠశాలలకు ఐదుగురు ఉపాధ్యాయుల చొప్పున ఆ పాఠశాలలకు కేటాయించి ఒకటి నుండి ఐదవతరగతి వరకు ఒక్కొక్క తరగతికి ఒక్కొక్క ఉపాధ్యాయుడును ఉంచి క్వాలిటీ ఎడ్యుకేషన్ ప్రతి విద్యార్థికి అందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తుంది. దీని వలన విద్యార్థులకు గుణాత్మక విద్య అందడమే కాకుండా ప్రస్తుత కాలానుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు కృషి చేయడం జరుగుతుంది. ప్రస్తుతం సుమారు 12వేలకు పైగా ఏకోపాధ్యాయ పాఠశాలలున్నాయి. అక్కడ అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రతిరోజు ఆ ఉపాధ్యాయుడు 18రకాల సబ్జెక్టులను బోధించాల్సిన పరిస్థితి ఎదురవుతున్నది.60 మంది లోపు ఉన్న కొన్ని పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులుఉండి ప్రతిరోజు 9రకాల సబ్జెక్టులను బోధించాల్సిన పరిస్థితి నెలకొన్న తరుణంలో అక్కడ క్వాలిటీ ఎడ్యుకేషన్ విద్యార్థులకు అందడం అనేది ఎండమావుల నుండి నీటిని ఆశించినట్లే అవుతుందనే అభిప్రాయం కలుగుతుంది. విద్యార్థుల వెనుకబాటుతనానికి ఇదొక ప్రధానకారణంగా భావిస్తుంది ప్రభుత్వం. కాబట్టి ఇలాంటి పరిస్థితులను అధిగమించడానికి రాష్ట్ర విద్యాశాఖ మోడల్ స్కూల్ విధానాన్ని పేద విద్యార్థుల కోసం, రాష్ట్ర భవిష్యత్తు కోసం సమాజానికి అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. దీనివలన ఒక్క



ఉపాధ్యాయుడే అన్నేసి రకాల సబ్జెక్టులను బోధించాల్సిన అవసరం లేకుండా తను ఏ సబ్జెక్టులో అయితే నిష్ణాతుడై ఉంటే ఆ సబ్జెక్టునే బోధించి విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించడానికి ప్రయత్నాలు చేయుటకు, ప్రభుత్వం తగు ప్రణాళికలు రూపొందిస్తుంది అని చెప్పేందుకు ఎటువంటి అతిశయోక్తి లేదు. కొన్ని ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉంటున్న సందర్భాలలో సబ్జెక్టు టీచర్స్‌చే కాకుండా ప్రైమరీ టీచర్స్‌చే బోధన జరుగుతున్న విధానాన్ని గుర్తించిన విద్యాశాఖ, ఇలాంటి లోపాలను సరిదిద్దే ఉద్దేశంతో ఇక మీదట అటువంటి సందర్భాలలో ఆ విద్యార్థులకు ప్రైమరీ టీచర్స్‌చే కాకుండా, సబ్జెక్ట్ టీచర్స్‌చే బోధన అందించటానికి వారిని సమీపంలోని హై స్కూల్స్‌లో చేర్చేందుకు ప్రణాళికలు రూపొందించడం జరుగుతుంది. ఇలా చేయడం వలన ఆ విద్యార్థులకుసబ్జెక్టు టీచర్లచే బోధన అందుతుంది. దీనితో వారికి క్వాలిటీ విద్య అందుతుందనే అభిప్రాయం కలుగుతుంది విద్యావేత్తలకు. ఈ విధానం కూడా పాఠశాల కమిటీ మెంబర్లైన వారి తల్లిదండ్రుల ఇష్టప్రకారంతోనే ఉన్నత పాఠశాలలకు సర్దుబాటు చేయడానికి ప్రణాళికలు రచించారు. విద్యా విధానాలలో తీసుకొస్తున్న మార్పులలో భాగంగా విద్యాశక్తి కార్యక్రమం ఒకటి. దీనివలన విద్యార్థులకు హైబ్రిడ్ లర్నింగ్ నిర్వహిస్తారు. అనగా వెనుకబడిన విద్యార్థులను ముందు ఉంచడానికి వీరికి ఆన్లైన్ ద్వారాకానీ, ఆఫ్లైన్ ద్వారా కానీ తరగతులు చెప్పించటానికి ఐఐటి మద్రాస్‌వారితో విద్యాశాఖ ఒప్పందం కుదుర్చుకుంది.ప్రభుత్వ కాలేజీలో చదువుతున్న ఇంటర్ విద్యార్థులకు సైతం ఎంసెట్, జేఈఈ మెయిన్స్‌లకుకోచింగ్ తరగతులను విద్యాశక్తిపేరుతో నిర్వహించటం జరుగుతుంది. ప్రస్తుతం కొన్నిచోట్ల పైలట్‌ప్రాజెక్టు కింద సుమారు 1800 మందికి ఉన్నత విద్య అవకాశాలకోసం కోచింగ్ ఇప్పించడం జరుగుతుంది. రాబోయే రోజులలో ప్రతి కళాశాలలో ఇది అందుబాటులోకి వస్తుందనే అభిప్రాయంకలుగుతుంది. గ్లోబలైజేషన్‌లో భాగంగా ఇంగ్లీష్ ప్రాముఖ్యతననుసరించి తప్పనిసరిగా విద్యార్థులకు ఇంగ్లీష్ భాష నైపుణ్యం అవసరమని గుర్తించిన విద్యాశాఖ, ఆంగ్లభాష కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించేందుకు మిషన్ ఇంగ్లీష్ ఫ్లూయెన్సీ లాంటి కార్యక్రమాలను నిర్వహించుటకు సమాయత్తమవుతున్నది. ప్రస్తుత కాలంలో ఈ పేద ప్రభుత్వ విద్యార్థులకు కమ్యూనికేషన్స్ స్కిల్స్ అనేది ఎంతో అవసరమైనదని విద్యా విశ్లేషకులు అభిప్రాయపడుతున్న ఈతరుణంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అనేది హర్షించదగ్గ విషయంగా అభివర్ణించవచ్చు. కాలానుగుణంగా వచ్చేనూతన మార్పులను అందిపుచ్చుకునేందుకు విద్యార్థులను సంసిద్ధం చేయడం విద్యాలక్ష్యాలలో ఒకటి. అందుకనే ప్రస్తుత కాలంలో ఏఐ యుగం ప్రవేశించిన పిదప దానిని అనుసరించి విద్యార్థి దశనుండే డిజిటలీకరణకు అలవాటు చేయుటకు స్మార్ట్‌క్లాస్ రూమ్స్‌ను పెంచేందుకు విద్యాశాఖ కసరత్తుచేస్తుంది. అంతేకాకుండా డిజిటల్ అభ్యాసన సామర్థ్యాలను విద్యార్థులకు పెంపొందించేందుకు తగుప్రణాళికలను విద్యావిధాన మార్పులలో భాగంగా తయారు చేసేందుకు సంసిద్ధంగా ఉన్నది. విద్య అనేది వ్యక్తి ఉపాధికి ఉపయోగపడా లనే ఉద్దేశంతో, విద్యార్థి దశ నుండే వారికి కెరీర్ గైడెన్స్‌ను అందించేందుకు విద్యాశాఖ పలురకాల ఉద్యోగ,ఉపాధి అవకాశాల సమాచార విధానాన్ని విద్యార్థుల ముందుకు తీసుకువస్తుంది. దీనిలో భాగంగా ఇంజినీరింగ్ చదువు, ఏపీపీఎస్సీ పరీక్షలవిధానం, వాటిలో ఉన్న ఉద్యోగరకాలు, యూపీఎస్సీ విధానం, బ్యాంకింగ్ మొదలైన ఉద్యోగాలు సాధించు విధానాలను విద్యార్థులకుతెలిపేందుకు వాటిని కెరీర్‌గైడెన్స్‌లోభాగంగా తరగతుల రూపంలో వివరించి వారిని లక్ష్యసాధనవైపు పంపేందుకు విధివిధానాలను విద్యాశాఖ రూపొందించుతున్నది. అంతేకాకుండా విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా వారి ఆరోగ్య భద్రతల గురించి తగు జాగ్రత్తలను సూచిస్తూవారికి కౌన్సిలింగ్ ఇచ్చేందుకు స్టూడెంట్ వెల్ బీయింగ్ ప్రోగ్రామ్స్‌ను ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో కొత్తఅకాడమిక్ క్యాలెండర్‌లో పొందుపరుస్తుంది. విద్యఅంటే బోలెడన్ని పుస్తకాలు చదవడం, బట్టి పట్టడం,పరీక్షలు రాయడం కాదు. విద్య అంటే శీలనిర్మాణం. విద్య అంటే మానవులలో విలువలను పెంపొందించేది. మీరుఅలాంటి విలువలను పెంపొందించుకుంటే అదేగొప్ప విద్యఅని అంటారు గాంధీజీ.అయినప్పటికీ ప్రస్తుత కాలంలో మన సమాజంలో విలువలు లోపిస్తున్నవి అనేది అక్షరసత్యం. ఆ విలువలు పతనం కాకుండా వాటిని విద్యార్థి దశ నుండి నిలబెట్టేందుకు తగు ప్రణాళికలను ఈ అకాడమిక్ క్యాలెండర్‌లో పొందుపరచబడింది. •

# అంతర్జాతీయ బ్రాండ్‌గా అరకు కాఫీ!

**అప్పన్న గొనప**

అరకు లోయలో పుట్టి, ప్రపంచాన్ని అలరిస్తున్న అరకు కాఫీ ఇప్పుడు అంతర్జాతీయంగా ప్రఖ్యాతి పొందుతోంది. విశేషమైన సువాసన, అనుపమమైన రుచి, ఆరోగ్యానికి మేలు చేసే లక్షణాలతో ఈ కాఫీ ప్రపంచవ్యాప్తంగా కాఫీ ప్రియులను ఆకర్షిస్తోంది. తక్కువ ఆమ్లత, సహజమైన తియ్యతనంతో ప్రత్యేకమైన ఈ కాఫీ దేశీయంగా మాత్రమే కాకుండా, విదేశాల్లోనూ మంచి డిమాండ్‌ను సంపాదించుకుంది. అరకు కాఫీని ప్రత్యేకంగా నిలిపే ప్రధాన అంశం – దాని సేంద్రీయ సాగు. ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన రైతులు రసాయన ఎరువులు లేకుండా సంప్రదాయ, సహజ విధానాలను అనుసరించి ఈ కాఫీని పెంచుతున్నారు. ఈ ప్రకృతి సిద్ధ కాఫీ గింజలు ఆరోగ్యానికి హితంగా ఉండటమే కాకుండా, మృదువైన రుచితో కాఫీ ప్రియులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అరకు లోయ తన అందచందాలతో మాత్రమే కాకుండా, ఇప్పుడు కాఫీ ఉత్పత్తి ద్వారా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతోంది. పూర్వం బ్రిటిష్ వారు ఈ ప్రాంతాన్ని కాఫీ సాగుకు ఉపయోగించినా, స్వాతంత్ర్యానంతరం ఈ మల్లిపొదల కొండలు కొంతకాలం మరుగున పడిపోయాయి. అయితే, గిరిజన రైతుల కృషి, ప్రభుత్వ మద్దతు, ప్రైవేట్ రంగ సహకారం ద్వారా ఈ కాఫీ తిరిగి చైతన్యం పొందింది. ఈ ప్రాంతంలో సేంద్రీయ విధానాలతో పండించే అరకు కాఫీ ఇప్పుడు భారతీయ వ్యవసాయ రంగంలో ఒక విప్లవంగా మారింది. గిరిజన రైతుల కృషి, ప్రకృతి సిద్ధంగా సాగుచేసే విధానాలు, పరిపక్వతకు ప్రత్యేక శ్రద్ధ ఇవన్నీ కలిసి అరకు కాఫీని ప్రపంచంలోనే అత్యుత్తమ కాఫీల్లో ఒకటిగా నిలబెట్టాయి. ఇటీవల అరకు కాఫీ ప్రాముఖ్యతను మరింతగా చాటే విధంగా భారత పార్లమెంట్ ప్రాంగణంలో ప్రత్యేక అరకు కాఫీ స్టాల్ ప్రారంభించబడింది. ఇది దేశవ్యాప్తంగా అరకు కాఫీ గురించి అవగాహన పెంచడమే కాకుండా, గిరిజన రైతులకు కొత్త మార్కెట్ అవకాశాలను అందించేందుకు ఎంతో ఉపయోగపడుతుంది. ఈ నిర్ణయం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దూరదృష్టికి, ముఖ్యమంత్రి ప్రోత్సాహానికి నిదర్శనం. గిరిజన రైతుల ఆదాయాన్ని పెంచేందుకు, ఈ ప్రత్యేక ఉత్పత్తిని దేశవ్యాప్తంగా విస్తరించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయం. ప్రస్తుతం అరకు కాఫీకి ప్రపంచవ్యాప్తంగా మంచి గిరాకీ ఉంది. ప్రముఖ హోటళ్లు, స్పెషలిటీ కాఫీ షాపులు ఈ కాఫీని తమ మెనూలో చేర్చుకుంటున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌ను లక్ష్యంగా చేసుకుని "అరకు గ్లోబల్ బ్రాండ్" గా మారేందుకు ప్రభుత్వం, ప్రైవేట్ కంపెనీలు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నాయి. భారత ప్రభుత్వం, ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, అరుకు కాఫీ రైతులకు మరింత ప్రోత్సాహం అందించేందుకు చర్యలు చేపడుతోంది. ముఖ్యమంత్రి నాయకత్వంలో ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, గిరిజన రైతుల అభివృద్ధికి, అరకు కాఫీని ప్రపంచస్థాయిలో నిలబెట్టేందుకు ఎంతో దోహదపడుతున్నాయి. కాఫీ సాగు విస్తరణ, మార్కెటింగ్ సదుపాయాల కల్పన, ఎగుమతులను పెంచే విధంగా కొత్త ఆవిష్కరణలను అమలు చేస్తోంది. 'మేక్ ఇన్ ఇండియా అరకు కాఫీ' అనే కాన్సెప్ట్‌ను ప్రోత్సహిస్తూ, దేశీయంగా,అంతర్జాతీయంగా అరకు కాఫీ ప్రాధాన్యతను మరింత పెంచేందుకు ప్రభుత్వ చొరవ అభినందనీయమైనది. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న కాఫీ బ్రాండ్లతో పోటీపడే స్థాయికి అరకు కాఫీ ఎదిగింది. ఇప్పటికే ప్రపంచ ప్రఖ్యాత కాఫీ బ్రాండ్లతో పోటీ పడుతూ, తన ప్రత్యేకతను నిలబెట్టుకోవడం గర్వించదగ్గ విషయం. భారత్ నుంచి వచ్చే అరకు కాఫీ, కేవలం వాణిజ్య ఉత్పత్తిగానే కాకుండా, "సాంస్కృతిక సంపద"గా మారింది. అరకు కాఫీ,భారతదేశ వ్యవసాయ రంగంలోనే కాకుండా, అంతర్జాతీయ మార్కెట్‌లోను ప్రత్యేక స్థానం సంపాదిస్తోంది. ఇది కేవలం ఒక కాఫీ మాత్రమే కాదు, భారతీయ కృషి, సంప్రదాయ వ్యవసాయ నైపుణ్యానికి సజీవ నిదర్శనం. భవిష్యత్తులో మరింత మందికి అరకు కాఫీ అందించేందుకు, ప్రభుత్వ సహకారంతో పాటు ప్రైవేట్ రంగం మరింత ప్రాధాన్యత ఇవ్వాలి. •



# ప్రజావాక్కు

## వికసిత్ భారత్‌కు అవినీతి అడ్డంకి

ఢిల్లీ హైకోర్టు జడ్జి అధికార నివాసంలో నోట్ల కట్టలు కనబడ్డాయని వార్తలొచ్చాయి. అవి సుమారుగా 50 కోట్లు ఉండవచ్చునేమోననే అంటున్నారు.కష్టపడి సంపాదించిన సొమ్మును ఎవరైనా బ్యాంకులోనో,బీరువాలోనో భద్రంగా దాచుకుంటారు గానీ ఇలావిచ్చలవిడిగా గదుల్లో పరచుకోరుకదా.మనకున్న అన్నిరంగాలు అవినీతిమయమైందనే వాస్తవం మరువరానిది. నమ్మకమున్న ఒకే ఒక వ్యవస్థ న్యాయస్థానం. అది కూడా చెడిపోతే ప్రజలకు దిక్కేది? వారిచ్చేతీర్పులు న్యాయసమ్మతమేనా అనే అనుమానాలు పొడచూపడంలో ఆశ్చర్యంలేదు.నేరారోపణ ఎదుర్కొంటున్న ఈ జడ్జిగారి పేరు యశ్వంత్ వర్మగారట. వీరిని అలహాబాద్ హైకోర్టుకు సుప్రీంకోర్టు కొలీజియం బదిలీ చేస్తే అక్కడి న్యాయవాదులు అభ్యంతరం వ్యక్తం చేసారు. ఈ జడ్జిగారిపై మోపబడిన అపవాదు అవినీతి ఆరోపణలు విచారణలో తేలాలి.గతంలో కూడా న్యాయ వ్యవస్థ మీద అవినీతి ఆరోపణలు లేకపోలేదు. ఓ పక్క వికసిత భారత్ దిశగా అడుగులు వేస్తూ 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ప్రసిద్ధి చెందాలన్న ఆశలు లోతుగా వెళ్లనుకుపోయిన అవినీతి అడ్డంకిగా మారుతుందేమోననే భయం, అనుమానం కలుగుతోంది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## అసెంబ్లీ సమావేశాలు పొడిగించాలి

ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీసమావేశాలగడువు ముగుస్తుంది.కావునా ప్రజా సమస్యల అంశాల చర్చకై మరింత సమయం పెంచాలి. ప్రజా ప్రయోజనాలకై అసెంబ్లీలో చర్చజరగాలి. రానున్న వేసవి కాలం కావునా ప్రధానంగా త్రాగునీరు, సాగునీరుపై చర్చించి నీటి సమస్యల పరిష్కారానికి మార్గం చూపాలి. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలు పొడిగించాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

## అనుమానం నివృత్తి చేయాలి

టిజిపియస్‌సి ఇటీవల ప్రకటించిన గ్రూప్ 1 ఫలితాలలో తెలుగు మీడియం విద్యార్థులకు తక్కువ మార్కులు వచ్చినట్లు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టి జి పి యస్‌సి స్పందించి విద్యార్థుల అనుమానంనివృత్తి అయ్యేలా ఒక స్పష్టమైన ప్రకటన జారీ చేయాలి.

- పుట్లూరి రాంనర్సింహా రెడ్డి, నల్లగొండ జిల్లా

## పెన్షన్ పెంచండి

పంతొమ్మిదివందల యాభైనాలుగు చట్టం పార్లమెంట్ సభ్యులకు జీతాలుపెన్షన్ పెంచుటకు రూపొందించబడినది సీనియర్ సిటిజన్స్‌కు రైల్వేరాయితీలను పునరుద్ధించుటకుఇప్పటికే రైల్వే టికెట్లలలోఎక్కువ రాయితీలు కల్పిస్తున్నామనిపలు సందర్భాల్లో తెలియజేస్తున్నారు. ఉద్యోగుల జీతభత్యాలు పెంచుటకు రకరకాల కమిటీలను వేసి వాటి నివేదికలను పరిశీలించి పెంచుట సాధ్యంకాదని తెలియజేస్తుంటారు.కనీసం కరువు భత్యం కూడా సమయానికి ఇవ్వడం లేదు. దాదాపు 1000 లోపల ఉండే పార్లమెంట్ సభ్యులకు మాత్రం ఐదు సంవత్సరాల కాలపరిమితిలో వారికి అనుకూలంగా నియమ నిబంధనలను చట్టాలనుతూ.చ తప్పకుండా అమలుచేస్తుంటారు. కానీ 1998 బొగ్గు గనుల ప్రావిడెంట్ ఫండ్ చట్టాన్ని అమలు చేయటంలో శ్రద్ధ చూపడం లేదు. ప్రతి మూడేళ్లకు ఒకసారి పెన్షన్ సమీక్ష చేసి పెంచుటకు నిర్ణయం తీసుకున్నా 27 సంవత్సరాలు కావస్తున్నఇంతవరకు ఒక్కసారికూడా పెన్షన్ పెంపుదల చేయలేదు.

-దండంరాజు రాంచందర్ రావు, హైదరాబాద్

## ఆన్‌లైన్ మోసాలతో అప్రమత్తంగా ఉండాలి

మీ మొబైల్‌కి లక్షరూపాయలు లాటరీ తగిలింది. కొంత సొమ్ము ధరావత్తుకట్టండి.లక్ష మీఅకౌంట్‌కుజమచేస్తాం.ఒటిపి చెప్పండి. వెయ్యి కడితే గంటలో రెండువేలు ఇస్తాం. అలా ఐదు,ఆరుసార్లుమనల్ని నమ్మించి లాభాలు వచ్చేలా అకౌంట్‌కి జమ చేసి తర్వాత వారి వలలో మనల్నివేసుకొని లక్షకి లక్షా, కోటికి కోటి అని నమ్మబలుకుతారు. మనం దురాశతో కోట్లు ఇల్లు, వాకిలి అమ్మి వారి ఇనుపసాలే గూటిలో చిక్కుకుపోతాము. తర్వాత వారి నుంచి స్పందన శూన్యం. మిత్రుల సహాయంతో ఆన్‌లైన్ మోసపూరిత భూతాన్ని తరిమికొట్టండి.

-ఐనకోట రవికుమార్, నెల్లూరు

## కోనోకార్పస్ చెట్లను వెంటనే తొలగించండి

కరీంనగర్ కార్పొరేషన్‌లోని ఆయా రోడ్లప్రాంతాల్లో ఉన్న ప్రమాదకరమైన కోనోకార్పస్ చెట్లను వెంటనే తొలగించాలని వాటి స్థానంలో మంచి పూలు,పండ్ల మొక్కలు నాటాలన్నారు. పచ్చదనంకోసం మొక్కలు నాటడం బాగుందని, కానీ కోనోకార్పస్ వల్ల శ్వాససంబంధిత వ్యాధులు వచ్చేప్రమాదం ఉందన్నారు. వీటిని ఆ ప్రాంతం నుండి వెంటనే తొలగించాలని మంగళవారం రోజున తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు వెంటనే చర్యలు తీసుకోగలరు.

-సింగు. లక్ష్మీనారాయణ,చింతకుంట, కొత్తపల్లి, కరీంనగర్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# పర్యావరణ సమతుల్యత అవసరం

**డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్**

పర్యావరణ పరిరక్షణకు, ఆర్థిక వృద్ధి రేటుకు మధ్య సంఘర్షణ మొదలైంది.భారత ప్రభుత్వం అభివృద్ధి ప్రయాణాన్ని ఒక నూతన నమూనాగా రూపొందించింది. పారిశ్రామిక విస్తరణ దేశాన్ని గ్లోబల్ ఎకానమీ వైపు తీసుకెళ్లినప్పటికీ, అది తీవ్రమైన పర్యావరణ నష్టాన్ని కూడా తెచ్చిపెట్టింది. 1970ప్రాంతంలో చిప్కో ఉద్యమం పర్యావరణ పోరాటాలు ప్రకృతి పరిరక్షణ మాత్రమే కాకుండా సామాజిక న్యాయానికీ సంబంధించినవని స్పష్టంగా చూపించింది. ఆదివాసీలు, చిన్న రైతులు విధ్వంసకరమైన అభివృద్ధిని వ్యతిరేకించేవారుగా చరిత్రలో నిలిచారు.ప్రస్తుతం భారతదేశం తీవ్రమైన పర్యావరణ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. గాలి కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుకుంది. ఢిల్లీ వంటి నగరాల్లో పీఎం 2.5 స్థాయిలు భద్రతా పరిమితులను పదింతలు మించిపోయాయి. 2023 పర్యావరణ పనితీరు సూచిక (ఈ పీఐ) ప్రకారం, భారత్ 180 దేశాల్లో 168వ స్థానంలో ఉంది.కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీ పీసీబీ ) నివేదిక ప్రకారం,దేశంలోని 70శాతం నదులు మానవ వినియోగానికి అనర్హంగా మారాయి. గంగా, యమునా వంటి పవిత్ర నదుల్లో ప్లాస్టిక్, రసాయన కాలుష్యం తీవ్ర స్థాయికి చేరింది. భూగర్భ జలాల దిగజారుతున్న తీరు మరింత ఆందోళన కలిగిస్తోంది. పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో నీటి మట్టం ప్రతి సంవత్సరం ఒక మీటరుకు పైగా పడిపోతుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. జీవవైవిధ్యం నష్టపోవడం ఈ సమస్యలను మరింత తీవ్రంగా మార్చుతోంది. "లాంటానా" వంటి దుష్ప్రభావిత మొక్కలు భారత అడవులను 40 శాతం ప్రాంతాన్ని ఆక్రమించాయి. అవి స్థానిక వృక్ష జాతులను , జీవుల ఆహార వనరులను ధ్వంసం చేస్తున్నాయి. పులుల జనాభా పెరిగినప్పటికీ, వాటి సహజ నివాసాల్లో 30 శాతం మానవ ముప్పునకు గురవుతున్నాయి. ఈ కారణంగా అడవుల్లో జంతువులు, స్థానికప్రజల మధ్య ఘర్షణలు పెరుగుతున్నాయి. 2030నాటికి 500గిగావాట్ల నూతనీకరణీయ శక్తిని ఉత్పత్తి చేయాలని ప్రభుత్వ లక్ష్యం ఉన్నప్పటికీ, ఇప్పటికీ భారత్ 70 శాతం ఇంధన అవసరాల కోసం బొగ్గుపై ఆధారపడినట్లే ఉంది. పర్యావరణ వినాశన ప్రభావం సమాజంలో అసమానంగా పంచబడింది. ఈ నష్టాన్ని తీవ్రంగా ఎదుర్కొనేది పేద ప్రజలే. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) నివేదిక ప్రకారం, ఢిల్లీలో శ్వాసకోశ వ్యాధులలో



30 శాతం మంది బాధితులు మురికివాడల ప్రజలే. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం, రసాయన కాలుష్యం వల్ల వ్యవసాయ భూముల ఉత్పత్తి సామర్థ్యం 40 శాతం తగ్గిపోయింది. ఈ కారణంగా చిన్న రైతులు మరింత దారిద్రంలోకి కూరుకుపోతున్నారు. అడవుల హక్కులను పరిరక్షించేందుకు 2006లో తెచ్చిన అడవి హక్కుల చట్టం (ఎఫ్ ఆర్ ఏ.) అమలులో విఫలమైందని ఆక్స్ఫామ్ సంస్థ పేర్కొంటోంది. దేశంలోని ఆదివాసీలలో 50 శాతం మంది ఇప్పటికీ తమ సాంప్రదాయ అడవి హక్కులను కోల్పోతున్నారు.ఈ సవాళ్లను ఎదుర్కొవాలంటే రాజకీయ, పారిశ్రామిక, సామాజిక స్థాయిల్లో దృఢమైన చర్యలు అవసరం. రాజకీయ నిర్లక్ష్యం ఈ సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది. 2020లో ప్రభుత్వం తీసుకువచ్చిన పర్యావరణ ప్రభావ అంచనా (ఈ ఎల్ ఏ) నిబంధనలు పారిశ్రామిక వర్గాలకు అనుకూలంగా మార్చబడ్డాయి. ప్రస్తుత బడ్జెట్‌లో పర్యావరణ పరిరక్షణకు కేవలం 0.1 శాతం మాత్రమే కేటాయించబడింది. బొగ్గు, సిమెంట్ పరిశ్రమల ముఠాలు స్థానిక ప్రజల హక్కులను అణగదొక్కుతున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో బొగ్గు తవ్వక ప్రాజెక్టుల విషయంలో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి. మధ్య తరగతి ప్రజల నిర్లక్ష్యం కూడా సమస్యగా మారింది. 2022లో సెంటర్ ఫర్‌సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (సీఎస్‌ఈ) నిర్వహించిన సర్వే ప్రకారం, భారత యువతలో 60 శాతం మంది పర్యావరణ ప్రజాస్వామ్యాన్ని అర్థం చేసుకోలేకపోతున్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు కొందరు ముందుకు వస్తున్నారు. "ఫ్రైడేస్ ఫర్ ఫ్యూచర్ ఇండియా" వంటి యువజన ఉద్యమాలు, ఐఐటీ/ఐఐఎం విద్యార్థులు పర్యావరణ చర్యలకు పునాదివేస్తున్నారు. సాంకేతిక పురోగతితో కొత్త పరిష్కారాలు లభిస్తున్నాయి. అంతర్జాతీయ పర్యావరణ సంఘం (ఐపీసీసీ) హెచ్చరిక ప్రకారం, 2డిగ్రీల సెల్సియస్ పెరుగుతాయి. దీనివల్ల 4 కోట్ల మంది ప్రజలు వలస వెళ్ళే పరిస్థితి ఏర్పడుతుంది. ప్రపంచ బ్యాంక్ నివేదిక ప్రకారం, పర్యావరణ పరిరక్షణ కోసం కనీసం స్థూల దేశీయోత్పత్తిలో (జీడీపీ) 2.5శాతం ఖర్చు చేయాలి. భారత భవిష్యత్తు పర్యావరణ, అభివృద్ధి మధ్య సమతుల్యతను ఎలా కాపాడుకుంటుందోనన్నది కీలకం. దీని కోసం నాలుగు ప్రధాన మార్గాలను అనుసరించాలి. మొదటగా, స్థానిక ప్రజల సంప్రదాయ పరిజ్ఞానాన్ని ఆధునికశాస్త్రంతో అనుసంధానం చేయాలి. రెండవది, పర్యావరణ పరిరక్షణలో పేదల హక్కులను ముఖ్యంగా పరిగణించాలి. మూడవది, పాలనలో పర్యావరణ నిపుణుల పాత్రను పెంచాలి. చివరగా, యువతను పర్యావరణ పరిరక్షణలో చురుకుగా పాల్గొనేలా చేయాలి. చిప్కో ఉద్యమం మనకు ఈ విషయాన్ని స్పష్టంగా నేర్పింది. మానవాళి ప్రకృతిపై అధిపత్యం కలిగి లేదని, మనం ఈ భూమికి అతిథులం మాత్రమేనన్న భావనతో ముందుకు సాగితేనే భారతదేశం అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ మధ్య సమతుల్యతను సాధించగలదు. •

# ఏటి అగ్రహారం మెయిన్ రోడ్ పెండింగ్ పనులను వెంటనే ప్రారంభించాలి : కమిషనరు

**గుంటూరుకార్పొరేషన్, మార్చి27, ప్రభాతవార్త:** ఏటి అగ్రహారం మెయిన్ రోడ్ పెండింగ్ పోర్షన్ పనులు వెంటనే ప్రారంభించాలని, విద్యుత్ స్తంభాలను షిఫ్ట్ చేసేలా సమన్వయం చేసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. గురువారం కమిషనర్ ఏటి అగ్రహారం, శాంతి నగర్, లక్ష్మీ నగర్, చుట్టగుంట తదితర ప్రాంతాల్లో పర్యటించి, అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఏటి అగ్రహారం మెయిన్ రోడ్ లో పెండింగ్ రోడ్ పోర్షన్ నిర్మాణంకు తక్షణం చర్యలు తీసుకోవాలని డిఈఈని ఆదేశించారు. రోడ్ కి అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాల తరలింపుకు ఆ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. రోడ్ విస్తరణలో ఉన్న కోర్ట్ కేసుల వివరాలతో నివేదిక ఇవ్వాలని ఏసిపిని ఆదేశించారు. కంకరగుంట ఆర్యూబి దగ్గర పీకలవాగుని పరిశీలించి, చుట్టు పక్కల కమర్షియల్ సంస్థల నుండి వ్యర్ధాలు వేయకుండా, వేసే వారి పై అపరాధ రుసుం విధించాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు ప్రతి రోజు తమ సచివాలయం పరిధిలో అనధికార కట్టడాలు, ప్లాన్ కి భిన్నంగా నిర్మాణాలు జరగకుండా పర్యవేక్షణ చేయాలని, ఆయా ప్రాంతాలను ప్రతి రోజు డ్రోన్ ద్వారా నేరుగా పరిశీలిస్తామన్నారు. తమ పరిశీలనలో అనధికార కట్టడాలు గుర్తిస్తే సంబందిత కార్యదర్శిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏటి అగ్రహారం 3వ లైన్లో ఖాళీ స్థలంలో వ్యర్ధాలు వేయడం గమనించి, సదరు యజమానికి శుభ్రం చేసుకోవాలని నోటీసులు ఇవ్వాలని, ఇంటింటి చెత్త నూరు శాతం చేస్తే వ్యర్ధాలను రోడ్ల మీద, ఖాళీ స్థలాల్లో వేయడం ఉండదని శానిటేషన్ కార్యదర్శులను ఆదేశించారు. అనంతరం 4వ లైన్ లో డ్రైన్ ని పరిశీలించి, మెయిన్ డ్రైన్ లోకి అనుసంధానం చేయడానికి చర్యలు తీసుకోవాలని డిఈఈని ఆదేశించారు. పర్యటనలో డిఈఈ మధుసూదన్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.



# గుంటూరు వార్త

# సిఎం పర్యట ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలి

## -బాపట్లజిల్లా కలెక్టరు,ఎస్పీ

**బాపట్ల, మార్చి27, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల సేవలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించ డానికి అవసరమైన పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జె.మురళి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా హెలిప్యాడ్ ,సభాప్రాంగణ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ వెంకటమురళీ,ఎ స్పీతుషార్‌దూడిలుఇతర అధికారుల తో కలిసి గురువారంపరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 1వ తేదీన ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో చిన్నగంజాం మండలం కొత్త గొల్లపాలెం గ్రామాన్ని జిల్లా కలెక్టర్ వెంకట మురళి, జిల్లా ఎస్.పి తుషార్ దూడి సందర్శించారు. కొత్త గొల్లపాలెం గ్రామంలో ముఖ్యమంత్రి దిగటానికి అనుకూలం హెలిప్యాడ్ ఏర్పాటు చేయవలసిందిగా ఆర్ బి అధికారులను ఆదేశించారు. 2వేల మంది ప్రజలు హాజరయ్యే విధంగా కూర్చోవడానికి అనుకూలంగా సభా ప్రాంగణ ఏర్పాటు చేయవలసిందిగా అధికారులకు సూచించారు. ప్రజా వేదిక వద్ద జీరో పావర్టీ గురించి రెండు స్టాల్స్ ని ఏర్పాటు చేయవల సిందిగా డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సుమారుగా 4 గంటల పాటు కొత్త గొల్లపాలెం గ్రామంలో జరుగుతుందని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి హెలీప్యాడ్ దిగిన అనంతరం ప్రజా ప్రతినిధులను కలుసుకోవడం జరుగుతుందని ఆయన చెప్పారు. అనంతరం



పెన్షన్లు పంపిణీ చేయడానికి లబ్ధిదారుల గృహాలకు ముఖ్యమంత్రి వెళతారని ఆయన చెప్పారు. అనంతరం స్థానికంగా ఉన్న రామాలయం దేవాలయానికి వెళతారని ఆయన చెప్పారు. అనంతరం ప్రజా వేదికకు వెళతా రని ముఖ్య మంత్రితో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు హాజరు అవుతారని ఆయన అన్నారు. ప్రజా వేదిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్న తర్వాత తిరిగి హెలిప్యాడ్ కు వెళతారని ఆయన చెప్పారు. ముఖ్య మంత్రి పర్యటనకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులకు కేటాయించి విధులను నిర్వహించాలని ఆయన చెప్పారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్.పి తుషార్ దూడి, జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ ,డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి , డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను చెల్లించటానికి 4రోజులే గడువు : నగర కమిషనరు




**గుంటూరుకార్పొరేషన్, మార్చి27, ప్రభాతవార్త:** ఆస్తి పన్ను చెల్లించటానికి ఈ నెలాఖరు వరకే (4 రోజులే) గడువు ఉన్నందున గురువారం 2600 మంది వడ్డీ రాయితీని సద్వినియోగపరచుకొని రూ.3.15 కోట్లు పన్ను చెల్లించారని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వడ్డీపై 50 శాతం రాయితీకి గుంటూరు నగరంలోని పన్ను బకాయిదారుల నుండి విశేష స్పందన వస్తుందన్నారు. గురువారం రూ.3.15 కోట్లు పన్ను చెల్లించారన్నారు. పన్ను చెల్లింపుదారులకు వీలుగా నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో 8 కౌంటర్లు, సర్కిల్ కార్యాలయాల్లో 5 కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయాల్లోని ట్యాక్స్ కలెక్షన్ కౌంటర్లను ఉదయం 6 గంటల నుండే అందుబాటులో ఉంటాయని, జిఎంసి ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయాల్లో ప్రత్యేకంగా దూర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసే వారు పన్ను చెల్లించడానికి వీలుగా రాత్రి 9 గంటల వరకు ఒక్కో కౌంటర్ పని చేస్తుందని తెలిపారు. పన్ను చెల్లించడానికి వచ్చే వారికి ఏ సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని, పన్ను చెల్లింపు దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని పన్ను చెల్లించి, నగరాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.

# తెదేపా జెండాదిమ్మె ఏర్పాటుకు స్థల పరిశీలన

**వెల్దుర్తి, మార్చి 27 ప్రభాతవార్త:** వెల్దుర్తి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో తెదేపా జెండా దిమ్మె నూతనంగా నిర్మించేందుకు అవసరమైన స్థలాన్ని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురువారం పరిశీలించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో, వార్డులో పార్టీ జెండా దిమ్మెలను నిర్మించాలని అధిష్టానం పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా ఈ నెల 29న వెల్దుర్తి మండల కేంద్రంలో జెండా దిమ్మెలు నిర్మాణానికి స్థానిక తెదేపా కేడర్ సన్నద్ధమవుతుంది. ఎమ్మెల్యే వెంట వెల్దుర్తి మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట సంజీవని : ఎమ్మెల్యే మాధవి

**గుంటూరు క్రైమ్, మార్చి 27, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.42,12,977లు అందజేసిన ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల పక్షపాతి అని, పేదలకు



గళ్ళా మాధవి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట సంజీవని అని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు. పశ్చిమ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి సిఫార్సుతో వివిధ అనారోగ్య కారణాలతో చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పెద్దమొత్తంలో మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే మాధవి లబ్దిదారులకు ఆపన్నహస్తం అందించడంలో ఎప్పుడూ ముందుంటాడని, పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లక్షలాది రూపాయాలు అందించి ఇంటి పెద్దకొడుకుగా చరిత్రలో నిలిచిపోతారని ఎమ్మెల్యేమ కొనియాడారు. అడిగిన వెంటనే అతి తక్కువ సమయంలో తమను పెద్ద మనస్సుతో ఆదుకున్న ఎమ్మెల్యే గళ్ళా మాధవికి లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

# మరణించిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు పోలీసుశాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది : ఎస్పీ సతీష్ కుమార్

**గుంటూరుతూర్పు, మార్చి27, ప్రభాతవార్త:** మరణించిన పోలీస్ సిబ్బంది కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని. మరణించిన షేక్.ఇమ్రాన్ వలి సతీమణి షేక్. మైమూన కి రూ.1,00,000/ ఎస్పీ ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ



గుంటూరు ఎస్పీ సతీష్ కుమార్ అన్నారు. గురువారం గుంటూరు పోలీస్ విభాగం తరఫున "పోలీస్ శాఖ చేయూత పథకం" కింద అనారోగ్య కారణాల వలన మరణించిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ పి. చంద్రశేఖరరావు సతీమణి పి.జ్యోతి కి రూ.1,00,000/ ల చెక్కును, అదే విధంగా రోడ్డు ప్రమాదంలో మాట్లాడుతూ కుటుంబ పెద్దను కోల్పోయిన వారి కుటుంబ సభ్యుల బాగోగులను అడిగి తెలుసుకుని, వారికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆర్ ఐ శివరామకృష్ణ , పోలీస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మహిళా సాంబశివరావు , సెక్రటరీ లక్ష్మణ్, ట్రెజరర్ హుస్సేన్ పాల్గొన్నారు.

# నారా లోకేష్‌ను కలిసిన కొమ్మాలపాటి

**నరసరావుపేట, మార్చి 27 ప్రభాతవార్త :** రాష్ట్ర మానవవనరుల అభివృద్ధిశాఖ ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖామంత్రి నారా లోకేష్‌ను గురువారం పల్నాడు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ ఉండవల్లిలో మంత్రి లోకేష్‌ను కలవడం జరిగిందన్నారు. పల్నాడు జిల్లాలో ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిస్థితులను ఆయన దృష్టికి తీసుకెళ్ళామన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అన్నివర్గాల ప్రజలు పూర్తి స్థాయిలో సంతృప్తిగా ఉన్నారని తెలియజేశారు. దీంతో పాటు ఎంపిపి, వైస్ ఎంపిపి, ఉప సర్పంచ్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించారని కొమ్మాలపాటి శ్రీధర్ వివరించారు. పార్టీ నాయకత్వం పల్నాడు జిల్లాలో చేస్తున్న కృషిని మంత్రి నారా లోకేష్ అభినందించారు.




## బాపట్ల పురపాలక సంఘం

### స్వల్ప వ్యవధి ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.269/2025/ఇ1 తేది: 27-03-2025

బాపట్ల పురపాలక సంఘమునకు సంబంధించిన అభివృద్ధి పనులను చేయుటకు గాను ఇ- ప్రొక్యూర్‌మెంట్ టెండరు విధానము ద్వారా అర్హతగల రిజిష్టరు కాంట్రాక్టరు దారుల నుండి టెండర్లు కోరబడుచున్నవి. ఇతర వివరములకు www.tender.eprocurement.gov.in (procurement place) వద్ద చూడగలరు. మరియు ఇతర వివరముల కొరకు కార్యాలయము పనిచేయు వేళలలో సంబంధిత విభాగము నందు అడిగి తెలుసుకొనగలరు..

| | |
|---|---|
| పనుల సంఖ్య : 15, | అంచనా విలువ : రూ॥ 62,01,951/- |

1.టెండరు బిడ్ లు ప్రారంభ తేది. 27-03-2025 మధ్యాహ్నం 2.00 గం॥లకు

2.టెండరు బిడ్‌లు వేయుటకు ఆఖరు తేది : 01.04.2025 సాయంత్రం 4.00 గం॥లకు

3. టెండరు బిడ్‌లు స్వీకరించు చివరి తేది :01.04.2025 సాయంత్రం 5.00 గం॥లకు

కమీషనర్ - బాపట్ల పురపాలకసంఘం



## నిర్యాణము



జననం 15-06-1948

మరణం 13-03-2025

## కీ॥శే॥ డా॥ అరుణాచలం మాణిక్యవేల్ (అన్నాజి) గారు

### ప్రముఖ పారిశ్రామికవేత్త

మా తండ్రిగారైన కీ॥శే॥ డా॥ అరుణాచలం మాణిక్యవేల్ (అన్నాజీ) గారు
ఛైర్మన్ కమ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్,
భారతి కన్స్యూమర్ కేర్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్

ది. 13-03-2025 గురువారం నాడు "స్వర్గస్థులైనారు" కావున

ది. 28-03-2025 శుక్రవారం, గుంటూరు, గోరంట్ల, మహాత్మాగాంధీ ఇన్నర్ రింగ్‌రోడ్డు, 2వ ఫేస్ లోని 'శ్రీ కన్వెన్షన్' నందు "పెద్దకర్మ" కార్యక్రమం జరుగును. కావున తెలియపరచడమైనది.

విందు : మధ్యాహ్నం గం. 12-00 లకు

ఇట్లు, కుమారుడు
పర్విన్‌రాజ్ మాణిక్యవేల్ మరియు కుటుంబ సభ్యులు.

MOHANA ADS

# ఇళ్ల నిర్మాణంపై దృష్టి పెట్టండి : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మార్చి27, ప్రభాతవార్త:** నియోజకవర్గ పరిధిలో అసంపూర్తి ఇళ్ల నిర్మాణంపై దృష్టి పెట్టాలని, వారికి ప్రభుత్వ సాయం వివరించి ఇళ్లు పూర్తయ్యేలా చర్యలు



చేపట్టాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ప్రత్తిపాటి ఆదేశించారు. గురువారం తన నివాసంలో గృహనిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ 2014-19,2019-24 సంవత్సరాల మధ్య గృహ నిర్మాణ పథకంలో మంజూరైన ఇళ్లు, అసంపూర్తిగా నిలిచిపోయిన, పూర్తయిన ఇళ్ల వివరాలు లబ్దిదారుల సమాచారంపై ప్రత్తిపాటి అధికారులను ఆరా తీసారు. 2014-19 మధ్య వివిధ దశలలో 1820 ఇళ్లు నిర్మాణం నిలిచిపోయాయని, 2019-24 మధ్య దాదాపు 2652 ఇళ్లు నిలిచిపోయాయని అధికారులు ప్రత్తిపాటికి వివరించారు. తక్షణమే వాటి పునర్నిర్మాణంపై దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే లబ్ది దారులతో మాట్లాడి ప్రభుత్వం అందించే చేయూత గురించి తెలియచేసి, ఇళ్లు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. 2014-19 మధ్య ఆగిపోయిన ఇళ్లకు రూ 1,61,000, 2019-24 మధ్య నిలిచిపోయిన ఇళ్లకు రూ1,80,000 ఇవ్వడానికి కూటమి ప్రభుత్వం సిద్దమైన విషయం లబ్దిదారులకు తెలియ చేయాలని అన్నారు. అందులో అదనంగా బిసి,ఎస్సి లబ్దిదారులకు మరో రూ50,000, ఎస్టీలకు రూ70,000 ఇవ్వనున్న విషయం కూడా వారికి తెలియచేయాలని ప్రత్తిపాటి వివరించారు. ప్రభుత్వ సాయం అందుతుందనే నమ్మకం కలిగితే లబ్దిదారులు ఇంటి నిర్మాణంపై దృష్టి పెడతారని ప్రత్తిపాటి తెలిపారు. అదేవిధంగా పియంఎవై తొలి దశ ఇళ్ల నిర్మాణ సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. రెండో దశ లబ్దిదారుల ఎంపిక కూడా పారదర్శకంగా జరగాలని, అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఇళ్లు మంజూరు చేయాలని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ఇళ్ల నిర్మాణ ప్రక్రియను సులభతరం చేసే దిశగా ప్రభుత్వం అనేక నిర్ణయాలు తీసుకుంటుందని, పట్టణ ప్రాంతాలలో 100 గజాలలోపు నిర్మాణాలకు ప్లాన్ అప్రూవల్ నుంచి మినహాయింపు ఇచ్చిందన్నారు. అందరికి ఇళ్లు పథకంలో బాగంగా చంద్రబాబు ప్రభుత్వం గ్రామాలలోని పేదలకు 3 సెంట్లు, పట్టణ ప్రాంతాలలో పేదలకు రెండు సెంట్లు స్థలం ఇవ్వాలని నిర్ణయించిందని అన్నారు. దీనిపై అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించాలని ప్రత్తిపాటి అధికారులకు తెలియచేశారు. దారిద్ర్య రేఖకు దిగువనుండే పేద కుటుంబాలకు ఉచితంగానే ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధమైందని, అవసరమైతే భవిష్యత్‌లో ఇంటి నిర్మాణం కూడా చేసి ఇస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో గృహనిర్మాణ శాఖ పిడి ఎస్ వేణుగోపాల్, ఈఈ బి శివలింగం, మూడు మండలాలు, పట్టణానికి చెందిన ఎఈలు, టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మదన్‌మోహన్, షేక్ ఖాదర్‌భాషా, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి తోట రాజారమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేట అభివృద్ధికి కృషి

## ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

**నరసరావుపేట, మార్చి 27 ప్రభాతవార్త :** నరసరావుపేట మండల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. గురువారం మండల పరిషత్ ఉపాధ్యక్ష పదవికి వివిధ గ్రామాలలో జరిగిన ఉప సర్పంచ్ పదవి ఎన్నికలను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఎంపిటిసిలు స్వచ్ఛంధంగా తమ ఓటు హక్కును వినియోగించుకోకుండా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అడ్డుకుందని ఆరోపించారు. ఎంపిటిసిలను పోలింగ్‌కు రాకుండా దాచి పెట్టడం శోచనీయమన్నారు. ఎన్నికల్లో



ప్రజలు బుద్ధి చెప్పినా వారి తీరు మారలేదన్నారు. గతంలో ఎంపిటిసి ఎన్నికల సందర్భంగా అక్రమాలు, దౌర్జన్యాలు చేశారని విమర్శించారు. ప్రస్తుతం వైఎస్సాంసీపీలో ఉన్న ఎంపిటిసిలు అందరూ కూటమి ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి చూసి స్వచ్ఛంధంగా ఓటు వేసేందుకు వస్తుంటే వారిని వైఎస్సార్‌సీపీ వారు అడ్డుకోవడం జరిగిందన్నారు. తక్షణమే మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డిని అరెస్ట్ చేయాలన్నారు. జిల్లా అధికారులు స్పందించాలని విజ్ఞప్తి చేశారు. నరసరావుపేట ఎమ్మెల్యేగా తాను అందరివాడినని, ప్రజల కోసమే తాను పని చేస్తున్నట్లు తెలిపారు. మాజీమంత్రి విడుదల రజినిపై ప్రభుత్వం తీసుకున్న చర్యలు నరసరావుపేటలోనూ తీసుకుంటామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలిపారు.

# రంజాన్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

## -ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, మార్చి 27,ప్రభాతవార్త:** మత సామరస్యానికి ప్రతీక అయిన రంజాన్ పర్వదినాన్ని ముస్లీం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆకాంక్షించారు. స్థానిక



27వ వార్డుకు చెందిన మొహిద్దీన్ జ్యూయలర్స్ అధినేత షేక్ హుస్సేన్ పేద ముస్లీంలకు రంజాన్ తోఫా కిట్లను సమకూర్చారు. రంజాన్ తోఫా కిట్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే నరే ంద్రకుమార్ మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావం నుంచి ముస్లీంలకు ప్రత్యేక స్థానాన్ని కల్పిస్తుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాడు ప్రజలెవ్వరూ పర్వదినాల రోజు పస్తులుండకూడదని రంజాన్‌కు రంజాన్ తోఫా, సంక్రాంతికి సంక్రాంతి కానుక, క్రిస్మస్‌కు క్రిస్మస్ కానుకలను అందజేశారన్నారు. అయితే ఆ తర్వాత వచ్చిన గత వైకాపా ప్రభుత్వం వీటన్నింటిని గాలికొదిలేసిందన్నారు. నాడు టిడిపి ప్రవేశపెట్టిన పథకాలన్నీ అమలు అయ్యేందుకు మరికొంత సమయం పడుతుందన్నారు. సీఎం చంద్రబాబునాయుడిని ఆదర్శంగా తీసుకున్న హుస్సేన్ పేదలకు రంజాన్ తోఫా అందించడం అభినందనీయమన్నారు. ముస్లీంలందరూ ఆనందాలతో, భక్తివిశ్వాసాలతో రంజాన్ పర్వదినాన్ని జరుపుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ ఫిరోజ్‌ఖాన్, షేక్ బాబ్జి, షేక్ బాజిసాహెబ్, మాదల వెంకటేశ్వరరావు, యండి గౌస్, రహంతుల్లా, సిలార్‌బాషా, షేక్ బక్షి, టి.లక్ష్మీనారాయణచౌదరి, పిన్నమనేని కోటేశ్వరరావు, ఆరె వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ నమోదు కేంద్రాన్ని సద్వినియోగ పర్చుకోండి : ఎంపీడివో

**యడ్లపాడు, మార్చి 27, ప్రభాతవార్త :** యడ్లపాడు గ్రామ పంచాయితీ కార్యాలయంలో అధార్ నమోదు కేంద్రాన్ని ఎంపీడివో హేమలతాదేవి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అమె వివరిస్తూ ఏర్పాటుచేసిన అధార్ నమోదు కేంద్రంలో కొత్త అధార్ నమోదు, బయోమెట్రిక్, చిరునామా మార్పులు చేర్పులు తదితర సేవలు అందుబాటులో ఉన్నాయని, కావున మండల వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పర్చుకొని అధార్ సమస్యల పరిష్కారం చేసుకోవాలని, రేషన్ దారులకు మార్చి 31తో ఈకెవైసీ పూర్తికాకపోతే రేషన్ నిలుపుదల జరుగుతుందని, కావున అధార్ అనుసందానం కానివారి వివరాలు సంబంధింత రేషన్ డీలర్ల వద్ద ఉన్నాయని వారు వెంటనే తమ ఈకెవైసి తదితర సమస్యలను వెంటనే పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శశికళ తదితరులు పాల్గొన్నారు.



# క్రీడాకారునికి రూ. 10వేలు ఆర్థిక సాయం అందజేత

**వినుకొండ,మార్చి27,ప్రభాతవార్త:** స్థానిక గంగినేని ప్రభుత్వ డిగ్రీ కాలేజి విద్యార్థి బోధనం శ్రీను ఆచార్య నాగార్జున యూనివర్శిటి బేస్‌బాల్ జట్టుకు ఎంపికై ఆల్ ఇండియా గ్లోబల్ యూనివర్శిటి



పోటీలకు చండీగర్ పోటీలకు సెలక్ట్ కావడం జరిగింది. గ్లోబల్ స్టార్, మెగాపవర్‌స్టార్ సినీ హిరో కొణిదెల రామచరణ్ పుట్టిన రోజు వేడుకలు పురస్కరించుకొని నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగశ్రీను రాయల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా క్రీడల్లో రాణించిన విద్యార్థి బోధనం శ్రీనుకు రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో లెనిన్ మాస్టర్, జనసేన పార్టీ అధికార ప్రతినిధి పారెళ్ళ అభిమన్యు, నూజెండ్ల మండల ఉపాధ్యక్షులు పసుపులేటి రాజాబాబు కామిశెట్టి కిషోర్, తుమ్మ అనిల్‌కుమార్, లక్ష్మణరావు, బీజేపీ నాయకులు మహేష్, రమేష్, అడపాల చిరంజీవి, టి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కిమ్స్ శిఖర హాస్పటల్లో సంక్లిష్టమైన స్ట్రోక్ కేసుకు విజయవంతంగా చికిత్స

**గుంటూరు క్రైమ్,మార్చి 27,ప్రభాతవార్త :** కిమ్స్ శిఖర హాస్పటల్ అధునాతన న్యూరోవాస్కులర్ విభాగం మరోసారి సంక్లిష్టమైన స్ట్రోక్ కేసును విజయవంతంగా నిర్వహించారు. 76సంవత్సరాల వ్యక్తి స్ట్రోక్ కు చికిత్స తీసుకుంటున్నప్పటికీ కుడివైపు శరీరభాగం తరచూ బలహీనతకు గురికావడంతోపాటు ఇబ్బందులకు గురవుతుండడంతో కిమ్స్ శిఖర



హాస్పటల్ న్యూరాలజిస్ట్ డాక్టర్ ప్రదీప్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో పరీక్షలు నిర్వహించి మెదడుకు రక్తాన్ని సరఫరా చేసే కరోటిడ్ ధమనుల్లో కొవ్వు కొలెస్ట్రాల్,ఇతర పదార్థాలు పేరుకుపోవడం గుర్తించి,న్యూరో సర్జన్ డాక్టర్ లక్ష్మణరావు నేతృత్వంలో బ్రెయిన్ అంజియోగ్రామ్ నిర్వహించి మెదడులో రక్తనాళం కూడా బలహీన పడి ఉబ్బినట్లుగా బుడగల లాంటి పరిస్థితి ఉన్నట్లు గుర్తించారు.దీంతో రోగికి చికిత్స అందించడం క్లిష్టతరంగా మారింది.డ్యూయల్ ఆంటీ ప్లేట్లేట్ థెరఫి ఉపయోగించి రోగికి చికిత్స అందించాలని నిర ్ణయించారు.ఈ పద్ధతిలో ప్రమాదాలు మరియు ప్రయోజనాలు క్షుణ్ణంగా అంచనా వేసిన తర్వాత న్యూరో ఇంటర్వెన్షనల్ స్పెషలిస్ట్ డాక్టర్ వివేక్ ఏకకాలంలో కరోటేడ్ ఆర్ట్ స్టెంటింగ్ మరియు అన్యూరిజం కాయిలింగ్ విధానాన్ని నిర్వహించారు. ఇది రోగి పరిస్థితిని మెరుగుపరచడానికి ఎంతో ఉపయోగపడింది. ప్రక్రియ తర్వాత రోగి స్థిరంగా ఉండడంతో పాటు రోగిని ప్రభావితం చేసే ఫోకల్ వీక్నెస్ న్యూ ్యరోలాజికల్ సమస్యలు లేకపోవడాన్ని గుర్తించారు.కిమ్స్ శిఖర హాస్పటల్‌లో మల్టి స్పెషాలిటి విభాగాల పర్యవేక్షణలో నిపుణులైన డాక్టర్ల బృందం ఆధునిక సాంకేతిక వైద్య విధానాన్ని అందిపుచ్చుకొని కేసును విజయవంతంగా నిర ్వహించారని సిఓఓ సుధాకర్ జాదవ్ తెలిపారు.సమావేశంలో ఎమర్జెన్సీ మెడిసిన్ రాజశేఖర్ మాలెంపాటి తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాద సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**వినుకొండ,మార్చి27,ప్రభాతవార్త:** వినుకొండ న్యాయవాదుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



గురువారం జరిగింది. అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా మీసాల శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్‌గా పి.వి రమణారెడ్డి, సెక్రటరీగా పఠాన్ గౌస్‌మొహిద్దిం ఖాన్, జాయింట్ సెక్రటరీగా నీలం శేఖర్, ట్రెజరర్‌గా వరాగని శివశంకర్ బాబులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులతోపాటు పలువురు న్యాయవాదలు నూతన కార్యవర్గంకు అభినందనలు తెలియజేశారు.

# కార్పోరేషన్ ఋణమేళ ఎంపికల నిర్వహణ

**యడ్లపాడు, మార్చి 27, ప్రభాతవార్త :** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం కార్పొరేషన్ ఋణమేళ ఎంపికల నిర్వహణ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో హేమలతాదేవి వివరిస్తూ బిసి, కాపు, ఈబీసి కార్పొరేషన్ ఋణమేళకు అన్‌లైన్‌లో అప్లైచేసుకున్న లబ్దిదారులు మొత్తం 215మందికి గాను ఎంపికల కార్యక్రమానికి 95మంది మాత్రమే హాజరు కావటం జరిగిందన్నారు. హాజరైన అబ్దిదారులను ఎస్‌బిఐ, యూబిఐ, చైతన్యా గోదావరి బ్యాంకు అధికారులు విచ్చేసి ఎంపికలు ప్రక్రియ నిర్వహించటం జరిగిందాన్నరు. ఎంపికైన వారి వివరాలు త్వరలోనే విడుదల చేయటం జరుగుతుందని తెలిపారు.



# ఎన్ఆర్ఇజిఎస్ పథకం ద్వారా ఉపాధి కల్పించాలి

**నిజాంపట్నం, మార్చి 27, ప్రభాతవార్తః** ఎన్ఆర్ఇజిఎస్ పథకం ద్వారా మండలంలోని కూలీలకు ఎక్కువ పనిదినాలు పని కల్పించేలా



ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్ పనిచేయాలని ఎంపిడిఓ నాగలక్ష్మీ కోరారు. గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎన్ఆర్ఇజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాబ్ కార్డు కలిగిన కూలీలకు ప్రభుత్వ నిబంధలన ప్రకారం పని కల్పించాలన్నారు. మండలంలో గుర్తించిన పనులన్నింటినీ చేయించాలన్నారు. మండలంలో ఎన్నిపనులు గుర్ ్తించారు తదితర విషయాలను ఆమె ఫీల్డ్ అసిస్టెంట్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జి ఎపిఓ రవిచంద్ర, టిఎ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయస్థానం నిబంధనలకు లోబడి ఎన్నికలు జరగాలి

**గుంటూరు విద్య,మార్చి 27,ప్రభాతవార్త :** ఏఈఎల్‌సి పాలకవర్గ ఎన్నికలు కోర్టు అనుమతి లేకుండా నిర్వహించవద్దని ఈ మేరకు అడ్వకేట్ కమీషనర్ అన్నం శ్రీధర్ తగిన ఉత్తర్వులతో తెలియపరచిన ప్పటికీ పాలకవర్గం ఆ ఉత్తర్వులను ధిక్కరిస ూ ్త ఎన్నికల నిర్వహణ కార్యకలాపాలు చేస్తున్నట్లు ఏఈఎల్‌సి స్టీరింగ్ కమిటీ కన్వీనర్ రెవ.ఇసుకపాటి శ్యామ్‌కుమార్ ఆరోపించారు.ఇప్పటికే పలు ఏఈఎల్‌సీ చర్చిల్లో పాలకవర్గ ఎన్నికల అంశాలపై ప్రకటనలు చేస్తున్నట్లు తెలియ వచ్చిందని ఆయన విలేకరులతో ఆయా అంశాలపై మాట్లాడారు.అధ్యక్ష స్థానం పోటీపై శ్యామ్‌కుమార్ మాట్లాడుతూ పాలకవర్గ అధ్యక్ష స్థానానికి ఇరువురు వ్యక్తులు కొన్ని సంవత్సరాల నుంచి అధ్యక్షుడిని నేనంటే ఆయన కాదు నేనే అంటూ గతంలో ఇరువురు కోర్టును ఆశ్రయించారని ఆయన పేర్కొన్నారు.ఎవరికి ఎలాంటి ఆర్డర్ అధ్యక్ష హోదాతో కూడినది లేకపోవడంతో ఇంటర్ మేనెజ్మెంట్ ఆర్డర్ ఇస ూ ్త న్యాయస్థాని ఫ్రెడ్రిక్‌బాబు వర్గానికి అధికారులు ఇచ్చిందని ఇదే అంశంలో ఒక అడ్వకేట్ కమీషనర్ను న్యాయస్థానం నియమిస ూ ్త ఉత్తర్వులు జారీ చేసిందని శ్యామ్‌కుమార్ వెల్లడించారు.అడ్వకేట్ కమీషనర్ అనుమతి లేకుండా లావాదేవీలు జరపడానికి వీల్లేదని తెలుపుతూ న్యాయసా ్థనం 9 డైరెక్షన్లు ఇచ్చిందని శ్యామ్‌కుమార్ పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో అధ్యక్ష స్థానానికి పోటీ పడుతున్న ఇద్దరుకూడా కోర్టు తీర్పును ఉల్లంఘించారని భావించి నాకు నేనుగా కోర్టును ఆశ్రయించినట్లు శ్యామ్‌కుమార్ పేర్కొన్నారు.దొడ్డిదారిన ఎన్నికల నిర్వహణకు వెళితే న్యాయస్థానానికి మరోమారు వెళ్తామని స్టీరింగ్ కమిటీ కన్వీనర్ రెవ.ఇసుకపాటి శ్యామ్‌కుమార్ వెల్లడించారు.

# నూజెండ్ల ఎంపిడివో కార్యాలయంలో రుణమేళా

**నూజెండ్ల,మార్చి27,ప్రభాతవార్త:** మండలకేంద్రమైన నూజెండ్ల ఎంపిడివో కార్యాలయం నందు ఎంపిడివో పావులూరి ఉమాదేవి ఆధ్వర్యంలో బిసి,ఈబిసి,కమ్మ,



రెడ్డి,వైశ్య కార్పొరేషన్లకు సంబంధించి రుణమేళా కార్యక్రమం గురువారం నిర్వహించారు. 57 యూనిట్లకు 398 దరఖాస్తులు రావడం జరిగిందని వీటని పరిశీలించి రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.

# ఉజ్జీవ సభలో ప్రసంగించిన సమాజసేవకులు డాక్టర్ చుక్కా విన్సెంట్‌పాల్

**చిలకలూరిపేటరూరల్,మార్చి27,ప్రభాతవార్త:** మండలంలోని దండమూరి గ్రామంలోని ఆర్సియం చర్చి ప్రాంగణంలో గత మూడు రోజులుగా జరుగుతున్న ఉజ్జీవ సభలు గురువారంతో ముగిసాయి. గ్రామానికి చెందిన చప్పిడి బాలస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సభలో స్థానిక సమాజసేవకులు డాక్టర్ చుక్కా విన్సెంట్‌పాల్ పాల్గొని వాఖ్యోపదేశం చేశారు. ఈ కార్యక్రమాలలో గుంటూరు ఆర్సియం చర్చి ఫాదర్ పి మరియదాసు, ఫాదర్ కన్నా జోసెఫ్, బ్రదర్ పోతర్లంక నాగేశ్వరరావు, తండ్రి సన్నిధికి చెందిన సిస్టర్ జయమ్మ, యద్దనపూడి ప్రసాద్, ఫాస్టర్లు వి దేవరాజ్, బ్రదర్ ఇమ్మానియేల్, కొప్పుల బాబూరావులు పాల్గొని వ్యాక్యోపదేశాలు చేశారు.

# పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం వద్ద విద్యార్థులకు ఐస్‌క్రీంలు అందచేసిన సంఘ నాయకులు

**చిలకలూరిపేట,మార్చి27,ప్రభాతవార్త:** పట్టణ ఆర్యవైశ్య సంఘం, శ్రీ వాసవీసేవాసంఘ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఆర్‌వియస్ హైస్కూల్ వద్ద నిర్వహిస్తున్న ధర్మచలివేంద్రంలో గురువారం 10వ తరగతి పరీక్షలు రాస్తున్న 500మంది విద్యార్థులకు, పాదచారులకు ఐస్‌క్రీం పంపిణీ చేశారు. ఈ ఐస్‌క్రీంలను మద్దిరమేష్‌బాబు సతీమణి లక్ష్మీ త్రివేణి వారి సహకారంతో అందచేశారు. ఈ కార్యక్రమంలో వాసవీ సేవాసంఘ అధ్యక్షుడు కొత్త కోటేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి రాచుమల్లు సూర్యారావు, కొప్పురావూరి కుమార్, గ్రంధి సుబ్బారావు, పొట్టి శ్రీనివాసరావు, కె కృష్ణ ప్రసాద్, అర్వపల్లి సుబ్బారావు, చిలకల రామలింగేశ్వరరావు, లక్ష్మణ్, యశోదకృష్ణ, కొత్తూరి మహేష్, శ్రీనివాసరావు, బాలాజీ, అయ్యప్ప, కెవిఎస్ కృష్ణుడు, దివ్వెల సుబ్రహ్మణ్యం, ఊటుకూరి పవన్, పొట్టి సుబ్బారావులు పాల్గొన్నారు.



# మండలంలో తాగునీటి ఎద్దడిలేకుండా చర్యలు తీసుకోవాలి

**నిజాంపట్నం, మార్చి 27, ప్రభాతవార్తః** మండలంలో ప్రతి ఏటా కొద్దిరోజులు తాగునీటి ఎద్దడి ఉంటుందని, తాగునీటికి ప్రజలు



ఇబ్బంది పడకుండా జడ్పి నిధులతో తాగునీటి సరఫరా చేయాలని జడ్పిటిసి సభ్యుడు నర్రా సుబ్బయ్య కోరారు. గురువారం ఆయన జడ్పి ఛైర్మన్ హెన్రీ క్రిస్టినాను కలిసి వినతి పత్రం అందజేశారు. మండలంలోని ఆముదాలపల్లి, బావాజీపాలెం, నిజాంపట్నం, అడవులదీవి, కొత్తపాలెం, కూచినపూడి తదితర గ్రామాలలో తాగునీటి ఎద్దడి ఉంటుందని ఆయన తెలిపారు. జడ్పి నుంచి నిధులు విడుదల చేసి తాగునీటికి ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని ఆయన కోరారు.

# హిందూ ఫార్మసీ కళాశాల్లో ప్రాంగణం ఎంపికలు

**గుంటూరు కల్చరల్,మార్చి 27,ప్రభాతవార్త :** సా ్థనిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల్లో ఇండియన్ హెల్ ్త కేర్ బిపిఓ చెన్నై నిర్వహించిన ఫూల్ క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్-2కె25 ఇంటర్వ్యూలకు వివిధ కళాశాలల నుంచి 77మంది విద్యార్థులు హాజరైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలిపారు. ఇండియన్ హెల్త్‌కేర్ బిపిఓ,సీఈఓ జె.శ్రీధర్



విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి 66మందిని మెడికల్ కోడింగ్ ఎగ్జిక్యూటివ్,మెడికల్ బిల్లి ంగ్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు ఎంపికచేసినట్లు తెలిపారు.వారందరికి వారం రోజుల్లో జాబ్ ఆఫ్ పంపనున ్నట్లు సీఈవో తెలిపారు.కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు,కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదన రావు లు ఇండియన్ హెల్త్‌కేర్ బిపిఓ,సిఈఓ జె.శ్రీధర్‌ను అభినందించారు.కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి : జేపీవో శ్రీలక్ష్మి

**నూజెండ్ల,మార్చి27,ప్రభాతవార్త:** సీడాఫ్ సంస్థ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతీ, యువకులకు నైపుణ్య శిక్షణ ద్వారా కల్పిస్తున్న ఉద్యోగావకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జేపీవో శ్రీలక్ష్మి గురువారం పిలుపునిచ్చారు. ఆమె మాట్లాడుతూ 10 తరగతి, ఇంటర్, డిగ్రీ,



ఇంజనీరింగ్, ఐటిఐ, డిప్లొమా, పాలిటెక్నిక్, పీజీ విద్యార్హతలు కలిగి 18 నుంచి 35 ఏళ్ళ మధ్య వయసున్న అభ్యర్థులు ప్రభుత్వం రూపొందించిన లింక్, క్యూఆర్ కోడ్ ద్వారా వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు సెల్: 7288059665 సంప్రదించాలని కోరారు. ఈ మేరకు నిర్వహించిన క్యూఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎంపిపి మేడం జయరామిరెడ్డితోపాటు తదితర నాయకులు పాల్గొన్నారు.

# మండల ఉపాధ్యక్ష పదవి ఎన్నిక వాయిదా

**నరసరావుపేట, మార్చి 27 ప్రభాతవార్త :** నరసరావుపేట నియోజకవర్గ పరిధిలోని మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికలు వాయిదా పడ్డాయి. మొత్తం 17 ఎంపిటిసిలకు



ఒకరు కనుమూయడంతో 16 ఎంపిటిసిలు ఉన్నారు. 16 మంది వైకాపా నుండి ఎంపికయ్యారు. వారిలో ఒకరు తెలుగుదేశంపార్టీలోకి మారారు. కాగా ఎన్నికకు ఐదుగురు సభ్యులు మాత్రమే హాజరయ్యారు. దీంతో ఎన్నికల అధికారి మురళీ నియమావళి ప్రకారం వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. శుక్రవారం తిరిగి ఎన్నికలు నిర్వహిస్తామని, ఎంపిటిసి సభ్యులందరూ హాజరు కావాలని ఎన్నికల అధికారి మురళీ కోరారు. పోలింగ్ ప్రక్రియను, ఏర్పాట్లను డిఎస్పీ కె.నాగేశ్వరరావు, ఎంపిడిఓ టి.వి.కృష్ణకుమారి పర్యవేక్షించారు. కాగా మండలంలోని అల్లూరివారి పాలెం గ్రామంలో యక్కంటి విజయలక్ష్మి, ఉప్పలపాడు గ్రామంలో వి.వెంకాయమ్మ, కాకాని గ్రామంలో ఏ.వీరవసంతరాయ ఉప సర్పంచ్‌లుగా ఎంపికయ్యారు. రొంపిచర్ల మండలంలోని వడ్లమూడివారిపాలెం గ్రామంలో వడ్లమూడి రాంబాబు, అన్నవరప్పాడు గ్రామంలో గోపు వెంకటరెడ్డి, అచ్చమ్మపాలెంలో గాడిపర్తి సత్యనారాయణ ఉప సర్పంచ్‌లుగా ఎంపికైనట్లు అధికారులు ప్రకటించారు. ఆ మండలంలోని తురుమెళ్ళ గ్రామంలో ఎన్నికను వాయిదా వేసినట్లు అధికారులు తెలిపారు.

# ప్రజల కోసం చలివేంద్రం ప్రారంభం

**నిజాంపట్నం, మార్చి 27, ప్రభాతవార్తః** వేసవిలో ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకుండా ఉండేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయటం అభినందనీయమని కె కోటేశ్వరరావు మాస్టారు అన్నారు. గురువారం మండలంలోని కూచినపూడిలో మెగాపవర్‌గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా తోట వెంకటరామారావు ఆధ్వర



్యంలో కేక్ కట్ చేసి చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నల్లపాటి రాజశేఖర్, కొలసాని సంజీవ, గాదె శ్రీనివాసరావు, ఇమ్మడి హరినాథ్, చింతల శ్రీనివాసరావు, చెన్నంశెట్టి చంద్రయ్య, అన్నపరెడ్డి వెంకటేశ్వరరావు, పడమటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్వోలు, సర్వేయర్లతో తహశీల్దార్ సమీక్ష, సమావేశం

**వినుకొండ,మార్చి27,ప్రభాతవార్త:** స్థానిక తహశీల్దార్ కార్యాలయం నందు తహశీల్దార్ సురేష్ ఆధ్వర్యంలో



వీఆర్వోలు, సర్వేయర్లుతో సమీక్ష, సమావేశం గురువారం నిర్వహించారు. పీ-4 సర్వే, వర్క్‌ఫ్రమ్‌హోమ్ సర్వే, ప్రజలకు నిత్యవసర సరుకుల పంపిణీ, రీసర్వే తదితర అంశాలపై చర్చించడం జరిగింది.

# ఇస్సపాలెం అమ్మవారి ఆలయంలో హుండీ లెక్కింపులు

**నరసరావుపేట, మార్చి 27 ప్రభాతవార్త :** మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో హుండీ లెక్కింపుల కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఆలయ ఈవో నలబోతు మాధవిదేవి వివరాలను తెలియజేశారు. సాధారణ హుండీల ద్వారా రూ.8,26,829 లు రావడం జరిగిందన్నారు. అన్నదాన హుండీ ద్వారా రూ.95,884లు రావడం జరిగిందన్నారు. మొత్తంగా వెరశి రూ.9,22,713 లు అమ్మవారికి కానుకలను భక్తులు సమర్పించారని తెలియజేశారు. సేవా బృందం సభ్యులు, పర్యవేక్షకులు బండి శ్రీనివాసులు, అర్చకులు, సిబ్బంది హుండీ లెక్కింపులలో పాల్గొన్నారు.



# 30న శంకరమఠంలో పంచాంగ శ్రవణం

**పొన్నూరు, మార్చి 27,ప్రభాతవార్త:** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 30వ తేదీన సాయంత్రం 6.30గంటలకు విశ్వావసు నామ పంచాంగ శ్రవణ కార్యక్రమం జరుగుతుందని బ్రాహ్మణ మహాసభ పూర్వాధ్యక్షుడు పులిపాక వెంకట సత్యసాయి వరప్రసాద్ తెలిపారు. ఉగాది పండుగను పురస్కరించుకొని శంకరమఠం ఆవరణలో కొలువైవున్న శ్రీశ్రీశ్రీ చంద్రమౌళీశ్వరస్వామి వారికి, వేదమాత గాయత్రీదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బ్రాహ్మణ మహాసభ అధ్యక్షుడు గణవరపు రామశాస్త్రి చేత పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా తెలుగు సంవత్సర కాలమానిని ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి బ్రాహ్మణ మహాసభ సభ్యులందరూ హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించి, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని పివిఎస్ఎస్వి ప్రసాద్ కోరారు.

# పేటేరు ఉపసర్పంచిగా శ్రీదేవి

**రేపల్లె(నిజాంపట్నం) , మార్చి 27, ప్రభాతవార్తః** మండలంలోని పేటేరు ఉపసర్పంచ ్గా కె.శ్రీదేవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం పేటేరు పంచాయితీ కార్యాలయంలో ఉపసర్పంచ్ ఎన్నికను ఎన్నికల అధికారి వివిడివి ప్రసాద్‌బాబు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు నిబంధనల ప్రకారం ఉపసర్పంచ్ ఎన్నికను నిర్వహించామన్నారు. ఎన్నిక ప్రశాంతవాతావరణంలో జరిగిందన్నారు. ఉపసర్పంచ్‌గా ఎన్నికైన శ్రీదేవికి ఎన్నికైనట్లు ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సభ్యులు పాల్గొన్నారు.



# పోలీసుల దౌర్జన్యాలు, రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఎన్నికలు బాయ్‌కాట్ : మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి

**నరసరావుపేట, మార్చి 27 ప్రభాతవార్త :** సాక్ష్యాత్తు పోలీసులే దౌర్జన్యం చేసి వైఎస్సార్‌సీపీ ఎంపిటిసిలు, ఎంపిపి భర్త మూరబోయిన శ్రీనివాసరావును, మాజీ ఎంపిపి తన్నీరు



శ్రీనివాసరావులను కిడ్నాప్ చేయడం, అక్రమ కేసులు పెట్టడం దారుణమని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో గోపిరెడ్డి మాట్లాడుతూ సాక్ష్యాత్తు కలెక్టర్, ఎస్పీ కూతవేటు దూరంలో ఉన్నా ఎన్నికలు ఇటువంటి దౌర్జన్యకర పరిస్థితులలో ఉండటం బాధాకరమన్నారు. రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అధికారపార్టీ, పోలీసులు అమలు చేస్తున్నారని విమర్శించారు. పాలపాడు ఎంపిటిసి మెట్టు రామిరెడ్డిని వెంటనే పోలీసులు విడుదల చేయాలన్నారు. 16 మంది వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఎంపిటిసిలు ఉంటే ఎలా టిడిపి గెలుస్తుందన్నారు. తమ పార్టీ ఎంపిటిసిలకు ఫోన్‌లో బెదిరింపులు, వారి కుటుంబసభ్యులపై తీవ్ర ఒత్తిడి, బ్లాక్‌మెయిలింగ్‌కు అధికారపార్టీ నాయకులు, పోలీసులు చేయడం, అర్ధరాత్రి సమయంలో ఇళ్ళకు వెళ్ళి జీపుల్లో ఎక్కించుకొని వెళ్ళడం అన్యాయమన్నారు. తమ హాస్పటల్ ముందు పేషెంట్లు రాకుండా సి.ఐ. కారు అడ్డం పెట్టారని, కారు తీయాలని కోరితే రక్షణ కోసం పెట్టామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. తమ ఎంపిటిసిలు ఇన్ని ఒత్తిళ్ళు, ఇబ్బందులు ఉన్నా ధైర్యంగా నిలబడ్డారని అభినందించారు. ఇవన్నీ గుర్తు పెట్టుకుంటామని, ఎవరిని వదిలిపెట్టే పరిస్థితి ఉండదని మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు.

# పవన్‌కళ్యాణ్‌ను విమర్శించడం సరికాదు : జనసేన

**నరసరావుపేట టౌన్, మార్చి 27 ప్రభాతవార్త :** ఏపి డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌ను విమర్శించే అర్హత వైకాపాకు లేదని జనసేన పార్టీ నాయకులు అద్దేపల్లి ఆనంద్, గుప్తా శ్రీకాంత్, ఆర్కే యాదవ్, కృష్ణంశెట్టి గోవిందు, మిరియాల వెంకటసుబ్బమ్మ అన్నారు. గురువారం స్థానిక కార్యాలయంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో హిందూ దేవాలయాలపై దాడులు జరిగాయన్నారు. విగ్రహాలను ధ్వంసం చేశారని, రధాలను తగులపెట్టారని, అమ్మవారి వెండి సింహాలు దొంగిలించారని, లడ్డూ ప్రసాదాలు కల్తీ జరిగాయన్నారు. కాశినాయన క్షేత్రం ఆశ్రమం అటవీ భూములను ఆక్రమించి నిర్మించారని తెలిపారు. 2019లో నోటీసులను కేంద్రం జారీ చేసిందన్నారు. ఆశ్రమ విస్తరణ కోసం ఆక్రమణలు చేయడం సరికాదన్నారు. నేషనల్ టైగర్ జోన్‌లోకి రావడం వలన ఆశ్రమాన్ని తొలగించాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారని జనసేన నాయకులు వివరించారు.

# సూర్యలంక సముద్రతీర అభివృద్ధికి రూ.97 కోట్ల నిధులు మంజూరు : ఎమ్మెల్యే నరేంద్ర వర్మ


**బాపట్ల, మార్చి27, ప్రభాతవార్త:** బాపట్ల సూర్యలంక సముద్ర తీర అభివృద్ధికి శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు చేసిన కృషి ఫలించింది. శాసనసభ్యుడుగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి అసెంబ్లీలో 9 నిమిషాలు మాట్లాడి సూర్యలంక పై సానుకూల స్పందన వచ్చే విధంగా ప్రభుత్వాన్ని మెప్పించి, ఒప్పించి సఫలీకృతులయ్యారు. తొలి సమావేశంలోనే సూర్యలంక సముద్ర తీరాని కి రూ.97 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యేలా చేసి తొలి ప్రయత్నం లోనే తన సంకల్పాన్ని సాధించుకోగలిగారు. ఈ సందర్భంగా గురువారం శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూసూర్యలంకకు నిధులు మంజూరు చేయటం తనకెంతో సంతోషం కలిగించిందని నరేంద్ర వర్మ అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బాపట్ల నియోజకవర్గ ప్రజల తరఫున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



రెండు తెలుగు రాష్ట్రాల పర్యాటకులను పలకరిస్తూ అద్భుత సుందర మణి హారంగా విరాజిల్లు తున్న సూర్యలంక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందనటానికి ఇదొక్కటే బలమైన ఉదాహరణ అని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ అన్నారు. చీరాల ఓడరేవు నుండి బాపట్ల సూర్యలంక తీరాన్ని కలుపుతూ రహదారి ఆవశ్యకతను తెలియజేస్తూ తాను చేసిన ప్రతి పాదనకు ప్రభుత్వం నుండి సానుకూల స్పందన వస్తుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. 97 కోట్ల రూపాయల నిధుల మంజూరు తో బాపట్ల సూర్యలంక అభివృద్ధికి తొలి అడుగు పడిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అనేక పర్యాటక ప్రదేశాలకు మించి బాపట్ల సూర్యలంక సముద్ర తీరంలో పుష్కలమైన వనరులు ఉన్నాయని తెలిపారు. పర్యాటకులకు అందమైన అనుభూతిని కలిగించే ఒక రమణీయ పర్యాటక కేంద్రంగా సూర్య లంకకు ఉన్న ప్రాధాన్యతను గుర్తించిన ప్రభుత్వం తాను చేసిన ప్రతిపాదనపై వెంటనే స్పందించి నిధులు మంజూరు చేస్తూ ప్రకటన చేయటం తన తొలి సంకల్పానికి లభించిన ఒక గొప్ప సంకేతంగా భావిస్తున్నానని నరేంద్ర వర్మ చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రి షెకావత్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ కృతజ్ఞతలు తెలిపారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

**రేపల్లె(నిజాంపట్నం), మార్చి 27, ప్రభాతవార్త:** పేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ ఒక వరమని మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. గురువారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతున్న కొందరికి చికిత్స నిమిత్తం సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. నగరం మండలం అద్దంకివారిపాలెంకు చెందిన మోర్ల వీరాంజనేయులు కుటుంబానికి రూ.2.06లక్షలు, పెదమట్లపూడికి చెందిన వక్కలగడ్డ వెంకటరాజారావుకు రూ.33,819లు, కూచినపూడికి చెందిన పులిగడ్డ నరసమ్మకు రూ.62వేల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణాపశ్చిమ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పంతాని మురళీధరరావు, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు కొలసాని రాము తదితరులు పాల్గొన్నారు.



# చుట్టగుంట అన్న క్యాంటీన్‌ను పరిశీలించి నగర కమిషనరు

**గుంటూరు కార్పొరేషన్, మార్చి27, ప్రభాతవార్త:** అన్నక్యాంటీన్లలో టిఫిన్, మధ్యాహ్నం, భోజనాన్ని ప్రభుత్వ నిర్దేశిత సమయంలో అందుబాటులో ఉండేలా చూడాలని, శుక్రవారం నుండే మార్చిన సమయాన్ని పాటించాలని నగర



కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ అధికారులను, అక్షయపాత్ర సిబ్బందిని ఆదేశించారు. గురువారం చుట్టగుంట సెంటర్ లోని అన్న క్యాంటీన్ ని పరిశీలించి అన్న క్యాంటీన్లలో ఆహార సమయాలపై ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులపై సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్లలో ఉదయం టిఫిన్ 7 నుండి 9 గంటల వరకు, మధ్యాహ్నం భోజనం 12 నుండి 2:30 గంటల వరకు, రాత్రి డిన్నర్ ని 7 గంటల నుండి 8:30 గంటల వరకు అందించాలన్నారు. అలాగే పేద ప్రజలు పరిశుభ్రమైన వాతావరణంలో ఆహారం అందించడానికి ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఆయా క్యాంటీన్ల వద్ద లైట్లు, త్రాగు నీటి ఏర్పాట్లు, మొక్కలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏమైనా మరమత్తులు ఉంటే ఎప్పటికప్పుడు చేయాలని, క్యాంటీన్ల పరిశీలనకు నోడల్ అధికారులను కూడా నియమించామని తెలిపారు. అక్షయ పాత్ర సిబ్బంది కూడా క్యాంటీన్ పరిశుభ్రతలో బాధ్యతగా ఉండాలన్నారు.

# నగర పాలక సంస్థ కార్మికులు, ఉద్యోగులు సమస్యల పరిష్కారం కొరకు వర్కర్స్ గ్రీవెన్స్

**గుంటూరు కార్పొరేషన్, మార్చి27, ప్రభాతవార్త:** నగర పాలక సంస్థలో పని చేసే కార్మికులు మరియు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రతి నెల ప్రత్యేకంగా గ్రీవెన్స్ నిర్వహిస్తున్నామని, కార్మికులు మరియు ఉద్యోగులు తమ సమస్యలపై నేరుగా తమకు అర్జీలు, ఫిర్యాదులు అందించవచ్చని నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. గురువారం నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశాల మేరకు నగర పాలక సంస్థ కార్మికులు, ఉద్యోగులు సమస్యల పరిష్కారం కొరకు వర్కర్స్ గ్రీవెన్స్ ని కమిషనర్ ఛాంబర్ లో అదనపు కమిషనర్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్



మాట్లాడుతూ విభాగాల వారీగా కార్మికులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారంకు ప్రతి నెల వర్కర్స్ గ్రీవెన్స్ నిర్వహిస్తామని, గ్రీవెన్స్ లో అందే అర్జీలను, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని విభాగాదిపతులకు స్పష్టం చేశారు. కార్మికులు కూడా తమకు అందే జీతాలు, ఇతర అలవెన్స్ ల సమస్యలపై గ్రీవెన్స్ లో నేరుగా తమ దృష్టికి తేవాలన్నారు. అలాగే ప్రతి కార్మికుడు ఉద్యోగి పరిపాలన సౌలభ్యం దృష్ట్యా కేటాయించిన విధులకు తప్పనిఅరిగా హాజరు కావాలని కానివారిపై చర్యలు తీసుకుంటామన్నారు. మెరుగైన పారిశుధ్య నిర్వహణకై వార్డుల వారీగా ఈ ఆటోలను డ్రైవ్ చేయడానికి కేటాయించబడిన ఇంజనీరింగ్ విభాగ కార్మికులు వెంటనే విధుల్లో చేరాలన్నారు. కార్యక్రమంలో సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, యం.హే.ఓ డాక్టర్ రవిబాబు, మేనేజర్ బాలాజీ బాషా, విభాగ సూపరిండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# కోనంకి ఉప సర్పంచిగా సాంబయ్య

**పిడుగురాళ్ల, మార్చి 27 ప్రభాతవార్త:** కోనంకి గ్రామ పంచాయతీకి గురువారం జరిగిన ఉప సర్పంచ్ ఎన్నికలో 9వ వార్డు మెంబరు ఇద్ది సాంబయ్య ఉప సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై సాంబయ్య పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో టీడీపీలో చేరారు.



సాంబయ్యతోపాటు కోనంకి గ్రామ పంచాయతీ 4వ వార్డు మెంబరు బాణావతి దుర్గానాయక్, 10వ వార్డు సభ్యురాలు ఎల్ రాణి, 12వ వార్డు సభ్యురాలు పులిచర్ల ఆదిలక్ష్మి, 26 కుటుంబాలకు చెందిన వారు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. గ్రామ సర్పంచ్ ఇర్ల తిరుపతయ్య, 2వ వార్డు సభ్యురాలు ఓర్సు రమణ ఉప సర్పంచ్ ఎన్నికకు సహకరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గండికోట వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి తురకా వీరస్వామి, జీడీసీసీ బ్యాంకు మాజీ డైరెక్టర్ వడవల్లి సర్వేశ్వరరావు, మాజీ ఎంపీపీ యడ్లపల్లి నారాయణ, కోనంకి గ్రామ నేతలు నందిపాటి శ్రీనివాసరెడ్డి, దగ్గుల వెంకటేశ్వరరెడ్డి, గ్రామ అధ్యక్షుడు నందిపాటి శ్రీనివాసరెడ్డి, బీజేపీ అధ్యక్షుడు నందిపాటి పతంజరెడ్డి, జనసేన నేతలు బలుసుపాటి శ్రీనివాసరావు, క్లస్టర్ ఇన్‌చార్జిలు కోరముట్ల ఆంజనేయులు, యడ్లపల్లి శివన్నారాయణ, తురకా సురేష్, కందులూరి కొండ, ఉప్పు బాలరాజు, బాణావతి వెంకటేశ్వర్లు నాయక్, గుజ్జుల ఎర్రయ్య, ఎల్ కోటేశ్వరరావు, పులిచర్ల కృష్ణారావు, పెద గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# కారంపూడి ఉపాధ్యక్షుని ఎన్నిక వాయిదా

**కారంపూడి, మార్చి 27 ప్రభాతవార్త:** కారంపూడి మండల పరిషత్ ఉపాధ్యక్షుని ఎన్నిక వాయిదా పడినట్లు ఎన్నికల అధికారి డ్వామా పీడీ సిద్ధలింగమూర్తి గురువారం తెలిపారు. వేమవరపల్లి ఎంపీటీసీ సభ్యురాలు కోక అక్కమ్మ ఉపాధ్యక్షురాలిగా ఎన్నికైన తర్వాత మృతి చెందడంతో ఎన్నిక అనివార్యమైంది.



ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ నెల 27న ఉపాధ్యక్షుని ఎన్నిక భర్తీ చేయాలని నిర్ణయించింది. మండలంలో 14 మంది ఎంపీటీసీ సభ్యులు ఉన్నారు. క్యాంపులో ఉన్న వైకాపా ఎంపీటీసీలు గురువారం జరగనున్న ఉపాధ్యక్షుని ఎన్నికకు గైర్హాజరయ్యారు. ఉపాధ్యక్షుని ఎన్నికకు ఎంపీటీసీ సభ్యులు హాజరు కాకపోవడంతో రేపటికి వాయిదా వేస్తున్నట్లు ఎన్నికల అధికారి సిద్ధలింగమూర్తి తెలిపారు. ఉపాధ్యక్షుని ఎన్నికకు వైకాపా కైవసం చేసుకునేందుకు ఇటీవల సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. మిరియాల ఎంపీటీసీ సభ్యురాలు కొమ్మిరెడ్డి విజయలక్ష్మిని వైకాపా అభ్యర్థిగా ప్రతిపాదించుకుని క్యాంపు రాజకీయాలకు తరలివెళ్లారు. హైకోర్టు ఆదేశాల మేరకు పోలీసు శాఖ రక్షణ కల్పిస్తామని చెప్పినా ఉపాధ్యక్షుని ఎన్నికకు హాజరు కాలేదు. వైకాపాకు చెందిన కొందరు ఎంపీటీసీ సభ్యులు కూటమి నేతలతో మంతనాలు జరిపినట్లు సమాచారం. పేటసన్నెగండ్ల ఎంపీటీసీ సభ్యురాలు గాడిపర్తి రమాదేవి పూర్వపు సార్వత్రిక ఎన్నికల సమయంలోనే తెదేపా లోకి వెళ్లారు. ఒప్పిచర్ల ఎంపీటీసీ సభ్యులు పిన్నెల్లి అనంతరం ఎంపీటీసీ సభ్యులు శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి సమక్షంలో తెదేపాలో చేరారు. వైకాపా ఎంపీటీసీలు స్వార్థ ప్రయోజనాలకు కూటమి నేతలతో కలిసినట్లు సమాచారం. శుక్రవారం జరగాల్సిన సమావేశానికి కూడా వైకాపా ఎంపీటీసీలు దూరంగా ఉంటారని తెలుస్తుంది.

**ఎన్నికల అధికారి సిద్ధలింగమూర్తి:** మండల పరిషత్ ఉపాధ్యఓఉని విజయం ఎంపీటీసీ సభ్యులకు ముందుగానే తెలియ జేశామని ఎన్నికల అధికారి సిద్ధలింగమూర్తి విలేకరులకు తెలిపారు. ఉదయం 10గంటల నుంచి 12 గంటల వరకు అందుబాటులో ఉన్నామని సభ్యులు హాజరు కాకపోవడంతో 28వ తేదీకి వాయిదా వేసినట్లు తెలిపారు. రూపు కూడా ఎంపీటీసీ సభ్యులు ఉపాధ్యక్షుని ఎన్నికకు రాకపోతే ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళతామని తెలిపారు.

# ఎమ్మెల్యేని కలిసిన పట్టాభిపురం సిఐ

**గుంటూరు క్రైమ్, మార్చి 27, ప్రభాతవార్త :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గం పట్టాభిపురం పోలీస్‌స్టేషన్ సీఐగా నియమితులైన గంగా వెంకటేశ్వర్లు గురువారం గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవిని మర్యాదపూర ్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల విషయంలో ఎక్కడా కూడా రాజీపడవద్దని అకతాయిలు, గంజాయి బ్యాచ్ అరికట్టేలాగా చర్యలు తీసుకోవాలని సిఐ కి ఎమ్మెల్యే మాధవి సూచించారు.



# ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ అధ్యక్షురాలిగా డాక్టర్ విజయ ఏకగ్రీవ ఎన్నిక

**గుంటూరు క్రైమ్, మార్చి 27, ప్రభాతవార్త :** స్థానిక లలితా గ్రూప్ ఆఫ్ హాస్పటల్ ్స, న్యూరోసైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ పి.విజయ, ఎండి డిఎం, ప్రతిష్టాత్మక ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ 2025-26 అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మార్చి 20నుంచి 23వరకు లక్నోలోని హాలిడే ఇన్‌లో 18వ వార్షిక ఇండియన్ నేషనల్ స్ట్రోక్ కాన్ఫరెన్స్ 2025 సందర్భంగా డాక్టర్ విజయ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ ప్రతిష్టాత్మక పదవిని అధిరోహించిన తొలి ఆంధ్రప్రదేశ్ న్యూరాలజిస్టుగా ఆమె అరుదైన ఘనత సాధించారు. ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ దేశవ్యాప్తంగా స్ట్రోక్ నిపుణులను ప్రాతినిధ్యం వహిస్తున్న అగ్రశ్రేణి సంస్థగా 1300మందికిపైగా సభ్యులను కలిగి ఉంది. చండీఘడ్‌లోని పూర్వ విద్యార్థిగా డాక్టర్ విజయ విద్యాపరంగా అతు ్యత్తమ అకడమిక్ రికార్డు కలిగి ఉన్నారు. 1996లో ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటి స్ట్రోక్ యూనిట్‌ను స్థాపించిన పయనీర్‌గా గత మూడు దశాబ్దాలుగా స్ట్రోక్ చికిత్స, పరిశోధన, విధాన రూపకల్పనలో అంకితభావంతో పనిచేస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ సమావేశాలకు ఆహ్వానిత అధ్యాపకురాలిగా, ప్రముఖ జర్నల్స్‌లో 60కి పైగా ప్రచురణలతో స్ట్రోక్ సంరక్షణ విధానాలను రూపొందించడంలో ఆమె కీలక భూమిక పోషిస్తున్నారు.




# బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా షేక్ బాజిసాహెబ్

**పొన్నూరు, మార్చి 27, ప్రభాతవార్త:** స్థానిక ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ హాలులో గురువారం పొన్నూరు బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి పోలింగ్ జరిగింది. ఎన్నికల అధికారిగా విజయ్‌కుమార్ వ్యవహరించారు. బార్ అసోసియేషన్‌లో మొత్తం 57మంది ఓటర్లుగా నమోదై ఉన్నారు. వీరిలో 53ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారి చెప్పారు. పోలింగ్ అనంతరం జరిగిన ఓట్ల లెక్కింపులో షేక్ బాజిసాహెబ్‌కు-33 ఓట్లు, తూమాటి రమేష్‌కు-18ఓట్లు రాగా ఒక ఓటు చెల్లకుండా పోయింది. దీంతో ఎన్నికల అధికారి విజయకుమార్ 15ఓట్ల తేడాతో షేక్ బాజి సాహెబ్ గెలుపొందినట్లు ప్రకటించారు. అనంతరం గెలుపొందిన షేక్ బాజిసాహెబ్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పొందుగల జయరాజు, మల్లెల ఈరేసు, పొందుగల చైతన్య తదితరులున్నారు.



# గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్‌లు ఏకగ్రీవం

**కారంపూడి, మార్చి 27 ప్రభాతవార్త:** మండలంలో ఎనిమిది గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్‌ల పదవులకు గురువారం ఎన్నికలు జరిగాయి. వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఉపసర్పంచులను ఎన్నుకున్నారు. కారంపూడి ఉపసర్పంచ్‌గా బాణావతు సరస్వతిబాయి, ఇనుపరాజుపల్లి ఉపసర్పంచ్‌గా రత్నమేరి, నరమాలపాడు షేక్ నసీమా, చింతపల్లి ఉన్నం మాధవి, పేటసన్నెగండ్ల తోడేటి రాజేశ్వరి, ఒప్పిచర్ల గంగనపల్లి పుష్పలతలు ఎన్నికయ్యారు. ఎన్నికైన వారిని ఎన్నికల అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారులు బి.బ్రహ్మారెడ్డి, వి.వెంకటేష్, యలమందారెడ్డి, వై.రామయ్య, షేక్ నసీరుద్దీన్, జి.నాగేశ్వరరావు, వై.ఉమాదేవి, డి.సత్యనారాయణ, తెదేపా నేతలు పంగులూరి అంజయ్య, బొల్నేడి శ్రీనివాసరావు, మునుగోటి సత్యం, గోళ్ల సురేష్ యాదవ్, మాజీ ఎంపీపీ నాగులునాయక్, మస్తాన్ జాని, కటికల బాలకృష్ణ, బాణావతు బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానం అన్ని దానాల్లో కెల్లా గొప్పది

**గుంటూరు విద్య, మార్చి 27, ప్రభాతవార్త :** గ్లోబల్‌స్టా ్ర్ రామ్‌చరణ్ జన్మదిన వేడుకలు సందర ్భంగా రెడ్‌క్రాస్ సొసైటీ అండ్ బ్లడ్‌బ్యాంక్ లో రక్తదానం, రెడ్డిపాలెం రోడ్డులోని మానవతా సేవా సంస్థలు వృద్ధులకు అన్నదాన కార్యక్రమాలు అఖిల భారత చిరంజీవి యువత ఆధ్వర ్యంలో మేకల రవీంద్రబాబు, జనసేన వార్డు ప్రెసిడెంట్ పులిగడ్డ నాగేశ్వరరావు, జనసేన జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి, గిడుతూరి సత్యం, ఎర్రపు సురేష్ విశ్వవిఖ్యాత సార్వభౌమ ఎస్వీ రంగారావు విగ్రహ ప్రతిష్టాపన వ్యవస్థాపకులు రామకృష్ణ, చుండూరు రామకృష్ణ, గోవర్ధన్, సతీష్, పూర్ణ, రాకేష్, భాష తదితరులు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా అఖిల భారత చిరంజీవి యువత మేకల రవీంద్రబాబు మాట్లాడుతూ అన్ని దానాల్లో కెల్లా రక్తదానం ఎనలేనిదన్నారు. రామ్‌చరణ్ స్వయంకృషితో తన సొంత ప్రతిభా పాటవాలతో మగధీర, నాయక్, రచ్చ, ఎవడు తదితర చిత్రాల్లో వైవిధ్యం పాత్రలు ధరిస్తూ మెప్పించారన్నారు. రంగస్థలం లాంటి గ్రామీణ నేపథ్యం గల చిత్రంలో చిట్టిబాబు పాత్రలో ప్రాణం పోసి అనేక అవార్డులు అందుకుని ఆర్‌ఆర్‌ఆర్ జాతీయ అంతర్జాతీయ గుర్తింపు పొంది అనేక అవార్డులు అందుకొని శభాష్ అనిపించుకున్న ఏకైక తెలుగు నటుడు రామ్‌చరణ్ అని పేరొ ్కన్నారు. ఈ సేవా కార్యక్రమాలు చిరంజీవి స్ఫూర్తితో రామ్‌చరణ్ ఆశయాల మేరకు నిర్వహించడం జరిగిందనీ రవీంద్రబాబు వెల్లడించారు.

# పాఠశాల రికార్డులను సక్రమంగా ఉంచుకోవాలి

## -మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసరెడ్డి

**పొన్నూరు, మార్చి 27, ప్రభాతవార్త:** పాఠశాల విద్యార్థులకు సంబంధించిన అన్ని రకాల రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, వాటిని



భద్రపరచాలని మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. మండల పరిధిలోని ఉప్పరపాలెం స్పెషల్ ఎంపిపిఎస్‌ను గురువారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు హాజరుపట్టీని, ప్రోగ్రెస్ కార్డులను, వివిధ రకాల పరీక్ష పేపర్లను పరిశీలించారు. ప్రతి విద్యార్థికి చదవడం, వ్రాయడం తప్పనిసరిగా నేర్పించాలన్నారు. ప్రస్తుతం ఎండలు ఎక్కువగా ఉన్నందున విద్యార్థులకు అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉపాధ్యాయులు గైడ్ చేయాలని సూచించారు. ప్రధానోపాధ్యాయురాలు కొమ్మూరి కస్తూరి, ఉపాధ్యాయురాలు టిఆర్‌ఎల్ పావని ఎంఈఓకు వివరాలను తెలిపారు.

# లింగంగుంట్ల గ్రామంలో విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం

**నరసరావుపేట టౌన్, మార్చి 27 ప్రభాతవార్త :** మండలంలోని లింగంగుంట్ల గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన శకుంతల హాస్పటల్ ఉచిత వైద్య



శిబిరం పూర్తి స్థాయిలో విజయవంతమైంది. డాక్టర్ ఇలా శ్రీనివాస్, వారి సిబ్బంది వైద్య శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఇలా శ్రీనివాస్ మాట్లాడుతూ 150 మంది వైద్య శిబిరానికి హాజరై వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగిందన్నారు. వారికి అవసరమైన వైద్య సలహాలు, సూచనలు అందించామన్నారు. పరీక్షల అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించామన్నారు. శకుంతల జనరల్-గ్యాస్ట్రో లివర్ కేర్ హాస్పటల్ లో ఎండోస్కోపి, గ్యాస్ట్రో స్కోపి సేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అదే విధంగా పిత్తాశయం సమస్యలు, పాంక్రియాస్ సమస్యలకు వైద్యసేవలను అందిస్తున్నామని, చిన్నారులు ఎవరైనా పొరపాటున నాణెములు, పిన్నీసులు వంటివి మింగినా, పెద్దవారికి చేప ముళ్ళు, ఎముకలు అన్నవాహికలో అడ్డుపడితే చికిత్స చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఇలా శ్రీనివాస్ తెలియజేశారు.

# రాష్ట్రస్థాయి పౌరాణిక నాటకపోటీలలో ప్రథమ బహుమతి అందుకున్న సింగరకొండయ్య చౌదరి

**చిలకలూరిపేట, మార్చి27, ప్రభాతవార్త:** ఉభయ తెలుగురాష్ట్రాలలో ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం నిర్వహించే సీతారామాంజనేయ కళాపరిషత్ మధిర వారు ఇటీవల నిర్వహించిన పౌరాణిక రాష్ట్రస్థాయి నాటిక పోటీలలో చిలకలూరిపేట నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యదర్శి గోరంట్ల సింగరకొండయ్య చౌదరి మరోసారి ఉత్తమ ప్రదర్శన బహుమతిని అందుకున్నారు. పాండవ ఉద్యోగ విజయంనందు వారు పోషించిన కృష్ణుడి పాత్రకు ఈ ప్రథమ బహుమతి వారికి లభించింది. జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి పౌరాణిక నాటకపోటీలలో పాల్గొని అనేకమార్లు తన ఉత్తమ ప్రదర్శనతో ఏన్నో బహుమతులు, అవార్డులను సింగరకొండయ్య సాధించారు. సందర్భంగా సింగరకొండయ్య చౌదరికి మాజీమంత్రి, చిలకలూరిపేట శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు, నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు, నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు, సిహెచ్ మస్తానయ్య, నెల్లూరి సదాశివరావు, తేలప్రోలు వీరయ్య చౌదరి, జాష్టి రంగారావు, షేక్ కరిముల్లా, బత్తినేని శ్రీనివాసరావు, తోట సత్యం తదితరులు అభినందనలు తెలియచేశారు.



# శ్రీ నాగేంద్రస్వామివారి దేవాలయ పుట్ట ఆదాయం రూ.2.25లక్షలు

**పొన్నూరు, మార్చి 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కట్టెంపూడి అడ్డరోడ్డు వద్ద వేంచేసియున్న శ్రీ నాగేంద్రస్వామివారి



దేవాలయం(పుట్ట)కు సంబంధించిన కానుకలను గురువారం లెకి ్కంచారు. పలు హక్కులు పొందేందుకు వేలం పాటలు జరిగాయి. స్వామివారికి భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా రూ.1,08,705లు ఆదాయం వచ్చినట్లు కార్యనిర్వహణాధికారి నిడమానూరి శ్రీనివాసరావు తెలిపారు. అదేవిధంగా కొబ్బరి చెక్కల సేకరణ హక్కు, పూజా ద్రవ్యాలు విక్రయించుకునే హక్కు, గ్యాస్ పొయ్యిలు నిర్వహణ హక్కు, కేశఖండన, కేశములు ప్రోగు చేసుకొనే హక్కులకు వేలం పాటలు నిర్వహించగా వీటి రూపంలో మరో రూ.1,16,500 ఆదాయం సమకూరిందన్నారు. మొత్తం రూ.2.25,205 ఆదాయం వచ్చినట్లు శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని బాపట్ల డివిజన్ దేవాదాయ ధర్మాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ ఎం.గోపి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంటూరు గ్రూపు దేవాలయాల కార్యనిర్వహణాధికారి ఎన్‌వియన్ మల్లేశ్వరి, దేవస్థానం సిబ్బంది నండూరి జయదేవ్, శివ పిచ్చియ్య తదితరులు పాల్గొన్నారు.


# రహమత్ నగర్‌లో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న మర్రి రాజశేఖర్

**చిలకలూరిపేటటౌన్, మార్చి27, ప్రభాతవార్త:** పట్టణంలోని రహమత్ నగర్‌లో బుధవారం రాత్రి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ షేక్ కాలేషా నివాసం వద్ద రంజాన్ పండుగ సందర్భంగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ పాల్గొని ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులకు ఆహరం అందించారు. ఈ కార్యక్రమంలో సోమేపల్లి వెంకటసుబ్బయ్య, ఎవియం సుభాని, జిలాని, సాతులూరి కోటి, అత్తలూరి షరీఫ్, న్యాయవాది జిలాని, మహబుల్లా, కళ్యాణ్, విజయలు పాల్గొన్నారు.



# తెదేపా లక్షరూపాయిల సభ్యత్వం తీసుకున్న కొల్లా సుబ్బారావు

చిలకలూరిపేట, మార్చి27, ప్రభాతవార్త: మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పిలుపుతో పట్టణంలో టిడిపి లక్షరూపాయిల సభ్యత్వం పట్ల ప్రజలు పెద్దఎత్తున తరలివస్తూ సభ్యత్వాన్ని తీసుకుంటున్నారు. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతం పాటుపడుతున్న ప్రత్తిపాటి పిలుపే లక్ష్యంగా తాను తెలుగుదేశం పార్టీలో సీనియర్ కార్యకర్తగా కొనసాగుతూ, నేడు లక్షరూపాయిల సభ్యత్వాన్ని తీసుకుంటున్నానని కొల్లా సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి షేక్ కరిముల్లా, పట్టణ కార్యదర్శి మద్దుమాల రవి, ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు పిల్లి కోటి టిడిపి నాయకులు ఈదర వెంకట్రావు, ఆళ్ల హనుమంతురావు, రియాజ్, గేరా రాములు పాల్గొన్నారు.



# ఉప సర్పంచిగా నాగమల్లేశ్వరరావు

**పొన్నూరు, మార్చి 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బ్రాహ్మణకోడూరు గ్రామ పంచాయితీకి గురువారం ఉప సర్పంచి ఎన్నిక జరిగింది. పంచాయితీ ఉప సర్పంచి మృతితో ఈ ఎన్నిక అనివార్యమైందన్నారు. ఉప సర్పంచి అభ్యర్థిగా మూడవ వార్డు సభ్యుడైన ఓసూరి నాగమల్లేశ్వరరావు పేరును ఒకటో వార్డు సభ్యుఉ కొల్లూరి కోటేశ్వరరావు ప్రతిపాదించారు. ఆరవ వార్డు సభ్యుడైన కేసాని సాంబశివరావు బలపరిచారు. ఈ ఎన్నికలో ఒకే నామినేషన్ రావడంతో ఉప సర్పంచి అభ్యర్థి ఓసూరి నాగమల్లేశ్వరరావు ఏకగ్రీవంగా గెలుపొందినట్లు ఎన్నికల అధికారి, ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు ప్రకటించారు. ధృవీకరణ పత్రాన్ని అందజేసి సభ్యుడితో ప్రమాణం చేయించారు.



# జనసేన పార్టీ కార్యాలయంలో రామ్‌చరణ్ జన్మదిన వేడుకలు

**నరసరావుపేట టౌన్, మార్చి 27 ప్రభాతవార్త :** జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం సినీహీరో రామ్‌చరణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన అభిమానులు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి సయ్యద్ జిలానీ నాయకత్వంలో కేక్ కట్‌చేసి మిఠాయిలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా సయ్యద్ జిలానీ మాట్లాడుతూ రామ్‌చరణ్ సినీరంగంలో అద్భుతమైన హీరో అని తెలిపారు. తండ్రి మెగాస్టార్ చిరంజీవి నటనను పునికిపుచ్చుకున్నారని తెలిపారు. బాబాయి పవన్‌కళ్యాణ్ మంచితనాన్ని, సేవా గుణాన్ని రామ్‌చరణ్ కొనసాగిస్తున్నారని సయ్యద్ జిలానీ తెలియజేశారు. 40వ సంవత్సరంలో అడుగుపెడుతున్న రామ్‌చరణ్ భవిష్యత్తులో సినీరంగంలో ఉన్నత స్థానానికి చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్.అష్రూఫ్, రామ్‌చరణ్ ఫ్యాన్స్ పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ డిజిటల్ సేవలను రైతులు వినియోగించుకోవాలి

**నరసరావుపేట టౌన్, మార్చి 27 ప్రభాతవార్త :** ఆన్‌లైన్ డిజిటల్ సేవలను రైతులు వినియోగించుకోవాలని సబ్ డివిజనల్ కోఆపరేటివ్ అధికారి స్వర్ణ చిన్నరామిరెడ్డి అన్నారు. గురువారం ఇక్కుర్రు గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. ఇంటర్‌నేషనల్ ఇయర్ ఆఫ్ కోఆపరేటివ్‌గా 2025 ఏడాదిని ఐక్యరాజ్యసమితి ప్రకటించిందన్నారు. రైతులకు, చేతి వృత్తుల వారికి బహుళార్ధ ప్రయోజనకారిగా సహకార సంఘాలను తీర్చిదిద్దే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఇక్కు ర్రు సొసైటీ కంప్యూటరైజేషన్ పూర్తైందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బొడ్డపాటి పేరయ్య, నడిపినేని గిరిధర్, బొడ్డపాటి శేషయ్య, కంటు శ్రీనివాసరావు, కనుమూరి రమేష్, కూరపాటి శ్రీనివాసరావు, ఉడతా రాఘవ పాల్గొన్నారు.

# పోలవరం నీటితో రాష్ట్రంలో కరువు లేకుండా చేయడమే లక్ష్యం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మార్చి 27, ప్రభాతవార్త:** పోలవరం నీటితో రాష్ట్రంలో కరువులేకుండా చేయటమే చంద్రబాబు జీవితాశయమని మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. గురువారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్ అవినీతి, అనాలోచనలకు బలైన పోలవరం ప్రాజెక్ట్ పూర్తికి కూటమి ప్రభుత్వం దృఢ సంకల్పంతో పనిచేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వ మోసాలకు బలైన నిర్వాసితుల రక్షణే ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అని ప్రత్తిపాటి వివరించారు. మోసపూరిత ఆలోచనలు, కమీషన్ల కక్కుర్తితో గత పాలకులు పోలవరాన్ని బలిపీఠం ఎక్కించారని అన్నారు. తెలుగు ప్రజల జీవనాడిని జీవచ్ఛవం చేసిన ఘనుడు జగన్ అని ప్రత్తిపాటి విమర్శించారు. పోలవరం ప్రాజెక్ట్‌ను కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో పూర్తిచేయడం, జగన్‌కు కన్నీళ్లు మిగలటం ఖాయమని ప్రత్తిపాటి తెలిపారు. 9నెలల కాలంలో 3వసారి చంద్రబాబు ప్రాజెక్ట్ పరిశీలన చేశారని అన్నారు. రివర్స్ టెండరింగ్ డ్రామాలతో పోలవరాన్ని రివర్‌లో జగన్ ముంచేశారని అన్నారు. అధిక పరిహారం ఆశచూపి నిర్వాసితులను నమ్మించి కొండలు, గుట్టల పాలు చేశాడన్నారు. వరదలు వచ్చినవేళ వారికి సరైన ఆహారం, తాగునీరు కూడా అందించలేదని, వైసిపి ప్రభుత్వ వంచనతో విసిగిపోయిన ప్రాజెక్ట్ నిర్వాసితులు ఒకానొక దశలో తన గ్రామాలను తెలంగాణా ప్రభుత్వంలో కలపాలనే మొరపెట్టుకునే పరిస్థితికి వచ్చారన్నారు. స్వార్థ ప్రయోజనాలతో పొరుగు రాష్ట్రంతో లాలూచి పడి ప్రాజెక్ట్ ఎత్తు తగ్గించింది గత ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రారంభోత్సవానికి వెళ్లడం ద్వారా పోలవరం నిర్మాణాన్ని, రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలను, ప్రజల నీటి అవసరాలను జగన్ ప్రశ్నార్థకంగా మార్చలేదా అని ప్రత్తిపాటి అన్నారు.



జగన్ సర్కార్ నిర్లక్ష్య వల్ల 2020 వరదలలో ప్రాజెక్ట్ డయాఫ్రం వాల్, గైడ్‌బండ్ దెబ్బతిన్నా కూడా జగన్ ప్రాజెక్ట్‌ను పరిశీలించి నష్టనివారణ చర్యలపై చర్యలు చేపట్టలేదని అన్నారు. టిడిపి హయంలో 72శాతం పూర్తయిన పోలవరం ప్రాజెక్ట్ పనులలో, జగన్ ఐదు సంవత్సరాలలో ఐదు శాతం పనులు కూడా చేయలేదంటే ప్రాజెక్ట్ పట్ల ఎంత నిర్లక్ష్యం వహించాడో ప్రజలందరికి అర్ధమైందన్నారు. ఆఖరికి నీళ్లు వదిలితే రైతులు చంద్రబాబు పేరు చెప్పుకుంటారన్న అక్కసుతో పట్టిసీమ మోటార్లు కూడా ప్రారంభించని సంకుచిత స్వభావి జగన్ అని ప్రత్తిపాటి విమర్శించారు. వైసిపి నేతలు ప్రాజెక్ట్ కాలువగట్లను తవ్వేసి మట్టిని అమ్ముకుంటున్నా ముఖ్యమంత్రి జగన్ స్పందించలేదని తెలిపారు. రాష్ట్రంలో కరువు లేకుండా చేయాలన్నదే చంద్రబాబు జీవితాశయం అని అన్నారు. గత ప్రభుత్వంలా కేంద్ర నిధులను స్వంతానికి వాడుకు నేది లేదని, మరిముఖ్యంగా పోలవరం నిధులను ప్రాజెక్ట్ పూర్తి చేయటానికే వినియోగిస్తామని చెప్పడం చంద్రబాబు చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు

# సిఎం రిలీఫ్ అండ్ ఫండ్ పేదలకు కొండంత అండ

## -గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్

**గుంటూరుతూర్పు, మార్చి 27, ప్రభాతవార్త:** అనుకోని అనారోగ్యం ఆపద రూపంలో చుట్టుముడితే నేనున్నానంటూ మీకేం కాదంటూ ఇంటికి పెద్దదిక్కులా గుంటూరు తూర్పు



నియోజకవర్గ ప్రజలను ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ ఆదుకుంటున్నారు. ఇంటిలో కుటుంబ సభ్యులకు అనారోగ్యం చుట్టుముట్టి ఆర్థికంగా కుదిపేసిన వేళ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆయా కుటుంబాలకు గుండె ధైర్యమిస్తున్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇప్పటి వరకు సుమారు 300 మందికిపైగా బాధితులను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకున్నారు. తాజాగా బాలాజీ నగర్ కు చెందిన డి. నారాయణ మూర్తి అనారోగ్యం బారిన పడి ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స తీసుకున్నారు. వైద్యానికి 6.లక్షల రూపాయలు ఖర్చులు కావడంతో అప్పులు చేసి ప్రాణాలు నిలబెట్టుకున్నారు. అనంతరం అప్పుల బాధలో చిక్కుకున్న ఆ కుటుంబ సభ్యులు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ ను ఆశ్రయించారు. కొండంత బాధలో ఉన్న ఆ కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. చెప్పిన విధంగానే కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ. 3 లక్షలు మంజూరు చేయించారు. గురువారం బాధితుడు నారాయణమూర్తి కి రూ. 3లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా నారాయణమూర్తి మాట్లాడుతూ అనారోగ్యంతో అప్పులు పాలయ్యామని, తీవ్ర వేదనలో ఉన్న సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సీఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ ఆదుకున్నారని, వారికి రుణపడి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లం బాజీ, జాగర్లమూడి శ్రీనివాసరావు, బట్ట రాజా, శేఖర్, ఐలా శ్రీను, సుబ్బారావు, మాజీ డిప్యూటీ మేయర్ గౌస్, తోట మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# మేయర్‌ను కలిసిన భాజపా జిల్లా అధ్యక్షులు

**గుంటూరు కార్పొరేషన్, మార్చి27, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరు తిరుపతిరావు గుంటూరు నగరపాలం సంస్థ ఇంచార్జ్ మేయర్ షేక్



సజీలాను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంను అందించి, వారిని సత్కరించి, గుంటూరు నగరపాలక సంస్థ ఇంచార్జ్ మేయర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. గుంటూరు నగరపాలక సంస్థ ఇంచార్జి మేయర్ సజీలాను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో బిజెపి సీనియర్ నాయకులు కొత్తూరు వెంకట సుబ్బారావు, నేరెళ్ల మాధవరావు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.వి.సుబ్బారావు, చరకా కుమార్ గౌడ్, సురేష్ జైన్, పురుషోత్తం, పురుషోత్తం, మందడపు సురేష్, నాగేశ్వరరావు మరియు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయండి : ఎమ్మెల్యే చదలవాడ

**నరసరావుపేట, మార్చి 27 ప్రభాతవార్త :** నరసరావుపేట నియోజకవర్గంలో అభివృద్ధి



పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అధికారులకు ఆదేశాలిచ్చారు. గురువారం పలు అభివృద్ధి పనులను పరిశీలించి ఆయా శాఖల అధికారులకు తగు సూచనలు చేశారు. సత్తెనపల్లిరోడ్డు, ఇస్సపాలెం రోడ్ల మరమ్మత్తు పనులను ఎమ్మెల్యే అరవింద్‌బాబు ప్రారంభించారు. నియోజకవర్గంలోని గ్రామాలు, పట్టణంలోని వార్డులలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పనులు జరుగుతున్నాయన్నారు. ప్రజలందరికీ ఆరోగ్యవంతమైన వాతావరణంతో పాటు రోడ్లు, డ్రైన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అదే విధంగా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా 27వ వార్డు పరిధిలోని శ్రీనివాస హాస్పటల్ బజార్, 2వ వార్డు పరిధిలోని ఐలా బజార్, 11వ వార్డు పరిధిలోని ప్రకాష్‌నగర్, రిక్షా సెంటర్, ప్రధాన వీధుల్లో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు జరుగుతున్నాయన్నారు. అభివృద్ధి పనులకు, సంక్షేమ కార్యక్రమాలకు, కూటమి పాలనకు అన్నివర్గాల ప్రజలు ఆశీస్సులు అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కోరారు.

# విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలి

## -ఎంఈఓ సాల్మన్‌రాజు

**కొల్లిపర, మార్చి 27 ప్రభాతవార్త:** విద్యార్థుల కు క్రమశిక్షణతో కూడిన విద్యను



అందించాలని ఎంఈవో సాల్మన్‌రాజు అన్నారు. గురువారం మండల కేంద్రం కొల్లిపరలో ప్రాథమిక పాఠశాలను ఆయన తనిఖీ నిర్వహించి ఉపాధ్యాయులకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా సాల్మన్‌రాజు మాట్లాడుతూ ఏజెన్సీ నిర్వాహకులు అజాగ్రత్త వహిస్తే వారిపై తగిన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. విద్యార్థుల ప్రగతిపై ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో చర్చించాలన్నారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు.

# తూములూరు ఉపసర్పంచ్‌గా శివారెడ్డి

**కొల్లిపర, మార్చి 27 ప్రభాతవార్త:** మండల పరిధిలోని తూములూరు గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్‌గా ఆరుమళ్ళ శివారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు ఎన్నిక ప్రత్యేక అధికారి, పంచాయతీరాజ్ ఏఈ అవుతు సాంబిరెడ్డిల అధ్యక్షతన, గ్రామ సర్పంచ్ భూక్యా అరుణాబాయ్ ఆధ్వర్యంలో ఎన్నిక జరిగింది. 14 మంది వార్డు సభ్యులు గాను 13 మంది వార్డు సభ్యులు



హాజరై పార్టీకతీతంగా శివారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ ఉపసర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. నూతనంగా ఎన్నికైన ఉపసర్పంచ్ శివారెడ్డిని సర్పంచ్ అరుణాబాయ్, మాజీ ఉప సర్పంచ్ మర్రెడ్డి బ్రహ్మారెడ్డిని వార్డు సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, కూటమి నాయకులు అభినందించారు.

# రంగస్థల పురస్కారాలు మరియు ఉగాది పురస్కారాలు ప్రధానం

**గుంటూరు కల్చరల్, మార్చి 27, ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై కళావిపంచి, హైదరాబాద్, ఆరాధన ఆర్ట్స్ అకాడమీ గుంటూరు నటరత్న ఎన్టీఆర్ కళాపరిషత్ వారి సంయుక్త నిర్వహణలో రెండురోజుల పాటు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో మొదటి రోజు ప్రపంచ రంగస్థల



దినోత్సవం సందర్భంగా రంగస్థల పురస్కారాల సభ జరిగింది. అతిధులు పూర్వ మిర్చియార్డు అధ్యక్షులు మన్నవ సుబ్బారావు, రచయిత సినీనటులు యు.సుబ్బరాయ శర్మ, భారత మంత్రిత్వశాఖ నిపుణులు డాక్టర్ ఎస్ రామచంద్రరావు, ఆలయపాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య, కళాపోషకులు నూతలపాటి సాంబయ్య, ఉపకార్యదర్శి వూటుకూరి నాగేశ్వర రావు, సంస్థ వారు పాల్గొని గురజాడ పురస్కారాన్ని పిన్నమనేని మృత్యుంజయరావుకు, బళ్ళారి రాఘవ పురస్కారాన్ని బసవరాజు జయశంకరుడు పిఎస్ఆర్ పురస్కారాన్ని వైవిఆర్ ఆచార్యులకు, గరికపాటి రాజారావు పురస్కారాన్ని సుంకర కోటేశ్వరరావుకు, గోవిందరావు పురస్కారాన్ని సురభి సంతోష్‌కు, రఘురామయ్య పురస్కారం తిరుమల భీకు, వైకే నాగేశ్వరరావు పురస్కారాన్ని డాక్టర్ ముత్తవరపు సురేష్‌బాబుకు,. జాముని రాయలు పురస్కారం జ్యోతికి జంధ్యాల పురస్కారాన్ని మల్లాది భాస్కర్‌కు అందించి ఘనంగా సత్కరించారు. ముఖ్యఅతిధి మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ సర్వకళా సమాహారం నాటకం ఇటువంటి కళను కాపాడుకోవడం మనందరి బాధ్యత అంటూ కళాకారులను అభినందించారు. తొలుత ఆలాపన వెంకటేశ్వంౕరావు, మునిపల్లె రమణ సినీభక్తి గీతాలతో ప్రారంభించి జ్యోతి ప్రజ్వలనతో సభా కార్యక్రమాలను ప్రారంభించారు . కార్యక్రమంలో బొప్పన నరసింహారావు, డి.తిరుమలేశ్వర రావు, నడింపల్లి వెంకటేశ్వరరావు, భాగి శివశంకంౕశాస్త్రి, జివిజి శంకర్, సయ్యద్ జానీభాషా, మధు సూధనరావు, తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

# నేడు కెఎల్‌యులో ఐఓటి విభాగం ఆధ్వర్యంలో టెక్ ఎక్స్‌పో 2025

**తాడేపల్లి, మార్చి 27, ప్రభాతవార్త :** కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో నేటి నుండి రెండు రోజులపాటు టెక్ ఎక్స్ పో 2025జరుగుతుందని ఐఓటి (ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్) విభాగాధిపతి డాక్టర్ పి.స్యతనారాయణ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా విసి ప్రొఫెసర్ డాక్టర్ రాజశేఖరరావులో కలసి ఐఓటి టక్ ఎక్స్‌పో 2025 పోస్టర్ విడుదల చేశారు. అత్యాధునిక ఐఓటి సాంకేతికతను ఉపయోగించి వాస్తవ ప్రపంచ సవాళ్ళను నేర్చుకోవడానికి, సహకరించడానికి, పరిష్కరించడానికి యువ ఆవిష్కర్తల కోసం ఏర్పాటు చేస్తున్న డైనమిక్ ప్లాట్ ఫారమ్ ఐఓటి ఎక్స్‌పో 2025ను శుక్రవారం, శనివారం రెండురోజుల పాటు ప్రదర్శించడానికి ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ విభాగం ఎంతో ఉత్సాహంగా ఉందన్నారు. కార్యక్రమంలో విసి డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రొఫెసర్ విసి లు డాక్టర్ ఏవిఎస్ ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖర్‌రావు, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, విద్యార్థి సంక్షేమ విభాగం ఇన్‌చార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ విభాగాధిపతి డాక్టర్ పి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి వార్షిక బ్రహ్మోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

**మాచర్ల, మార్చి 27 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని పలనాటి ఇలవేల్పు శ్రీదేవి భూదేవి సమేత



శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి వార్షిక బ్రహ్మోత్సవ ఏర్పాట్లను మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పరిశీలించారు. ఆలయం లోపల నూతనంగా నిర్మిస్తున్న యాగశాలను, వాహనశాలను పరిశీలించారు. అలాగే కల్యాణ మండపం, వీరభద్రుడి స్వామి ఆలయం, స్వామివారి రథాన్ని పరిశీలించారు. స్వామి వారి రథోత్సవానికి మాడవీధుల్లో నెలకొన్న అడ్డంకులను పరిశీలించి, అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధికారులు తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ

**సత్తెనపల్లి, మార్చి 27 ప్రభాతవార్త :** ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీని గురువారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ నిర్వహించారు. ఈ సందర్భంగా 27వ వార్డులో ముస్లిం సోదరులతో ఆయన మాట్లాడారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ముస్లింలకు సంబంధించి ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలను వారికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరుల కొరకు తీసుకుంటున్నటువంటి వివిధ కార్యక్రమాలు గతంలో రంజాన్ తోఫాను తిరిగి పునరుద్ధరించడం జరిగిందన్నారు. ఆయా కార్యక్రమాలను ముస్లిం సోదరులు వినియోగించుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ముస్లిం మత పెద్దలకు విజ్ఞప్తి చేశారు.



# పేద ప్రజల గురించి నిరంతరం ఆలోచించే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మార్చి27, ప్రభాతవార్త:** మండలంలోని కావూరు గ్రామానికి చెందిన కోమటినేని మురళీకృష్ణ ముందస్తు చికిత్స కోసం ముఖ్యమంత్రి సహయనిది నుంచి రూ 5లక్షల ఎల్ఓసిని మాజీమంత్రి, స్థానిక శాసన సభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు గురువారం తన నివాసం లో అందచేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద ప్రజల గురించి నిరంతరం ఆలోచించే ప్రభుత్వమని అన్నారు. ఎంతోమందికి ముఖ్యమంత్రి సహయనిధి ద్వారా అదుకుంటున్నామని ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్, టిడిపి మండల అధ్యక్షుడు జవ్వాజి మదన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ కమీషన్ చైర్మన్ పదవి మాదిగ సామాజిక వర్గానికి ఇవ్వాలి

## -ఎమ్మార్పిఎస్ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్, న్యాయవాది చిలువూరు నాగరాజు

**మంగళగిరి, మార్చి 27, ప్రభాతవార్త :** ఎస్సీ కమీషన్ చైర్మన్ పదవి మాదిగ సామాజిక వర్గానికి ఇవ్వాలని ఎమ్మార్పిఎస్ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్, న్యాయవాది చిలువూరు నాగరాజు మాదిగ అన్నారు. మాదిగలకు అన్యాయం జరిగితే మాదిగజాతి తెలుగుదేశం పార్టీకి దూరం అయ్యే రోజు ఎంతో దూరంలో లేదని నాగరాజు హెచ్చరిక చేశారు. పార్టీ ఏదైనా దశాబ్దాల పర్యంతం మాల సామాజిక వర్గానికే ఎస్సీ కమీషన్ చైర్మన్ పదవి కట్టబెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. అసలిది ఎస్సీ కమీషనా లేక మాల కమిషనా ఇంకెంత కాలం మాదిగలకు అన్యాయం చేస్తారని నిలదీశారు. ఎస్సీ కమీషన్ చైర్మన్ పదవి చేపట్టే అర్హత మాదిగలకు లేదా తెదేపా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమీషన్ పదవి మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి ఇవ్వాలని, ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ నేతృత్వంలోని ఎమ్మార్పిఎస్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్, న్యాయవాది చిలువూరు నాగరాజు మాదిగ సంయుక్తంగా కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు టిడిపికి యావత్ మాదగజాతి అండగా నిలిచిందని చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని నిరంతరం శ్రమించిందని ఎన్నికల్లో కూటమి అధికారంలోనికి రావడానికి గెలవడానికి కృషి చేసిందన్నారు. చంద్రబాబు ఎంత ప్రయత్నించినా ఎన్ని పదవులు మాదిగల్ని కాదని మాలలకు ధారాదత్తం చేసినా టిడిపికి నమ్మకమైంది స్థిరమైన ఓటుబ్యాంకు మాదిగలేనని చారిత్రక ఆధారాలు నిరూపించాయన్నారు.



# రంజాన్ తోఫా పంపిణీ


**గుంటూరు తూర్పు, మార్చి 27 ప్రభాతవార్త :** పవిత్ర రంజాన్ మాసంలో పేదలను ఆదుకోవడంలోనే నిజమైన సంతృప్తి ఉందని 39వ కార్పోరేటర్ అభ్యర్థి రుస్తుం బాబు అన్నారు. గురువారం స్థానిక




గుజ్జనగుండ్లలో అల్ మదత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సుమారు 300 మందికి ఉచితంగా రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అల్ మదత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు సుభాని షేక్ మీరావలి అధ్యక్షత వహించి పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మరో రెండు మూడు రోజుల్లో పవిత్ర రంజాన్ పండుగను జరుపుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి పేదవారు ఆనందంగా, సంతోషంగా పండుగను జరుపుకోవాలని అన్ని రకాల వస్తువులతో పండుగ కిట్‌ను పంపిణీ చేశామని చెప్పారు. కార్యక్రమంలో షేక్.మదార్ వలి, షేక్.రషీద్, షేక్.మస్తాన్‌వలి, షేక్.రసూల్, సయ్యద్ షరీఫ్, అమీర్‌సాహెబ్, షేక్.మున్వర్, హాజీ హాఫిజ్, అబ్బాస్, ముత్తవల్లి ఖాదర్ ఖాన్ పాల్గొన్నారు.

# 1600 కుటుంబాలకు రంజాన్ సరుకులు పంపిణీ చేసిన మర్రి రాజశేఖర్

**చిలకలూరిపేట, మార్చి27, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన పఠాన్ చినసత్తార్‌ఖాన్ జ్ఞాపకార్థం గురువారం 1600 ముస్లిం పేదకుటుంబాలకు రంజాన్ పండుగను పురస్కరించుకొని 15రకాల నిత్యావసర సరుకులను మర్రి రాజశేఖర్



చేతులమీదుగా అందచేశారు. గత 30 సంవత్సరాలనుండి పఠాన్ చినసత్తార్‌ఖాన్ జ్ఞాపకార్థం వారి కుమారులు పఠాన్ సుభాని, పఠాన్ యూసఫ్, పఠాన్ యాసిన్‌లు పేదలకు నిత్యావసరాలు అందచేస్తూ వస్తున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ పఠాన్ చినసత్తార్‌ఖాన్ పేరిట వారి కుమారులు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, విద్యార్థులకు ఫీజులు చెల్లించడం, పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ, దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్లు పంపిణీ, అదేవిధంగా కరోనా సమయంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడం పట్ల వారికి అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్యుల రామకృష్ణ, పఠాన్ నజీర్, మట్టా హరి, అర్వపల్లి వీరాంజనేయులు, యం జానీ, నాగూర్, షఫీ, రవి, బోస్, రియాజ్, దిలిప్, సాధిక్, రఫీ, యాసిన్, రహమాన్, లక్ష్మీనారాయణ, అరలయ్య, ఏసురత్తయ్య తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పఠాన్ మహబూబ్‌ఖాన్ (మాబూ మేస్త్రి) జ్ఞాపకార్థం పరాంకుశం కుటుంబానికి సోమేపల్లి వెంకట సుబ్బయ్య చేతులమీదుగా రూ20వేలు ఆర్థిక సహాయాన్ని పఠాన్ సుభాని, పఠాన్ యూసఫ్‌ఖాన్‌లు అందచేశారు.

# తర్ఫీదు పొందని రిఫ్రిజిరేటర్, ఏసీ టెక్నీషియన్లపై చర్యలు తీసుకోవాలి

## - డిప్యూటీ తహశీల్దారుకు వినతిపత్రం ఇచ్చిన జిల్లా అధ్యక్షుడు దాసరి రమేష్


**మాచర్ల, మార్చి 27 ప్రభాతవార్త:** ఈ వేసవికాలం మార్చి నెల నుంచి అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ప్రజలు పాత కూలర్లు,



రిఫ్రిజిరేటర్లు, ఏసీలు బూజు దులిపి సిద్ధం చేసుకునే పనిలో పడ్డారు. ఇదే అదనుగా భావించిన కొందరు పూర్తి తర్ఫీదు లేకపోయినా, రిఫ్రిజిరేషన్ అండ్ ఏసీ టెక్నీషియన్ల పేరుతో పట్టణంలో కొత్త వ్యక్తులు తిరుగుతున్నారు. ఇలాంటి వారిని కట్టడి చేయాలని బుధవారం డిప్యూటీ తహశీల్దారు బత్తు వాణికి యూనియన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆ సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడు దాసరి రమేష్, ఉపాధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ పట్టణంలో రిఫ్రిజిరేషన్ అండ్ ఏసీ టెక్నీషియన్ల కార్మికులు సుమారు 50 మంది వరకు పని చేస్తున్నారన్నారు. అయితే ఇటీవల కొంతకాలంగా పలువురు వ్యక్తులు మేమూ టెక్నీషియన్లమేనంటూ తక్కువ రేటుకే పనులు చేస్తామంటూ పట్టణంలోని పలు వార్డులలో హల్చల్ చేస్తున్నారన్నారు. వారి దగ్గర ఎలాంటి ఐడీ కార్డులు లేవని, వర్క్ చేస్తామంటూ ఇళ్ల వద్దకు వచ్చి ఏవైనా తప్పుడు చర్యలకు పాల్పడే అవకాశాలున్నాయన్నారు. ఎలాంటి తర్ఫీదు పొందకుండా ఏసీ పనులు చేస్తే షార్ట్ సర్క్యూట్ జరిగి గృహాలకు నష్టం జరిగే అవకాశాలు లేకపోలేదన్నారు. ముందు జాగ్రత్తగా ఎలాంటి ప్రమాదకర సంఘటనలు జరగకుండా ప్రభుత్వాధికారులు వారిని కట్టడి చేసేలా చర్యలు తీసుకోవవాలని వారు కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో షేక్ బాజీ, నరసింహారావు, జాకీర్, సైదులు, పండు, గౌస్, షాకీర్, బాబు, మధు, వెంకటేష్, మీరావలి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిపిగా ఏకగ్రీవంగా ఎన్నికైన దెందుకూరి సీతా రామారాజు

**పిట్టలవానిపాలెం, మార్చి27, ప్రభాతవార్త:** బాపట్ల జిల్లా పిట్టల వానిపాలెం మండల పరిషత్ ఎంపీపీ అధ్యక్ష పదవికి స్థానిక మండల పరిషత్



కార్యాలయంలో గురువారం నాడు నిర్వహించిన ఎంపీటీసీ సభ్యుల చేత ఎంపీపీ ఎన్నిక నిర్వహించగా దెందుకూరి సీతారామరాజును 11 మంది ఎంపీటీసీ సభ్యులు సీతారామరాజు ను ఏకగ్రీవంగా ప్రతిపాదించి ఎన్నుకున్నారు పిట్టలవానిపాలెం మండలం ఎంపీపీ మండల అధ్యక్షునిగా సీతారామరాజుకు పట్టాభిషేకం కట్టారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపీపీ మండల అధ్యక్షునిగా దెందుకూరి సీతారామరాజును ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొత్త ఆశలు తిరిగి చిగురించాయి పిట్టలవానిపాలెం మండలం కేంద్రం తెలుగుదేశం పార్టీ కంచుకోటను బద్దలు కొట్టి ఆ కంచుకోటపై వైసీపీ జెండా ఎగరవేసిన దెందుకూరి సీతా రామాఆంజనేయులు ఆనందంతో నాయకులు కార్యకర్తల్లో నూతన ఉత్తేజం కలిగింది మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి ఎంపీపీ దెందుకూరి సీతారామరాజును ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. స్థానిక కార్యాలయంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలవేసి వారు నివాళులర్పించారు. బాణా సంచి పేల్చారు బాపట్ల జిల్లా నలుమూలల నుండి వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని

# 50 శాతం వడ్డీ మాఫీకి కేవలం 4రోజులు మాత్రమే గడువు

## -విజయవాడ కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్, మార్చి, 27 ప్రభాతవార్త:** ఇంటి పన్ను, ఖాళీ స్థలం పన్ను చెల్లింపులపై 50 శాతం వడ్డీ మాఫీకి కేవలం నాలుగు రోజులు మాత్రమే గడువు ఉందని, పన్ను బకాయిల వడ్డీపై 50 శాతం రాయితీ పొందేందుకు మార్చి 31 చివరి తేదీ అని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలోని 13 క్యాష్ కౌంటర్లు అన్ని ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు అందుబాటులో ఉంటాయని, నగర పరిధి లోని 286 సచివాలయాల్లోనూ, ప్రతి సచివాలయంలో పన్ను చెల్లింపులకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సచివాలయం సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇంటి పన్ను, ఖాళీ స్థలాల పన్ను బకాయిలు ఉన్న వాళ్ళందరూ వడ్డీపై 50 శాతం రాయితీతో పన్ను చెల్లించవచ్చని తెలిపారు.



# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి : ఎంపీడీఓ విజయలక్ష్మీ

**కొల్లిపర, మార్చి 27 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎంపీడీఓ విజయలక్ష్మి అన్నారు. గురువారం మండల కేంద్రం కొల్లిపర సచివాలయాన్ని ఆమె తనిఖీ చేసి రికార్డులు పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు.. సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ సచివాలయంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనలు పాటించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందేవిధంగా చూడాలన్నారు.




28-3Pg5.qxd:28-3Pg5.qxd 01/01/01 8:35 AM Page 1



# సభాసంప్రదాయాలు అక్కరలేదా?

## స్పీకర్ తీరుపై ఇండియా కూటమి నేతల ధ్వజం

### ఓంబిర్లాకు వినతిపత్రం ఇచ్చిన వివిధ పార్టీల నేతలు



**న్యూఢిల్లీ,మార్చి 27:** లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీని మాట్లాడేందుకు అవకాశం ఇవ్వడంలేదని కాంగ్రెస్‌ఎంపిలు అందరూ కలిసి స్పీకర్‌కు ఫిర్యాదుచేసిన వెనువెంటనే ఇండియా కూటమి నాయకులు కూడా ఓంబిర్లాను కలిసి గురువారం ఒకవినతిపత్రం అందచేసారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటరీ విధానాలను గౌరవించక పోవడంపై వీరంతా తమ వినతి పత్రంలో విమర్శించారు. కాంగ్రెస్ డిప్యూటీ నాయకుడు గౌరవ్ గగోయ్, సమాజ్‌వాదిపార్టీ ధర్మేంద్రయాదవ్, డిఎంకె ఎ రాజా, టిఎంసి కల్యాణ్ బెనర్జీ, ఎన్సీపీ సుప్రియా సులే తదితరులున్నారు. స్పీకర్‌ను కలిసిన తర్వాత గగోయ్ మీడియాతో మాట్లాడుతూ ఇండియా కూటమి నాయకులంతా కలిసి పార్లమెంటరీ విధానాలను ఉల్లంఘిస్తోందని విమర్శించారు.

వివిధ అంశాలనుప్రస్తావించిన బ్లాక్ నేతలు సభలో రాహుల్‌గాంధీ మాట్లాడే అవకాశం ఇవ్వక పోవడాన్ని కూడా ప్రస్తావించామని చెప్పారు. సభలో ఎప్పుడు ఎల్వోపీ లేచి నిలబడినా వారికి మాట్లాడే అవకాశం లభిస్తుందని, ఈ వ్యవస్థ షక్దర్ అండ్ కౌల్ పార్లమెంటరీ కార్యాచరణలో కూడా నమోదయిందని, అయితే ప్రస్తుతం ప్రభుత్వం పదేపదే ఎల్వోపీకి మాట్లాడే అవకాశం ఇవ్వడంలేదని ఎన్నోసార్లు విజ్ఞప్తులుచేసినా అవకాశం కూడా ఇవ్వడంలేదని ఇండియా కూటమి నేతలు ఆరోపించారు. వివాదాస్పదమైన అంశాల్లో చర్చించేందుకు ప్రతిపక్షనేత స్వరం వినేందుకు స్పీకర్ సుముఖంగా లేరని వారు విమర్శించారు. ఇండియాకూటమి, ప్రభుత్వం మధ్య కీలక అంశంగా నడుస్తున్న ఈ వివాదంపై కూటమి పార్టీలన్నీ కూడా రాహుల్‌గాంధీకి మద్దతుగా నిలిచాయి. స్పీకర్ అప్రజాస్వామిక పద్ధతిలో సభను కొనసాగిస్తున్నారని, ప్రతిపక్ష నేతను మాట్లాడనీయడంలేదని ఆరోపించిన సంగతి తెలిసిందే.

జీరో అవర్‌లో పార్లమెంటు విధివిధానాలకు కట్టుబడి ఉండాలని,సభ హుందా తనాన్ని పరిరక్షించాలని స్పీకర్ రాహుల్‌ను స్వల్పంగా మందలించిన సంగతి తెలిసిందే. ఈ సభలో తండ్రి కుమార్తె, తల్లికుమార్తె, భార్య భర్త అందరూ సభ్యులుగా ఉన్నారని, ఈక్రమంలో ప్రతిపక్షనేత రూల్ 349కి అనుగుణంగా నడుచుకోవాలని స్పీకర్ రాహుల్‌కు హితవు పలికారు. రాహుల్ మాట్లాడేందుకు ప్రయత్నిస్తుండగానే స్పీకర్ వెంటనే సభను వాయిదావేయడం ఇక్కడ చర్చనీయాంశంగా మారింది. అలాగేసభలో విపక్ష సభ్యులు మాట్లాడుతున్న వేళ మైక్రోఫోన్‌లను స్విఛాఫ్‌చేయడాన్ని కూడా కూటమి నాయకులు స్పీకర్‌వద్దప్రస్తావించారు. వారి అభిప్రాయాలు, ఆందోళనలు ఆన్‌రికార్డు వ్యక్తంచేసే వీలులేకుండా మైక్రోఫోన్లు కట్‌చేస్తున్నారన్నారు. అదే మంత్రులు, అధికార ఎంపిలు మాట్లాడుతుంటే మాత్రం వారికి అన్ని అనుమతులు ఇస్తున్నారని, ఏకపక్షంగా సభను నిర్వహించడం సభాసాంప్రదాయం కాదంటూ ఆరోపించారు. గడచిన ఆరేళ్లుగా లోక్‌సభకు డిప్యూటీ స్పీకర్‌ను నియమించకపోవడంపై స్పీకర్‌ను నిలదీసారు. 2019నుంచి డిప్యూటీ స్పీకర్‌పదవి ఖాళీగానే ఉందని, ఇది ఎంతమాత్రం సముచితం కాదని వారు గుర్తుచేసారు. సభ తటస్థ వైఖరితో కొనసాగేందుకు డిప్యూటీ స్పీకర్ పాత్ర ఎంతో కీలకం అవుతుందని ప్రభుత్వం ఇప్పటికీ ఎన్నిక నిర్వహించడంలో విఫలం అయిందన్నారు.

అలాగే బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో తీసుకున్న నిర్ణయాలు కూడా అమలుకురాక పోవడం పైనా స్పీకర్‌వద్ద ప్రస్తావించారు. సభలోప్రధాని ప్రకటన అంశం ముందుగా బిఎసిలో చేర్చిన అంశంకాదని గుర్తుచేసారు. ప్రస్తుత ప్రభుత్వంలో ఏకపక్షంగా సభా కార్యకలాపాలు జరుగుతున్నాయని, ఎలాంటి ముందస్తు సంప్రదింపులు కానీ, సమాచారం కానీ ఉండటంలేదన్నారు. గతవారంలో జరిగిన సభలోప్రధాని ప్రకటన ఇందుకు నిదర్శనం అని గగోయ్ చెప్పారు.

వాయిదా తీర్మానాలను విస్మరిస్తున్నారని, తిరసనకరిస్తున్నారని, ప్రైవేటు సభ్యుల బిల్లులు తీర్మానాలను కూడా తిరస్కరిస్తుండటాన్ని సభా మర్యాదగా భావించలేమని ఇండియా కూటమి సభ్యులు చెప్పారు. వాయిదా తీర్మానం ప్రవేశ పెట్టినపుడు స్పీకర్ ఎంపిల పేర్లు ప్రస్తావించి వారిని జాతీయ ప్రాధాన్యత కలిగిన అంశాలపై మాట్లాడేందుకు జీరో అవర్‌లో అనుమతిస్తారని, అందుకువిరుద్ధంగా ఇపుడు పూర్తిగా తిరస్కరించారన్నారు. ప్రైవేటు బిల్లుల్లో కూడా చర్చకు అనుమతించడంలేదని తరాలుగా వస్తున్న సాంప్రదాయాన్ని ప్రస్తుత సభ విస్మరించిందని అన్నారు. బడ్జెట్, గ్రాంట్లడిమాండ్‌పై చర్చల్లో కీలక మంత్రిత్వశాఖలను కూడా నిలిపివేస్తోందని ఆరోపించారు. 193వ నిబంధన ప్రకారం అత్యవసర ప్రజాప్రాధాన్యం కలిగిన అంశాలను ఎలాంటి ఓటింగ్‌లేకుండా చర్చకు అనుమతించాల్సి ఉండగా అలా కూడా జరగడంలేదన్నారు.



## భారత్‌లో పర్యటనకు పుతిన్ అంగీకారం!

### రష్యా విదేశాంగమంత్రి సెర్గీ లావ్రోవ్ వెల్లడి

**మాస్కో, మార్చి 27:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ త్వరలో భారత్‌లో పర్యటించనున్నారు. భారత్ పర్యటనకు రావాల్సిందిగా ప్రధాని నరేంద్రమోడీ చేసిన ఆహ్వానాన్ని తమ దేశాధినేత పుతిన్ అంగీకరించినట్లు రష్యా విదేశాంగశాఖ మంత్రి సెర్గీ లావ్రోవ్ వెల్లడించారు. 'రష్యా అండ్ ఇండియా: టువార్డ్ ఏ బైలాటరల్ అజెండా' పేరుతో రష్యన్ ఇంటర్నేషనల్ అఫైర్స్ కౌన్సిల్ (ఆర్ఐఎసి) నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో లావ్రోవ్ మాట్లాడుతూ.. ఈ పర్యటన కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. భారత ప్రధానిగా మూడోసారి బాధ్యతలు చేపట్టిన ప్రధాని మోడీ.. తొలి అంతర్జాతీయ పర్యటన రష్యాలో చేసిన విషయాన్ని లావ్రోవ్ గుర్తు చేశారు. ఇప్పుడు తమ వంతు వచ్చిందన్నారు. అయితే, పర్యటన తేదీలను మాత్రం ఆయన వెల్లడించలేదు.

ఇదిలా ఉంటే, ప్రధాని మోడీ గతేడాది జూలైలో రష్యాలో పర్యటించారు. ఐదేళ్ల వ్యవధి తర్వాత అక్కడ పర్యటించడం అదే తొలిసారి. అంతకు ముందు 2019లో రష్యాలోని వ్లాదివోస్టోక్ నగరంలో నిర్వహించిన ఆర్థిక సదస్సులో మోడీ పాల్గొన్న సంగతి తెలిసిందే.

ఇటీవల రష్యా పర్యటన సందర్భంగా భారత్‌కు రావాలని పుతిన్‌ను మోడీ ఆహ్వానించారు. అమెరికా నుంచి టారిఫ్‌ల ముప్పు, ఉక్రెయిన్–రష్యా యుద్ధం ముగింపునకు సంప్రదింపులు జరుగుతోన్న సమయంలో పుతిన్ భారత్‌లో పర్యటించనుండటం ప్రాధాన్యం సంతరించుకుంది.



## ఎర్రసముద్రంలో మునిగిన జలాంతర్గామి

### ఆరుగురు మృతి, మరో తొమ్మిది మందికి గాయాలు!

**కైరో, మార్చి 27:** ఈజిప్టు తీర నగరమైన హుర్ఘడలో ఎర్ర సముద్రంలో పర్యాటకుల జలాంతర్గామి మునిగిపోయింది. ప్రమాద సమయంలో సబ్‌మెరైన్‌లో దాదాపు 40 మంది ఉండగా వీరిలో ఆరుగురు మృతి చెందినట్లు తెలిసింది. మరో తొమ్మిది మందికి గాయాలు కాగా వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. నౌకాశ్రయం సమీపంలోనే ఈ ఘటన చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. హుర్ఘడ నగరం పర్యాటకానికి ఎంతో ప్రసిద్ధి. ఇక్కడి బీచ్‌లు, పగడపు దిబ్బలు పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తుంటాయి. దీంతో పర్యాటక జలాంతర్గాములు ఇక్కడ సేవలందిస్తుంటాయి. ఇందులో సింద్‌బాద్ అనే టూరిస్ట్ సబ్‌మెరైన్ కూడా ఒకటి. సముద్రంలో 25 మీటర్ల లోతువరకు పర్యాటకులను అనుమతిస్తుంటారు. తాజా ప్రమాదంపై సదరు సంస్థ స్పందిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఇటువంటి జలాంతర్గాములు 14 మాత్రమే ఉన్నాయని, వాటిలో రెండు తమవేనని పేర్కొంది.

## పాక్ జైల్లో భారత్ మత్స్యకారుడి ఆత్మహత్య!

**ఇస్లామాబాద్, మార్చి 27:** కారాగారంలో మగ్గిపోతున్న భారత్‌కు చెందిన ఓ మత్స్యకారుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బాత్‌రూమ్‌లో ఉరివేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు. జైలు సూపరింటెండెంట్ ఈ విషయాన్ని వెల్లడించినట్లు సమాచారం. భారత్, పాకిస్తాన్ జలసరిహద్దులపై సరిగా అవగాహన లేకుండా చేపల వేటకు వెళ్లి అక్కడి అధికారులకు చిక్కినవారు ఎంతో మంది ఉన్నారు. అదేవిధంగా భారత్‌కు చెందిన మత్స్యకారుడు గౌరవ్‌రామ్ ఆనంద్‌ను (52) 2022లో అదుపులోకి తీసుకున్నారు.

అతడిని అరెస్టు చేసి కరాచీ జైల్లో ఉంచారు. నాటి నుంచి అతడు అక్కడి కారాగారంలోనే మగ్గిపోతున్నాడు. అయితే బాత్‌రూమ్‌లోకి వెళ్లిన మత్స్యకారుడు తాడుతో బలవన్మరణానికి పాల్పడ్డాడు. అతడు ఎంతసేపటికి బయటికి రాకపోవడంతో అనుమానించిన జైలు అధికారి లోపలికి వెళ్లి చూడగా అప్పటికే అతడు ప్రాణాలో కోల్పోయాడు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. చట్టపరమైన ప్రక్రియ పూర్తి చేసేంతవరకు మృతదేహాన్ని కోల్డ్ స్టోరేజ్‌లో ఉంచనున్నట్లు పాక్ అధికారులు తెలిపారు.

కాగా గత నెలలో తమ కారాగారంలో ఉన్న 22మంది మత్స్యకారులను పాక్ ప్రభుత్వం విడుదల చేసిన సంగతి తెలిసిందే. వారి శిక్షాకాలం పూర్తికావడంతో కరాచీలోని మాలిర్ కారాగారంనుంచి విడుదల చేసింది. మత్స్యకారులు సరిహద్దులను సరిగా గుర్తించకపోవడంతో ఇరువైపులా ఈ అరెస్టులు జరుగుతున్నాయి.

ఇదిలా ఉంటే జనవరి 1న ఇరుదేశాల ఖైదీల జాబితా మార్పిడి జరిగింది. పాకిస్థాన్‌లో 266 మంది భారత ఖైదీలున్నారు. భారత జైళ్లలో మొత్తం 462 మంది పాకిస్థానీయులు ఉన్నట్లు మనదేశ జాబితా పేర్కొంది.

## మొబైల్‌ఫోన్లలోనే అగ్రనేతల దౌత్యం!



**పారిస్, మార్చి 27:** ప్రపంచనాయకులమధ్య మొబైల్‌ఫోన్లు కొత్త దౌత్యమార్గాలకు ద్వారాలు తెరుస్తున్నాయి. నేరుగా సంభాషణలకు ఆకస్మిక కాల్స్‌కు వేగంగా చర్చలు జరిపేందుకు ఇవి ఉపయోగపడుతున్నాయని మేక్రాన్ సహాయకులు ఒకరు తెలిపారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు సుమారు ప్రతిరోజు ఒక్కసారైనా జెలెన్‌స్కీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో సంభాషిస్తున్నట్లు చెప్పారు. బ్రిటన్ ప్రధాని స్టార్మర్‌పరిస్థితి కూడా ఇలాగే ఉంది. మొబైల్‌ఫోన్ దౌత్యంతో భౌగోళిక రాజకీయాలో సాంప్రదాయ రాయబారులపని తగ్గిపోయింది. ట్రంప్ శ్వేతసౌధంలో అడుగుపెట్టాక నేతలమధ్య మొబైల్‌ఫోన్ సంభాషణలు పెరిగిపోయాయి. టెలిఫోన్‌లో నాయకులు మాట్లాడాలంటే ముందు వారి సహాయకులు చాలాముందుగానే ఏర్పాట్లు చేసేవారు. ఇపుడు అవి తగ్గిపోయాయి. రోజుకు ఒకసారైనా ట్రంప్ తనతో మాట్లాడతారని ఇటీవలే ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ తెలిపారు. కొన్ని సందర్భాల్లో తాను మీటింగ్‌ల్లో ఉన్నా వాటిని త్వరగా ముగించి తనతో మాట్లాడాలని ఒత్తిడిచేస్తారని కూడా ఆయన చెప్పారు. వాస్తవానికి నాయకులు మొబైల్‌లలో మాట్లాడుకోవడం కొత్తేమీ కాదు. కానీ ట్రంప్ నేరుగా ఆవలి నేతతో మాట్లాడటానికి ష్టపడతారు. గతంలో బైడెన్ మాత్రం సాంప్రదాయ టెలిఫోన్ కాల్స్‌కే ప్రాధాన్యం ఇచ్చేవారు. యుద్ధం ప్రారంభ సమయంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా వేగంగా నాయకులతో మాట్లాడేందుకు ఇదే విధానం వాడేవారు.

దేశాధినేతలు మొబైల్స్‌లో నేరుగా సంభాషించుకని ఆ వివరాలను సహాయకులకు చెప్పకపోతే చర్చల్లో వచ్చిన అంశాలు మరుగునపడిపోవడమే నిర్లక్ష్యానికి గురవడమో జరుగుతుందని దౌత్యరంగ నిపుణులు పేర్కొంటున్నారు. కొన్నాళ్లక్రితం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మీడియా మీట్‌లో మాట్లాడుతుంటే ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్‌నుంచి కాల్‌వచ్చింది. కొద్దిసేపు పక్కకువెళ్లిమాట్లాడి ఓపావుగంట తర్వాత చేస్తానని తిరిగి మీడియామీట్‌లో పాల్గొన్నారు. తాను రోజుకు ఒక్కసారైనా మేక్రాన్‌తో మాట్లాడతానని ఉక్రెయిన్ అధ్యక్షుడుజెలెన్‌స్కీ చెప్పారు. దీన్నిబట్టిచూస్తే అగ్రనేతలమధ్య మొబైల్ సంభాషణలతో దౌత్యబంధంమరింత పటిష్టం అవుతున్నదని నేరుగాసంభాషించేందుకు మరింతగా దోహదంచేస్తోందని దేశాధినేతలు పేర్కొంటున్నారు.

## 2వేల వీసా అపాయింట్‌మెంట్లు రద్దుచేసిన అమెరికా!




**న్యూఢిల్లీ, మార్చి 27:** భారత్‌లోని అమెరికా దౌత్యకార్యాలయం రెండువేల వీసా అపాయింట్‌మెంట్లను రద్దుచేస్తున్నట్లు ప్రకటించింది. మోసపూరిత కార్యకలాపాలతో సంబంధం ఉండటంతో ఈనిర్ణయం తీసుకున్నట్లు చెప్పింది. అపాయింట్‌మెంట్ వ్యవస్థలో ఒక భారీ లోపాన్ని గుర్తించామని దౌత్యకార్యాలయం ప్రకటించింది. ఇవిమొత్తం బాట్స్‌ద్వారా వచ్చినట్లు గుర్తించామని వివరించింది. ఎక్స్ పోస్టులో దౌత్యకార్యాలయం ఇతర వివరాలను కూడా వెల్లడించింది. బాట్స్‌చేసిన 2వేల వీసా అపాయింట్‌మెంట్‌లు భారత్‌లో కాన్సులర్ బృందం రద్దుచేస్తోంది. మా షెడ్యూలింగ్ విధానాలు ప్రభావితంచేసే ఏజెంట్స్, ఫిక్సర్లను ఎంతమాత్రం సహించబోమని ఈ అపాయింట్‌మెంట్లను రద్దుచేయడంతోపాటు అనుబంధ ఖాతాలకు షెడ్యూలింగ్ అధికారాలను కూడా సస్పెండ్ చేస్తున్నట్లు వెల్లడించింది. మోసాల నిర్మూలనకు మా ప్రయత్నాలు నిరంతరం కొనసాగుతాయని వాటిని ఎంతమాత్రం అనుమతించబోమని అన్నారు. అమెరికా బిజినెస్, విజిటర్స్, బీ1, బీ2 స్టూడెంట్ వీసాలకు అపాయింట్‌మెంట్లకోసం సుదీర్ఘ సమయం వెయిటింగ్ ఉంటుందన్న విషయం తెలిసిందే. ఏజెంట్లకు డబ్బులు చెల్లిస్తేమాత్రం కేవలం నెలరోజుల్లోనే అపాయింట్‌మెంట్లు లభించడం పర్యాటకరంగంలో సర్వసాధారణం. ఇందుకోసం ఒక్కోవీసా దరఖాస్తుదారుడినుంచి 30 వేలనుంచి 35వేలవరకూ ఏజెంట్లు వసూలుచేస్తారు. తమ కుమారుడు అమెరికా యూనివర్సిటీలోచేరేందుకు సొంతంగా అపాయింట్‌మెంట్ ప్రయత్నిస్తే సాధ్యంకాలేదని, అదే ఏజెంట్‌కు 30వేలు చెల్లిస్తే వెంటనే వచ్చిందని ఒక వ్యక్తి చెప్పడం లోపాలను స్పష్టంచేస్తోంది. దరఖాస్తుదారుడు సొంతంగా అప్లికేషన్ పంపిస్తే సమీపకాలంలో అపాయింట్‌మెంట్ తేదీలు ఉండవు. కానీ ఏజెంట్లుకొన్ని రకాల ప్రత్యేకమైన బాట్స్‌ను వినియోగించి స్లాట్లను బ్లాక్‌చేస్తారు. 2023లో బీ1, బీ2 అపాయింట్‌మెంట్ల 999 రోజుల మార్పును చూపించింది. దీనితో భారతీయ దరఖాస్తుదారులకోసం ఫ్రాంక్‌ఫర్ట్, బ్యాంకాక్ ఇతరప్రదేశాల్లో అమెరికా అపాయింట్‌మెంట్లను తెరిచింది. మూడేళ్లక్రితంవరకూ వీసా వెయిటింగ్ సమయం చాలా ఎక్కువగా ఉందని భారత ప్రభుత్వం అమెరికా దృష్టికి తీసుకెళ్లింది. దీనిపై సీరియస్‌చర్యలు తీసుకన్న అమెరికా ప్రభుత్వం గణనీయంగా వెయిటింగ్ పీరియడ్‌ను తగ్గించింది. ఇపుడు బాట్స్ వినియోగాన్ని అడ్డుకోవడంపై దృష్టిపెట్టింది.

## మనిషికి పంది కాలేయం.. చైనా డాక్టర్ల ఘనత!



**బీజింగ్, మార్చి 27:** వైద్య రంగంలో మరో అరుదైన ప్రయోగం. బ్రెయిన్ డెడ్ అయిన మనిషి శరీరంలో పంది కాలేయాన్ని అమర్చారు. ఈ మేరకు చైనా వైద్యులు ప్రకటించారు. భవిష్యత్తులో రోగుల ప్రాణాలు కాపాడేందుకు ఈ ప్రయత్నం దోహదపడుతుందని భావిస్తున్నట్లు తెలిపారు. మానవ శరీరంలోకి సరిపోయేలా జన్యు సవరణలు చేసిన ఓ పంది కాలేయాన్ని వైద్యులు సేకరించారు. బ్రెయిన్ డెడ్ అయిన మానవ శరీరంలోకి దాన్ని మార్పిడి చేశారు. గతంలోనూ అమెరికా వైద్యులు పంది మూత్రపిండాలు, గుండెను విజయవంతంగా అమర్చారు. అయితే.. ప్రపంచవ్యాప్తంగా కాలేయ దాతలకు భారీగా డిమాండ్ పెరుగుతోంది. ఈ పరిణామాల దృష్ట్యా వైద్యులు మానవులకు ఈ సమస్య నుంచి ఉపశమనం కల్పించేందుకు పరిశోధనలు చేస్తున్నారు.

'జన్యు సవరణలు చేసిన పందుల అవయవాలను.. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు తాత్కాలిక ఉపశమనాన్ని కల్పించే అవకాశం ఉంటుంది. మళ్లీ మానవ కాలేయ దాత దొరికేంతవరకు ఆ రోగికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉపయోగపడుతుంది. 10 రోజులపాటు ఆ వ్యక్తి వైద్యుల పర్యవేక్షణలో ఉంటారు. పంది కాలేయం పనితీరు.. మానవ శరీరం ప్రతిస్పందనను మా వైద్య బృందం పరిశీలిస్తుంది. ఇప్పటివరకు కాలేయం పనితీరు సక్రమంగా జరుగుతోంది' అని చైనాలోని జియాన్‌లో నాల్గో మిలిటరీ మెడికల్ యూనివర్సిటీ వైద్యులు తాజా ప్రకటనలో పేర్కొన్నారు. కాలేయ సంబంధ వ్యాధులతో బాధపడేవారికి ఈ ప్రయోగం ఎంతో మేలు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో ఓ వ్యక్తికి అమెరికా వైద్యులు పంది గుండెను విజయవంతంగా అమర్చారు. సర్జరీ తర్వాత అతడు 40 రోజుల వరకు బాగానే ఉన్నాడు. తర్వాత ఆ గుండె వైఫల్యం చెందడంతో మృతి చెందాడు. ఈ విషయాన్ని యూనివర్సిటీ ఆఫ్ మేరీల్యాండ్ స్కూల్ ఆఫ్ మెడిసిన్ అధికారికంగా ప్రకటించింది. తాజాగా చైనా వైద్యులు చేసిన ఈ ప్రయత్నాలు ఎంతవరకు ఫలిస్తాయనే అంశం ఆసక్తికరంగా మారింది.

## ఇయు, కెనడా చేతులు కలిపితే మరింత భారీగా సుంకాలు

### హెచ్చరించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

**వాషింగ్టన్, మార్చి 27:** తమ దేశ ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీయడానికి ఐరోపా సమాఖ్య, కెనడా చేతులు కలిపితే మరింత భారీగా టారిఫ్‌లను విధిస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ప్రస్తుతం ప్రకటించిన మొత్తం కంటే చాలా ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. అమెరికా దిగుమతి చేసుకొనే ఆటోమొబైల్స్‌పై 25 శాతం సుంకాన్ని ఆయన ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక ట్రంప్ నిర్ణయంపై ఐరోపా సమాఖ్య అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయెన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. 'ఈ నిర్ణయం వ్యాపారాలకు ఏమాత్రం మంచిదికాదు.. వినియోగదారుల కోణంలో దారుణమైంది' అని విమర్శించారు. మరోవైపు కెనడా ప్రధాని మార్క్ కార్నీ కూడా ట్రంప్ నిర్ణయాన్ని తప్పుపట్టారు. కెనడా కార్మికులపై ప్రత్యక్షదాడిగా పేర్కొన్నారు. దీనికి సంబంధించి ప్రతీకరా చర్యలను తాము పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు.

మరోవైపు ఐరోపా సమాఖ్య తన ప్రతిఘటన నిర్ణయాలను ఏప్రిల్ మధ్య వరకు వాయిదా వేసింది. వీటిల్లో అమెరికా బర్బన్‌పై 50 శాతం సుంకాల విధింపు కూడా ఉంది. ఈ నిర్ణయం అమలుచేస్తే.. తాము ఐరోపా వైన్లు, ఆల్కహాల్‌పై 200 శాతం పన్ను విధిస్తామని ట్రంప్ హెచ్చరించారు. ఏప్రిల్ 3వ తేదీ నుంచి ఆటోమొబైల్స్ దిగుమతులపై అదనపు సుంకాల నిర్ణయం అమల్లోకి రానుంది. దీంతో అమెరికాలోకి దిగుమతి అయ్యే కార్లు, తేలికపాటి ట్రక్కుల ధరలు పెరగనున్నాయి.

## ఉక్రెయిన్‌పై యుద్ధానికి మరో 3 వేల మంది ఉత్తరకొరియా సైనికులు

**కీవ్, మార్చి 27:** రష్యా తరపున ఉక్రెయిన్‌పై యుద్ధం చేయడానికి ఉత్తరకొరియానుంచి మరోమూడువేల మంది సైనికులను పంపించినట్లు దక్షిణకొరియా సైనిక విభాగం గురువారం వెల్లడించింది. ఉత్తరకొరియా అధినేత కిమ్‌జోంగ్ ఉన్ తమ దేశంలో పర్యటించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు రష్యా విదేశాంగశాఖ సహాయ మంత్రి ఆండ్రీ రూడెంకో తెలిపారు. ఇప్పటికే రష్యా తరపున పోరాడేందుకు 11 వేలమందిని కిమ్ ప్రభుత్వం పంపించింది. వీరిలో నాలుగువేల మందికిపైగా మరణించడమో గాయపడటమో జరిగిందని దక్షిణకొరియా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ వెల్లడించారు. కేవలం సైన్యమే కాదు పెద్ద మొత్తంలో షార్ట్‌రేంజ్ బాలిస్టిక్ క్షిపణులను కూడా రష్యాకు తరలించింది. దీనితోపాటు 220కిపైగా 170 ఎంఎం, 240 ఎంఎం శతఘ్ను లను కూడా మాస్కోకు పంపించిందని ఆయన తెలిపారు. అదేసమయంలో రష్యా అత్యాధునిక స్పేస్, ఉపగ్రహ సాంకేతికతను ఉత్తరకొరియాతో పంచుకుంటున్నదని అమెరికా వర్గాలు ఇప్పటికే తెలిపాయి. ప్యాంగ్‌యాంగ్ సేనలకు ఆయుధ వినియోగం శిక్షణ కూడా మాస్కో అందచేస్తోంది. ఉత్తరకొరియా అధినేత కిమ్‌జోంగ్‌ఉన్ సమ క్షంలో నేడు ఆత్మాహుతి డ్రోన్లను పరీక్షించారు. కృత్రిమ మేధతో ఇవి పనిచేస్తాయని పేర్కొ న్నాయి. తమ సేనల డ్రోన్ల సామర్థ్యాన్ని కిమ్ తనిఖీచేసినట్లు వెల్లడించాయి. ఈ సందర్భంగా మానవ రహిత విమానాలు నిర్దేశిత లక్ష్యాలను ఛేదించాయి. తమ దేశ అత్యాధునిక డ్రోన్లు శత్రువులపై నిఘా వేయడంతోపాటు భూమి సముద్రంపై దాడులు చేయగలవని కెసిఎన్ఎ సంస్థ ప్రకటించింది. ఇప్పటికే ఉత్తరకొరియా ఎయిర్‌బార్న్ ఎర్లీ వార్నింగ్ ఎయిర్‌క్రాఫ్ట్‌ను కూడా తయారు చేసింది. ఇది ఆదేశరక్షణ సామర్థ్యం గణనీయంగా పెంచింది. రష్యాకు చెందిన ఐఎల్ 76 విమానాన్నే ఎర్లీవార్నింగ్ వ్యవస్థ అమర్చేందుకు వాడినట్లు నిపుణులు చెపుతున్నారు.

## కన్నడ నటి రన్యారావు బెయిల్ పిటిషన్ నిరాకరణ

### ఈ కేసులో మరో వ్యక్తిని అరెస్టు చేసిన అధికారులు!



**బెంగళూరు, మార్చి 27:** బంగారం స్మగ్లింగ్ కేసులో అరెస్టయిన కన్నడ నటి రన్యారావు బెయిల్ పిటిషన్‌పై బెంగళూరులోని సెషన్స్ కోర్టు విచారణ చేపట్టింది. ఆమెకు బెయిల్ మంజూరుచేసేందుకు న్యాయస్థానం నిరాకరించింది. ప్రస్తుతం తమ కస్టడీలో ఉన్న రన్యారావును అధికారులు విచారిస్తున్నారు. అయితేబెయిల్ కోసం ఆమె హైకోర్టును ఆశ్రయించే అవకాశం ఉన్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

రన్యారావు కేసులో మరో వ్యక్తిని అధికారులు తాజాగా అరెస్టు చేశారు. రన్యారావు కేసులో మరో వ్యక్తిని అధికారులు తాజాగా అరెస్టు చేశారు. సాహిల్ జైన్ అనే వ్యక్తి గోల్డ్ డీలర్‌గా వ్యవహరించాడు. నటి అక్రమంగా బంగారాన్ని రవాణా చేసేందుకు ఇతడు సహకరించాడు. అంతేకాకుండా గతంలోనూ రెండుసార్లు ఆమెకు సహాయం చేశాడని డిఆర్ఐ అధికారుల దర్యాప్తులోతేలింది. అందుకు సంబంధించిన ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. కాగా దుబాయ్ నుంచి అక్రమంగా 14కేజీలకు పైగా బంగారం తరలిస్తుండగా ఎయిర్‌పోర్టులో రన్యారావును అధికారులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో మరో నిందితుడు తరుణ్ రాజ్‌కు ఆమె ఆర్థిక సహాయం చేసినట్లు డిఆర్ఐ విచారణలో తేలింది. ఆమె పంపిన డబ్బుతోనే నిందితుడు దుబాయ్ నుంచి హైదరాబాద్ వెళ్లాడని కోర్టుకు తెలిపారు. అంతేకాకుండా బ్యాంకాక్, జెనీవాలకు బంగారాన్ని అక్రమంగా రవాణా చేసేవారని పేర్కొంది. తరుణ్ రాజ్‌దుబాయ్ వెళ్లినరోజే తిరిగి వచ్చే వాడని ఆరోపించింది. తరుణ్‌రాజ్, రన్యారావు స్నేహితులని, వీరిద్దరూ2023లో దుబాయ్‌లో విరా డైమండ్స్ ట్రేడింగ్ ఎల్ఎల్‌సి అనే ట్రేడింగ్ కంపెనీని స్థాపించారని, నాటి నుంచి వ్యాపార భాగస్వాములుగా కొనసాగుతూ దీనిని నిర్వహిస్తున్నారని తెలిపింది. ఇప్పటివరకు ఈకేసులో ముగ్గురిని అధికారులు అరెస్టుచేశారు. తరుణ్ రాజ్‌ను ఎ2గా మరో వ్యాపారి అయిన సాహిల్ జైన్ ఏ3గా కస్టడీలోకి తీసుకున్నారు. బంగా రాన్ని కొనుగోలు చేసేందుకు ఆమె హవాలా మార్గాల ద్వారా నగదు బదిలీ చేసినట్లు రన్యా రావు అంగీకరించారని ఇటీవల న్యాయస్థానంలో డిఆర్ఐ తెలిపింది. ఈ క్రమంలోనే మరోసారి విచారణ జరిపిన న్యాయస్థానం ఆమె బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించింది.

# వివిధ కారణాలతో ఖాళీ అయిన స్థానిక సంస్థల స్థానాలకు ఎన్నికలు

**విజయవాడ, మార్చి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో వివిధ కారణాలతో ఖాళీ అయిన స్థానిక సంస్థల స్థానాలకు గురువారం ఎన్నికలు జరిగాయి, ఇందు కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపీపీలు, సర్పంచ్, ఉప సర్పంచ్ ఎన్నికలు పలు ప్రాంతాల్లో ఉత్రికత ఉద్రిక్తత ఎర్పడినా పోలీసులు పరిస్థితులను అదుపుచేసారు. 28 ఎంపీపీలు 23 వైస్ ఎంపీపీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రధానంగా కూటమి వైకాంగ్రెస్‌పార్టీ మధ్య పోటీ నెలకొంది. ఉమ్మడి కడప జడ్పీచైర్మెన్ గా వైకాంగ్రెస్‌పార్టీకి చెందిన రామగోవింద రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ ప్రకటించారు. ఒకే నామినేషన్ రావడంతో ఎన్నికైనట్లు కలెక్టర్ వెల్లడించారు. కడప పరిషత్ చైర్మన్ పదవికి తాము పోటీ చేయడం లేదని టీడీపీ కూటమి ప్రకటించింది. దీంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో జడ్పీ చైర్మన్‌గా రామ గోవిందరెడ్డి చేత కలెక్టర్ ప్రమాణస్వీకారం చేయించారు. పశ్చిమగోదావరి అత్తిలిలో ఎంపీపీ ఎన్నిక సందర్భంగా ఉద్రిక్తత నెలకొంది. టీడీపీ కూటమి, వైకాంగ్రెస్ పార్టీ నేతల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. వైసీపీకి చెందినవారు కారుమూరి నివాసం నుండి ఎంపీటీసీలతో వెళుతుండగా అక్కడ వారిని టీడీపీ కూటమి నేతలు అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగి ఉద్రిక్తతకు దారితీసింది. కాగా మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికకు అధికారులు ఏర్పాట్లు చేశారు. చిత్తూరు జిల్లా: కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలం ఎంపీపీ ఎన్నికలో ఉత్కంఠత నెలకొంది. గతంలో ఎంపీపీగా ఉన్న శాంతకుమారి మరణంతో ఇక్కడ ఎంపీపీ ఎన్నిక జరుగుతోంది 2021లో జరిగిన స్థానిక సంస్థల ఎంపీటీసీ ఎన్నికల్లో అప్పటి వైసీపీ ప్రభుత్వం అనుసరించిన విధానాలతో ఒక్క ఎంపీటీసీ కూడా టీడీపీకి దక్కలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైకాంగ్రెస్‌పార్టీకి సంబంధించిన కొంతమంది ఎంపీటీసీలు టీడీపీలో చేరారు. ఇప్పుడు ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో ఎవరు ఎంపీపీగా ఎన్నిక అవుతారన్న ఉత్కంఠత కలిగిం, ఇంది.. ఎన్టీఆర్ జిల్లా నందిగామ ఎంపీపీ స్థానం మళ్ళీ వైకాంగ్రెస్‌కే దక్కింది. ఇక్కడ టీడీపీ పోటీ చేయలేదు. కైకలూరు వైస్ ఎంపీపీ ఎన్నిక జరుగుతోంది. ప్రధానంగా టీడీపీ కూటమి, వైసిపి మధ్య పోటీ నెలకొంది. మొత్తం 22 మంది ఎంపీటీసీలకు ఒకరు మరణించగా, మరొకరు రాజీనామా చేయగా 20 మంది మధ్య పోటా పోటీ నెలకొంది. కూటమికి పది వైసీపీకి పది మంది ఉండటంతో పోటీ ఉత్కంఠతగా మారింది. ఎన్నిక జరిగే ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు 144 సెక్షన్ అమలు చేశారు. సబ్బవరం మండలం, నారపాడులో వైస్ ఎంపీపీ ఎన్నిక జరుగుతోంది.




ఫోక్స్ యాక్టుకు సంబంధించిన స్టాటిస్టిక్స్ యాప్ షేప్ పుస్తకాలను సభలో ఆవిష్కరిస్తున్న రాష్ట్ర హోం మంత్రి అనిత, రాష్ట్ర డిజిపి

# సిసి కెమెరాలు, డ్రోన్‌లతో నేరస్తుల భరతం పడతాం : మంత్రి అనిత

## - జగ్గయ్యపేట సర్కిల్‌లో 509 సిసి కెమెరాల ఏర్పాటు

**జగ్గయ్యపేట, మార్చి 27, ప్రభాతవార్త :** ఆంధ్ర రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో క్లోజ్డ్ సర్క్యూట్ కెమెరాలు (సిసి కెమెరాలు), డ్రోన్ కెమెరాలను ఏర్పాటుతో డ్రోన్ కెమెరాలతో నేరస్తుల భరతంపడతాం మంటూ రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అసాంఘిక శక్తులకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణ శివారులోని బి కన్వెన్షన్ హాలులో గురువారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 509 సిసి కెమేరాల ఫైలెట్ ప్రాజెక్టును మంత్రి అనిత రాష్ట్ర డిజిపి హరీష్‌కుమార్, స్థానిక ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), ప్రభుత్వవిప్-నందిగామ ఎంఎల్ఏ తంగిరాల సౌమ్య, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, సిటి కమిషనర్ రాజశేఖరబాబులతో కలిసి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో హోం మంత్రి అనిత ప్రసంగించారు. సిసి కెమేరాల ఏర్పాటు ద్వారా ప్రతి గ్రామంలో ప్రజలకు రక్షణ కల్పిస్తామన్నారు. జగ్గయ్యపేటలో 509 కెమేరాలను ఏర్పాటు చేయటం గొప్ప విషయమంటూ స్థానిక ఎంఎల్ఏ రాజగోపాల్‌ను అభినందించారు. అదే స్ఫూర్తితో తన నియోజకవర్గం పాయకరావుపేటలో కూడా సిసి కెమేరాలను విస్తరింపజేయనున్నట్లు ప్రకటించారు. ఇప్పటి వరకు వెయ్యి సిసి కెమేరాలు, 28 డ్రోన్‌లను ఏర్పాటుచేశామన్నారు. ప్రతి ఇంటిలో ఫ్రిజ్, ఏసిలతోపాటు సిసి కెమేరా ఉండాలన్నారు. సిసి కెమేరాలు, డ్రోన్ల ప్రయోగంతో నేరస్థులు చెల్లాచెదురవుతున్నారన్నారు. విజయనగరంలోని ఒక లారీ ట్యాంక్ లోపల కూర్చొని పేకాట ఆడుతున్న విషయం డ్రోన్ కెమేరా పసిగట్టటంతో జూదరులు పోలీసులకు దొరికిపోయారన్నారు. నేర నియంత్రణలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని, ప్రతి ఇల్లు, దుకాణంలలో కూడా సిసి కెమేరాలను ఏర్పాటుచేసుకోవటం ద్వారా నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుందన్నారు. గత ప్రభుత్వ నిర్వాకం కారణంగా పోలీసు వ్యవస్థ నిర్వీర్యమైందని విచారం వ్యక్తపర్చారు. రాష్ట్రంలో మద్యం, డ్రగ్స్, గంజాయి, పేకాట వంటి అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపుతున్నామన్నారు. ప్రతి ఒక్కరూ బైక్ నడిపే సందర్భాల్లో తప్పకుండా హెల్మెట్ ధరించాలని, సెల్‌ఫోన్‌ను జాగ్రత్తపర్చుకున్నట్లు, జీవితాన్ని కాపాడుకునేందుకు హెల్మెట్ వాడాలన్నారు. పోలీసులు పట్టుకున్న సందర్భాలలో ఎంఎల్ఏలు ఫైరవీలు చేయవద్దని కోరుతూ వేదికపై ఉన్న స్థానిక ఎంఎల్ఏ రాజగోపాల్‌ను కూడా ఫైరవీ చేయవద్దని సూచించారు. ఫోక్స్ యాక్టుకు సంబంధించిన స్టాటిస్టిక్స్ యాప్ షేప్ పుస్తకాలను సభలో ఆవిష్కరించారు. నేర నియంత్రణలో సిసి కెమేరాల పాత్ర కీలకమైందని స్థానిక ఎంఎల్ఏ రాజగోపాల్ అన్నారు. నేర నియంత్రణలో ప్రజలు సహకరించాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ పోలీస్ క్వార్టర్స్ శిధిలావస్థలో ఉన్నాయని, వాటిని పునర్నిర్మించాలని మంత్రిని కోరారు. సిటి కమిషనర్ రాజశేఖరబాబు మాట్లాడుతూ ఎన్‌టిఆర్ జిల్లా పరిధిలో ఇంత వరకు 2,500ల సిసి కెమేరాలు ఏర్పాటుచేవామన్నారు. ప్రభుత్వవిప్ తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ఈప్రాజెక్టును నందిగామ ప్రాంతంలో కూడా ఇదే స్ఫూర్తితో ఏర్పాటుచేస్తామన్నారు. కాగా సభానంతరం ఎంఎల్ఏ రాజగోపాల్ నివాసానికి వెళ్ళిన మంత్రి అనిత రాజగోపాల్ మాతృమూర్తి సంవత్సరిక కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు.

# మనసును నియంత్రించటం కోసం సాధన అవసరం

## పురాతన ఆలయాన్ని జీర్ణోద్ధరణ చేయటం మంచిది: కంచి స్వామి



తంగేళ్ళ పాలెం సభలో మాట్లాడుతున్న కంచికామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి

**తొట్టంబేడు, మార్చి 27 ప్రభాతవార్త** 'వాయువును నియంత్రించటం ఎంత కష్టమో మనస్సును నియంత్రించటం కూడా అంతే కష్టమని అందుకు ఎంతో సాధన అవసరమని కంచికామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్రసరస్వతి అన్నారు. గురువారం శ్రీకాళహస్తికి సుమారు 4 కిలో మీటర్ల దూరంలోని గిరి సుత సమేత నీలకంఠేశ్వరస్వామి పురాతన శిధిల ఆలయాన్ని స్వామి సందర్శించారు. మాజీ శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు అభ్యర్థన మేరకు స్వామి గ్రామాన్ని సందర్శించారు. ఘనస్వాగతం: కంచిస్వామి శంకరవిజయేంద్ర సరస్వతి తంగేళ్ళ పాళెం గ్రామానికి రాగా గ్రామంలో పండగ వాతావరణం చోటు చేసుకుంది. ఎప్పుడూ క్వారీల్లో శబ్దాలతో సతమతమయ్యే ప్రజలకు స్వామి రాకతో మేళ తాళాలు, మంగళవాయిద్యాదలు, తప్పెట్ల మోతతో దద్దరిల్లింది. స్వామి రాకతో గ్రామంలో మామిడి తోరణాలు, అరటి చోట్లతో శోభాయమానంగా తిర్చి దిద్దారు. వేదపండితులు వేద మంత్రాలను చదువుతుండగా స్వామి రాకతో గ్రామం పునీతమైనట్లు గ్రామస్థులు భావించారు. స్వామికి నిమ్మకాయల మాలలను అలంకరింపజేసారు. అలాగే పూల మాలలతో ముంచెత్తారు కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి మాజీ శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు అభ్యర్థన మేరకు సుమారు వెయ్యి సంత్సరాల నాటి శిధిలమైన గిరిసుత నీలకంఠేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ స్వామి గోపూజలను నిర్వహించి, గోవులకు ఆహారాన్ని అందించారు. తరువాత ఆలయ పరిసరాలను పరిశీలించారు. అక్కడ ఉన్న చారిత్రక ఆధారాలతో ఆలయ నిర్మాణం శైలి పరిస్థితిని గమనించిన స్వామి ఇది ఎంతో మహిమాన్వితమైన ఆలయమని దీని స్థానంలో కొత్త ఆలయాన్ని నిర్మించటం కన్నా పునర్నిర్మాణమే మంచిదని సూచించారు. దాంతో వెంటనే ఆలయ మరమ్మత్తులకు భూమి పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభావేదికలో కంచికామకోటి పీఠాధిపతి చుట్టుపక్కల గ్రామస్థులను ఆశీర్వదించారు. తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయం పరిసరాల్లో ఎన్నో విశేషాలు దాగి ఉన్నాయని వివరించారు. నాడు కంచికామకోటి పీఠాధిపతి చంద్రశేఖర్ సరస్వతి పర్యటించిన ఈ ప్రాంతాల విశిష్టత ఇంతా అంత కాదన్నారు. ఇక్కడ శిధిలమైన ఆలయాన్ని తొలగించి కొత్త ఆలయాన్ని నిర్మించటం ఎంతో సులభమని అయితే అతి పురాతనమైన ఆలయాన్ని పునర్నిర్మించటం ఎంతో శ్రేష్టమన్నారు.

# నాలా చట్టం రద్దు పై త్వరలోనే విధివిధానాలు

## - నారెడ్కో ప్రతినిధులతో మంత్రి అనగాని సత్యప్రసాద్

**సచివాలయం, మార్చి 27, ప్రభాతవార్త :** నాలా చట్టం రద్దుపై త్వరలోనే విధివిధానాలను విడుదల చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. అభివృద్ధికి ఆటంకంగా ఉన్న నాలా చట్టాని రద్దుచేయాలని సీఎం చంద్రబాబు కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో ప్రకటించిన విషయం విధతమే.. ఈ నేపథ్యంలో రియాల్టీ సంస్థ అయిన నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (నారెడ్కో) ప్రతినిధులు గురువారం అమరావతిలోని సచివాలయంలో మంత్రి అనగాని సత్యప్రసాద్ ను కలసి ధన్యవాదాలు తెలిపారు. నాలా చట్టం రద్దు వెనుక మంత్రి అనగాని సత్యప్రసాద్ కృషి ఎంతో ఉందన్నారు. మంత్రి సత్యప్రసాద్‌కు దుశ్శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా వారితో మంత్రి అనగాని మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పుడూ డైనమిక్ నిర్ణయాలు తీసుకుంటారని, నాలా చట్టం రద్దు నిర్ణయం కూడా అందులో భాగమేనని చెప్పారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ లోభాగంగా ఈ సమస్య తన దృష్టికి వచ్చిన వెంటనే సీఎం వద్దకు తీసుకెళ్ళి త్వరగా నిర్ణయం తీసుకోగలిగామని చెప్పారు. నాలా చట్టం రద్దు పై విధివిధానాలు అతి త్వరలోనే వస్తాయని చెప్పారు.

# వేసవి తాపానికి దుర్గమ్మ ఆలయంలో భక్తులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ

**ఇంద్రకీలాద్రి, మార్చి 26, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ వారిని దర్శించుకోడానికి వచ్చే భక్తులకు ఉచితంగా మజ్జిగను పంపిణీ చేయనున్నట్లు ఆలయ ఇఒ కె రామచంద్ర మోహన్ తెలిపారు. వేసవి సందర్భంగా ఎండవేడిమినుండి కాపాడుకోడానికి వీలుగా వైట్‌కూలింగ్ పెయింట్‌ను భక్తులు తిరుగాడే రాజగోపారం, పాత రాజగోపురం తదితర ఆలయంలోని ముఖ్య ప్రాంతాల్లో వేయిస్తామన్నారు.



# ఎల్లలు దాటుతున్న బండరాళ్ల రవాణా! పట్టించుకునే అధికారులే లేరు..

**రౌతులపూడి, మార్చి 27( ప్రభాతవార్త ):** కాకినాడ జిల్లా, రౌతులపూడి మండలంలోనిఎస్. పైడిపాల, మల్లంపేట, ములగపూడి, ఉప్పంపాలెం క్వారీ ప్రాంతాల నుండి భారీ బండరాళ్ల ను కాకినాడ సెజ్, అనకాపల్లి జిల్లారాంబిల్లి ప్రాంతాలకు రవాణా చేస్తున్నారు. అంతేకాకుండా కాకినాడ పోర్ట్ నుండి బంగ్లాదేశ్ కు షిప్ ద్వారా రవాణా చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం రవాణా చేసే సమయంలో తీసుకోవాల్సిన నిబంధనలు ఎవరు పాటించడం లేదు. సుప్రీంకోర్టు ఆదేశాలను పట్టించుకోవటం లేదు. రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికులను భయభ్రాంతులకు గురి చేసే విధంగా బండరాళ్లను రవాణా సాగించేస్తున్నారు. ఏ అధికారులు మా వైపు కన్నెత్తి చూడరనేదీమాను వ్యక్తం చేస్తూ మూడు పువ్వులు ఆరు కాయలు వలే బినామీ వ్యాపారులు సొమ్ములు చేసుకుంటున్నారు. బండరాయి రోడ్డుపై జారిపడితే ప్రయాణికులు ప్రమాదం కొని తెచ్చుకున్నట్లే అనే విధంగా రవాణా చేస్తున్నారు. లారీ కంపెనీ మ్యానుఫ్యాక్చరింగ్ బాడీ కంటే అదనపు ఎత్తును తయారు చేయించి అధిక లోడు రవాణా చేస్తున్నారు. ఈ బండరాళ్ల రవాణాపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# ఇంటర్మీడియట్ విద్యాస్థాయిలో సిబిఎస్ఇ సిలబస్ !

**విజయవాడ, మార్చి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** ఇంటర్మీడియట్ విద్య స్థాయిలో సీబీఎస్ఈ సిలబస్ ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసింది. ఇందుకనుగుణంగా ఏప్రిల్ 1వ తేదీ నుంచి ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు సంబంధించి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభించనుంది. ఏప్రిల్ ఏడోతేదీ నుంచే ఓరియంటేషన్ తరగతులు మొదలు కానున్నాయి. ప్రస్తుతం పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి తద్వారా ప్రవేశాలు పెంచేందుకు ఇంటర్ విద్యాశాఖ ఇప్పటికే ప్రణాళికలు రూపొందించింది. ఇంటర్ ప్రథమ సంవత్సరం సీబీఎస్ఈ పుస్తకాలను ప్రభుత్వం ఉచితంగా అందించనుంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా వాటితోపాటు నోటు పుస్తకాలు, రికార్డు షీట్లు ఉచితంగా ఇవ్వనున్నారు. ఇప్పటికే మధ్యాహ్న భోజన పథకం అమలవుతోంది. పదో తరగతి విద్యార్థులకు సెమిస్టర్ విధానంలో పుస్తకాల ఏర్పాటు తరహాలోనే ఇంటర్ విద్యార్థులకు ఫిజిక్స్, కెమిస్ట్రీ కలిపి ఒక పుస్తకం బోటనీ, జువాలజీ కలిపి మరో పుస్తకంగాను, గణితం 1ఏ గణితం 1బిని కలిపి ఒకే పుస్తకంగాను రూపొందించనున్నారు. కొత్తగా ఎంబైపీసీ సైతం అమలు చేయనున్నారు. ద్వితీయ సంవత్సర విద్యార్థులకు యథావిధిగా పాత సిలబస్‌లోనే పాఠ్యాంశాలు బోధించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల శ్రేయస్సు, అభివృద్ధే ధ్యేయంగా నూతన విద్యావిధానాన్ని అమలు పరుస్తోందని తిరుపతి ఆర్ఐవో ప్రభాకర్ రెడ్డి తెలిపారు. తద్వారా వారిలో నైపుణ్యం పెరిగి విజ్ఞానవంతులుగా ఎదుగుతారన్నారు. సీబీఎస్ఈ సిలబస్ ద్వారా విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధిస్తారు. దీనికి సంబంధించి జిల్లాలో అధ్యాపకులకు త్వరలో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తామని వివరించారు.

# గాండ్ల పెంట ఎంపిపి టిడిపి ఖాతాలోకి వెళ్లనుందా?

## - వ్యూహాన్ని రచించడంలో వైఎస్సార్సీ ఫెయిల్ అయిందా..

**అనంతపురం, మార్చి 27 ప్రభాతవార్త బ్యూరో** కదిరి నియోజకవర్గం గాండ్లపెంట మండల ఎంపిపి స్థానానికి గురువారం ఎన్నికలు జరగాల్సి ఉండగా కోరం లేక వాయిదా పడ్డాయి. శుక్రవారం తిరిగి ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. గాండ్లపెంట మండలంలో ఏడు ఎంపిటిసిలు ఉండగా ఆరు ఎంపిటిసిలను వైసిపి, ఒక ఎంపిటిసిని టిడిపి చేజిక్కించుకుంది. ఇప్పటి వరకు ఎంపిపిగా వైసిపి వారే ఉన్నారు. గాండ్లపెంట ఎంపిపి ఉప ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని వైసిపి కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మక్బుల్ పర్యవేక్షణలో ఎంపిటిసిలను క్యాంపుకు తీసుకెళ్లినట్లు సమాచారం. అయితే గురువారం రోజు సరైన సమయానికి వైసిపి వారు నామినేషన్లు వేయకపోవడంతో ఎన్నికలు వాయిదా పడినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఎన్నికలు జరగనున్నాయి. ఇదిలా ఉండగా ఆరు మంది ఎంపిటిసిలలో ఉదయానికే ఒక ఎంపిటిసి టిడిపి వర్గీయుల ఆధీనంలోకి వెళ్లినట్లు తెలిసింది. మరో ఇద్దరు వైసిపి ఎంపిటిసిలను టిడిపి వారు తమవైపు తిప్పుకున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో గాండ్లపెంట ఎంపిపి స్థానం టిడిపి ఖాతాలోకి వెళ్లే అవకాశం కనిపిసుస్తన్నట్లు తెలుస్తోంది. వైసిపి నాయకులు సరైన వ్యూహాలు రచించక పోవడం వల్ల టిడిపి వారి ప్రలోభాలకు వైసిపి ఎంపిటిసిలు వెళ్లినట్లు తెలుస్తోంది. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ప్రత్యేక దృష్టి పెట్టిగాండ్ల పెంట ఎంపిపి స్థానాన్ని చేజిక్కించుకోవాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. రాప్తాడు నియోజకవర్గం రామగిరి ఎంపిపి స్థానానికి గురువారం కోరం లేక ఎ న్నికలు వాయిదా పడ్డాయి. ఈనేపథ్యంలో శుక్రవారం ఈ స్థానానికి ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ ఎంపిపి స్థానం విషయంలో టిడిపి, వైసిపి వర్గాలు గొడవ పడటంతో టెన్షన్ వాతావరణం నెలకొంది. మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షులు ఉషాశ్రీచరణ్, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ తదితరులతో కలిసి రామగిరి మండల వైసిపి ఎంపిటిసి ఎంపిపిలు గురువారం పెనుకొండకు చేరుకుని అక్కడ పోలీసు అధికారుల వద్ద హాజరై, ఆ తర్వాత కర్ణాటకకు క్యాంపు వెళ్లినట్లు తెలిసింది.

# దేశంలోనే ఎపి ముందుండాలనేది సిఎం చంద్రబాబు లక్ష్యం

## - ప్రజల నుంచి మేం ఏమీ ఆశించం.. గంజాయి విక్రయిస్తే ఒక్క ఉతుకు ఉతకండి: నారా భువనేశ్వరి



కుప్పం మండలం జరుగు గ్రామంలో మహిళలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న సిఎం సతీమణి నారా భువనేశ్వరి

**కుప్పం, మార్చి 27 ప్రభాతవార్త** దేశ ంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముందుండాలనేది సిఎం చంద్రబాబునాయుడు లక్ష్యమని సిఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. గురువారం కుప్పం మున్సిపల్ పరిధి మోడల్ కాలనీ, కెడిపల్లి, జరుగు పంచాయతీల్లో ఆమె పర్యటించి మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. పోలవరం ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేయాలని సిఎం చంద్రబాబు దృష్టి పెట్టారన్నారు. అలాగే రాజధాని అమరావతి నగర నిర్మాణం పూర్తికి కృషి చేస్తున్నారన్నారు. 2019-24మధ్య చంద్రబాబునాయుడే సిఎంగా ఉంటే రాష్ట్రం నెంబర్‌వన్‌గా ఉండేదన్నారు. అయితే ఆయన నిరుత్సాహం చెందక రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. ఐదేళ్ల వైఎస్సార్సీ పాలనలో ప్రజలు రోడ్లపై రావాలంటే భయపడేవారన్నారు. నేడు చంద్రబాబు పాలనలో ప్రజలు సంతోషంగా తిరుగుతున్నారన్నారు. వైఎస్సార్సీ పాలనలో రాష్ట్రానికి వచ్చిన పారిశ్రామికవేత్తలు కూడా వెళ్లిపోయారన్నారు. నేడు సిఎం చంద్రబాబుపై నమ్మకంతోనే ఇతర దేశాలు, రాష్ట్రాలనుంచి ఎపికి పెట్టుబడులు వస్తున్నాయన్నారు. తాము ఏమీ ఆశించేది లేదని ప్రజలకు మేలు చేయాలన్నదే తమ తపన అని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. వైకాపా పాలనలో సంక్షేమ పథకాలు ఆగాయని అయితే మరలా సిఎం చంద్రబాబు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి జిల్లాకు పరిశ్రమలు తేవాలని ఆయన కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని మహిళలకు సిఎం చంద్రబాబు గౌరవం తెచ్చారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముప్పై ఏళ్ల క్రితం డ్వాక్రా సంఘాలు స్థాపించారన్నారు. తాను కూడా గతంలో ఇంటికే పరిమితం అయ్యేదాన్నని అనంతరం బాబు ప్రోత్సాహంతో వ్యాపార రంగంలో అడుగుపెట్టానని పేర్కొన్నారు. మహిళలు తమ వద్ద డబ్బులేదనే విషయం ఉండరాదని మహిళలను అన్ని విధాలా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. గంజాయి విక్రయిస్తే ఒక్క ఉతుకు ఉతకండి : గ్రామాల్లో ఎవరైనా గంజాయి విక్రయాలు చేపడితే మహిళలంతా చేయిచేయి కలిపి ఒక్క ఉతుకు ఉతకాలని నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు. గత వైఎస్సార్సీ పాలనలో 20-30వేల కోట్ల విలువ చేసే గంజాయి ఎగుమతయ్యేదని, విచ్చలవిడిగా విక్రయాలు జరిగేవన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో గంజాయి విక్రయాలపై చర్యలు చేపట్టారన్నారు. అంతకుముందు గ్రామాల్లో నారా భువనేశ్వరికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్,

ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, సలహాదారు నరేష్‌చారి, రాష్ట్ర నేత డా॥ బిఆర్ సురేష్‌బాబు, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు, మండల టిడిపి అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, నేతలు సాంబశివం, డా॥ వెంకటేష్, రామచంద్ర, మహేంద్ర, సోమశేఖర్, గనిఉల్లా, నబీఉల్లా, నాగభూషణం, కార్పోరేషన్ డైరెక్టర్ రాజగోపాల్, మహిళా నేతలు పాల్గొన్నారు.

# హైకోర్టు మెట్లెక్కిన టెన్త్ డిబార్ విద్యార్థిని

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 27:** నల్లగొండ జిల్లా నకిరేకల్ లో పదో తరగతి పరీక్షా పత్రం లీకేజీ వ్యవహారం ఎట్టకేలకు తెలంగాణ హైకోర్టు కు చేరింది. ఇప్పటికే ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు మొత్తం 11 మందిపై కేసులు నమోదు చేశారు. అదేవిధంగా పేపర్ లీకేజీకి సహకరించిందంటూ విద్యార్థిని ఝాన్సీ లక్ష్మిని అధికారులు డీబార్ చేశారు. అయితే, మొత్తం వ్యవహారంలో తన తప్పేమీ లేదని, పరీక్షకు అనుమతించాలని ఝాన్సీ లక్ష్మి అధికారులను వేడుకుంది. ఎవరో ఆకతాయిలు వచ్చి కిటికీ దగ్గర ఎగ్జామ్ రాస్తున్న తనను బెదిరించి ప్రశ్నాపత్రాన్ని ఫోటో తీసుకుని వెళ్లారని వాపోయింది. ఫోటోలు తీసిన వ్యక్తులు ఎవరో తెలియదని బాధితురాలు కన్నీళ్లు పెట్టింది.

# పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ జరపాలి

## క్రిస్టియన్ సంఘాల డిమాండ్




పాస్టర్ ప్రవీణ్ అంతిమయాత్రలో పాల్గొన్న క్రిస్టియన్లు, అభిమానులు

**హైదరాబాద్ (కంటోన్మెంట్), మార్చి 27, ప్రభాతవార్త:** రాజమండ్రిలో ఇటీవల అనుమానస్పదస్థితిలో మృతి చెందిన పాస్టర్ పగడాల ప్రవీణ్ భౌతిక కాయాన్ని సికిందరాబాద్ సెంటనరీ బాప్టిస్ట్ చర్చిలో గురువారం సందర్శకుల కోసం ఉంచారు. సెంటనరీ బాప్టిస్ట్ చర్చికి చెందిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున పాస్టర్లు, క్రిస్టియన్లు తరలివచ్చి సంతాపం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా పలు చర్చిల పాస్టర్లు, ఫాదర్లు మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ మరణం క్రైస్తవ లోకానికి తీరనిలోటన్నారు. అనుమా నస్పద స్థితిలో ప్రవీణ్ మృతి చెందడం క్రైస్తవ సమాజాన్ని తీవ్రంగా కలిచివేసిందన్నారు. కొంతమంది మతో న్మాద శక్తులు ఆయనను హత్యచేసి రోడ్డు ప్రమా దంలో మృతి చెందినట్లు ప్రకటించారు. ప్రవీణ్ హత్యపై సమగ్రవిచారణ జరిపి నిందితులను అరెస్టు చేయాలన్నారు. దేశంలో శాంతిభద్రతలు దెబ్బతినడంతో పాటు క్రైస్తవులకు రక్షణ లేకుండా పోయిందన్నాం అనుమానస్పదస్థితిలో మృతి చెందిన పగడాల ప్రవీణ్ మరణవార్త తెలియగానే గురువారం సికిందరాబాద్ బాప్టిస్ట్ చర్చికి ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు పాస్టర్ కె.ఎ పాల్, బ్రదర్ అనీల్, మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర్ రావు, ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎం. రాజీవ్ సాగర్, ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు గద్దపాటి విజయరాజు, ఉపాధ్యక్షుడు డేవిడ్ కడారి, కుల వివక్ష వ్యతి రేక పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు, బాప్టిస్ట్ చర్చి అధ్య క్షుడు క్యాలిస్టర్, ప్రధాన కార్యదర్శి సోలమన్ లతోపాటు వేలాదిమంది క్రిస్టియన్లు తరలివచ్చి సంతాపం వ్యక్తం చేశారు.

# ఇంటర్ తరువాత ఏం చదవాలి?

## నేడు టి-శాట్‌లో ప్రత్యేక లైవ్

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని విద్యార్థులు ఇంటర్మీడియట్ పూర్తి చేసిన తరువాత ఏ కోర్సులను చదవాలని విద్యార్థులు ఆందోళన పడుతుంటారు. అటువంటి వారి కోసం టి-సాట్ ప్రత్యేకంగా ఇంటర్మీడియట్ తరువాత ఏ కోర్సులను చదవాలనే అంశాలపై నేడు(శుక్రవారం) ప్రత్యేక లైవ్ షోను నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన విషయాన్ని టి-శాట్ సిఇఒ వేణుగోపాల్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ విద్య పూర్తి చేశాక విద్యార్థులు ఏ కోర్సు చదవాలనే సందిగ్ధం వీడేందుకు టి-శాట్ నెట్‌వర్క్ ప్రత్యేక లైవ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఇంటర్ విద్య పూర్తి చేశాక ఏ కోర్స్ చదవాలి, సైన్స్, మ్యాథ్స్ లేదా ఏ ఇతర వృత్తి విద్య కోర్సులు ఎంచుకోవాలనే విషయమై అవగాహన కల్పించేందుకు తెలంగాణ బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఆధ్వర్యంలో నిర్మాణ్, ఆస్మాన్ ఫౌండేషన్ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని సీఈవో తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటల నుండి టి-శాట్ నిపుణలో జరిగే ప్రత్యేక లైవ్ కార్యక్రమంలో ఇదే అంశంపై నిపుణులు ప్రత్యేక సలహాలు సూచనలు అందించనున్నారని వేణు ప్రకటనలో పేర్కొన్నారు. సుమారు 10 లక్షల మంది ప్రభుత్వ, ప్రయివేటు విద్యార్థులు ఈ యేడాది ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు హాజరయ్యారని, వారి భవిష్యత్‌ను నిర్ణయించే సరైన నిర్ణయాన్ని సూచించే విధంగా ప్రసార కార్యక్రమం ఉంటుందన్నారు. కార్య క్రమాన్ని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగ పరుచుకోవాలని టి-సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి పత్రిక ప్రకటనలో కోరారు. లైవ్ ప్రసారాలు టి-సాట్ నెట్వర్క్ చానళ్లతో పాటు టి-సాట్ యాప్, యూట్యూబ్‌లో అందుబాటులో ఉంటాయన్నారు. భారత రాజ్యాంగంపై ప్రత్యేక ప్రసారాలు భారత పౌరులు అత్యంత ప్రాధాన్యంగా భావించే భారత రాజ్యాంగంపై టి-సాట్ ప్రత్యేక ప్రసారాలు అందించనుంది. భారత రాజ్యాంగం రూపకల్పన, నిర్మాణం, ప్రాథమిక సూత్రాలు, కేంద్రరాష్ట్రాల మధ్య సంబంధాలు తదితర ప్రధాన అంశాలపై 30 నిమిషాల నిడివిగల సుమారు 15 ఏపిసోడ్స్ ప్రసారం కానున్నాయని తెలిపారు. ఈ నెల 29వ తేదీ శనివారం మధ్యాహ్నం ఒంటి గంట నుండి ఒంటి గంటన్నర వరకు నిపుణ, తిరిగి సాయంత్రం 6 గంటల నుండి ఆరున్నర గంటల వరకు విద్యలో ప్రసారమవుతాయన్నారు. రాజ్యాంగాన్ని రూపొందించి సుమారు 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా కొత్త సమాజానికి రాజ్యాంగం ప్రాధాన్యతలు తెలియజెప్పేందుకు టి-సాట్ ప్రయత్నిస్తోందని.. ఈ అవకాశాన్ని విద్యార్థులు, యువత తప్పనిసరిగా వినియోగించుకోవాలని వేణుగోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో సూచించారు.

## ఎమ్మెల్యే కన్నాకు వినతిపత్రం అందజేసిన ముస్లిం నాయకులు



**సత్తెనపల్లి, మార్చి 27 (ప్రభాతవార్త) :** ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణకు మైనార్టీ సోదరులు, ముస్లిం పెద్దలు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలుకు తమ వినతులను అందించాలన్నారు. అదే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్ళాలన్నారు. అసెంబ్లీలోనూ, పార్లమెంట్ సమావేశాల్లోనూ వక్ఫ్‌బోర్డు సవరణ చట్టం రద్దు చేయాలన్నారు. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ముస్లిం సోదరుల అభిప్రాయాన్ని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ఆలోచన చేసేందుకు కృషి చేస్తామని తెలియజేశారు.

## ఆర్థిక సహాయం అందజేసిన జనసేన నాయకులు



**సత్తెనపల్లి, మార్చి 27 (ప్రభాతవార్త) :** మండలంలోని ధూళిపాళ్ళ గ్రామం భాగ్యనగర్ కాలనీలో నివాసం ఉంటున్న కుటుంబానికి జనసేన నాయకులు బొర్రా వెంకట అప్పారావు గురువారం ఆర్థిక సహాయం అందజేశారు. ఊటుకూరి లలిత మృతిచెందడంతో సమాచారం తెలుసుకొని కుటుంబసభ్యులకు ఆర్థిక సహాయాన్ని నాయకులు వెంకట అప్పారావు అందజేశారు. కార్య క్రమంలో పార్టీ మండల అధ్యక్షులు నాదెండ్ల నాగేశ్వరరావు, పూర్ణ పాల్గొన్నారు.

## అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తా

**-బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ బాజిసాహెబ్**

**పొన్నూరు, మార్చి 27,ప్రభాతవార్త:** పొన్నూరు బార్ అసోసియేషన్ అభివృద్ధికి, న్యాయవాదుల



సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నూతనంగా గెలుపొందిన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ బాజిసాహెబ్ అన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన అధ్యక్షుడిని, ఇతర కార్యవర్గ సభ్యులను గురువారం జరిగిన కార్యక్రమంలో న్యాయవాదులు, న్యాయవాది గుమాస్తాల నాయకులు ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా షేక్ బాజిసాహెబ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ఓటు వేసిన న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి వెన్నుదన్నుగా నిలుస్తానన్నారు. స్థానికంగా ఉన్న కోర్టుల్లో శిథిలావస్థకు చేరాయని, వీటి స్థానంలో నూతన భవనాల నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు షేక్ బాజిసాహెబ్‌ను, ఉపాధ్యక్షుడు పులివర్తి వసంతబాబును, ప్రధానకార్యదర్శిగా పొందుగల చైతన్య, సంయుక్త కార్యదర్శిగా ఎంహెచ్ఎస్ సాయిబాబు, కోశాధికారి నామా విద్యాధర్‌లను దుశ్శాలువాలతో, బొకేలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. న్యాయవాది గుమాస్తాల సంఘం నాయకులు నూతన కమిటీని ప్రత్యేకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు పొందుగల జయరాజు, మల్లెల ఈరేసు, చిల్లర నాగరాజు, దేవరపల్లి కోటేశ్వరరావు, యామా కృష్ణ, సదానందరావు, న్యాయవాది గుమాస్తాలు పులిపాక రామారావు, బిల్లా హేమంతకుమార్, సుబ్బారావు, మస్తాన్, రేపల్లె శ్రీనివాసరావు తదితరులున్నారు.

## రామారావు మృతి పార్టీకి తీరని లోటు

**-ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్**



**పొన్నూరు, మార్చి 27,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ములుకుదురు గ్రామానికి చెందిన వడ్లమూడి నీటి సంఘం ఉపాధ్యక్షుడు, దండమూడి నీటి సంఘం అధ్యక్షుడు బొలగాని రామారావు మృతి పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. రామారావు మృతి వార్త విన్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్ హుటాహుటిన ములుకుదురు వెళ్ళి రామారావు మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. రామారావు పార్టీ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారన్నారు. పార్టీ మంచి నాయకుడిని కోల్పోయిందన్నారు. ఎమ్మెల్యే వెంట నాయకులు బొర్రు రామారావు, మాదల వెంకటేశ్వరరావు, బండ్లమూడి బాబూరావు, చలమశెట్టి సీతారామయ్య, నాయకులు, కార్యకర్తలున్నారు.

## క్రైస్తవులపై దాడులను అరికట్టాలి

**-క్రైస్తవ సంఘాల నాయకుల శాంతి ర్యాలీ**



**పొన్నూరు, మార్చి 27,ప్రభాతవార్త:** క్రైస్తవులపై, దైవజనులపై, మందిరాలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరుతూ క్రైస్తవ సంఘాల నాయకులు చేబ్రోలు తహశీల్దార్ శ్రీనివాసశర్మకు, ఎస్సై వెంకటకృష్ణకు వినతిపత్రం అందజేశారు. దైవజనులు పగడాల ప్రవీణ్‌కుమార్ అనుమానాస్పద మృతిపై నిజానిజాలను నిగ్గు తేల్చాలని, దర్యాప్తును వేగవంతం చేసి అసలైన దోషులను శిక్షించాలని వారు కోరారు. పగడాల ప్రవీణ్ అనుమానాస్పద మృతికి నిరసనగా శాంతి ర్యాలీ నిర్వహించారు. నారాకోడూరు నుంచి ర్యాలీగా చేబ్రోలు వచ్చి తహశీల్దార్‌కు, స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు వినతిపత్రాలను అందజేశారు. క్రైస్తవ సంఘాల నాయకులు పాస్టర్లు మార్కు, మోషే, పౌలు, ఆర్‌సీఎం డైరెక్టర్ రత్నశ్రీ తదితరులు నాయకత్వం వహించారు.

## జేజే, ఫోక్సో, చైల్డ్‌ట్రాఫికింగ్, దత్తత చట్టాలపై అవగాహన

**సత్తెనపల్లి, మార్చి 27 ప్రభాతవార్త :** పట్టణంలోని టిటిడి కళ్యాణ మండపంలో గురువారం డివిజన్ స్థాయి శిక్షణా కార్యక్రమాన్ని




నిర్వహించారు. గ్రామస్థాయిలోని సిఎంపివోలకు శిక్షణను డిసిపిఓ శౌరిరాజు ఆధ్యక్షతన అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథిగా జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ అధికారి ఉమాదేవి హాజరయ్యారు. ప్రధానంగా జేజే యాక్ట్, ఫోక్సో యాక్ట్, పిసిపిఎన్‌డిటి యాక్ట్, చైల్డ్ ట్రాఫికింగ్, దత్తత చట్టాల గురించి నిబంధనలను తెలియజేశారు. శిశు గృహ సిబ్బంది ఆయా అంశాలపై వివరాలను తెలియజేశారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మార్చి 7వతేదీన జరిగిన జిల్లాస్థాయి బాలల సంక్షేమం, పరిరక్షణ కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలను హాజరైన వారికి వివరించారు. కార్యక్రమంలో గ్రామస్థాయి అధికారులైన పంచాయితీ సెక్రటరీలు, విఆర్‌ఓలు, మహిళా పోలీసులు, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు. అదే విధంగా వైద్యశాఖ నుండి డిఈఎంఓ సాంబశివరావు, విద్యాశాఖ నుండి ఎంఈవోలు శ్రీనివాసరావు, రాఘవేంద్రరావు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారులు, సిడిపిఓలు హాజరయ్యారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి



**నరసరావుపేట టౌన్, మార్చి 27 ప్రభాతవార్త :** పట్టణంలో జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గురువారం రాత్రి హాజరయ్యారు. పనసతోటలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో స్వయంగా ముస్లిం సోదరులకు భోజనం వడ్డించి శుభాకాంక్షలను తెలియజేశారు. ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన ముస్లిం యూత్ నాయకులను అభినందించారు. కఠిన ఉపవాసదీక్షలు నిర్వహించిన కుటుంబాలకు అల్లా ఆశీస్సులు అందిస్తాడని తెలిపారు. రంజాన్ పర్వదినం స్నేహానికి, ఐకమత్యానికి పెద్దపీఠ వేస్తుందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ముస్లిం సోదరులు ఉన్నారు.

## తాడేపల్లి వ్యక్తికి ఉత్తమ కార్టూన్ అవార్డు

**తాడేపల్లి,మార్చి 27,ప్రభాతవార్త :** ఉత్తరాంధ్ర కోస్తా కార్టూనిస్టుల ఫోరం విశాఖపట్నం హాస్యానందం సౌజన్యంతో శ్రీ విశ్వావసు నామ ఉగాది 2025సంవత్సరం సందర్భంగా నిర్వహించిన కార్టూన్ల పోటీలో ఉత్తమ కార్టూనిస్టుగా ఐ.నాగేశ్వరరావు ఎంపిక చేయబడి బహుమతి అందుకున్నారు.కెబిఎన్ కళాశాల విజయవాడలో ఈ బహుమతి ని నార్త్ కోస్టల్ కార్టూన్ ఫోరం విశాఖపట్నం హాస్యానందం సంపాదకులు ఈ.రాము, రామశర్మ టిఆర్.బాబు,ఎస్ లక్ష్మణరావుల సమక్షంలో ఐ నాగేశ్వరరావు కార్టూనిస్టుకి బహుమతి ప్రదానం చేయడం జరిగింది.

## రాయవరం ఉపసర్పంచ్ పదవి కూటమి కైవసం

**మాచర్ల, మార్చి 27 (ప్రభాతవార్త):** మాచర్ల మండల పరిధిలోని రాయవరం గ్రామ ఉపసర్పంచ్ పదవి కూటమి ప్రభుత్వం కైవసం చేసుకుంది. ఎన్నికల అధికారి వి.కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన 1వ వార్డు సభ్యురాలు పి.వెంకటకుమారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన సభ్యురాలికి ఎన్నికల అధికారి ధ్రువీకరణ పత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ తోడ్పడతానని ఆమె అన్నారు.



# నేడు పాలకమండలి సమావేశం

**-వర్సిటీ బడ్జెట్ -పాలన పదవుల మార్పుపై చర్చ? -పదోన్నతులకు దస్త్రం సిద్ధం -పర్మినెంట్ కానీ 60ఏళ్ళు దాటిన ఉద్యోగుల తొలగింపు**

**గుంటూరు,మార్చి 27,ప్రభాతవార్త :** వర్సిటీ పాలకమండలి సమావేశం నేడు జరగనుంది.ఇన్‌చార్జి విసి ఆచార్య గంగాధరరావు అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో విశ్వవిద్యాలయ వార్షిక బడ్జెట్ ఆమోదం తెలుపనుంది.వర్సిటీలో 60సంవత్సరాలు దాటిన పర్మినెంట్ కానీ నాన్ టీచింగ్ ఉద్యోగులను తొలగించేందుకు రంగం సిద్ధం చేసినట్లు తెలిసింది.ఈ మేరకు ఇంటర్నల్ కమిటీ సంబంధిత సమాచారం సేకరించినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.ఈ అంశంపై పాలకమండలి సమావేశంలో చర్చ జరిగే అవకాశం ఉంది.అలాగే నూతన ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి అధికారులలోనూ పలువురు కోఆర్డినేటర్ల మార్పు జరిగే అవకాశం ఉన్నట్లు [illegible] వర్సిటీలో వినికిడి..కొందరు అధికారులపై ఫిర్యాదులు ప్రభుత్వానికి అందడంతో కొద్దిరోజుల క్రిత వారిని సచివాలయానికి పిలిపించి నివేదిక కోరినట్లు సమాచారం,ఈ క్రమంలోనే పాలకమండలి సమావేశంలో ఈ మేరకు చర్చ జరిగే అవకాశాలు ఉన్నట్లు తెలిసింది.వర్సిటీలో పాలనాపరమైన పదవులు మార్పు అంశం గడిచిన రెండు నెలలుగా వర్సిటీలో పుకార్లు షికార్లు చేస్తుంది.ఇందులో పలువురు అధికారులకు ఉద్వాసన పలకటం లేక పదవుల్లో స్థానచలనం కలిగించడమా అనేది తెలియాల్సి ఉంది.ఈ క్రమంలో కొందరు అధికారులు మమ్ములను ఇదే పదవుల్లో కొనసాగిస్తారో లేదో అంటూ సందిగ్ధం ప్రదర్శించడం గమనార్హం.62సంవత్సరాలు నిండిన రెగ్యులర్ విధానంలో లేని అధ్యాపకులకు ఉద్వాసన పలికే అవకాశం ఉన్నట్లు సమాచారం,ఈ క్రమంలోనే ఉద్యోగాల తొలగింపు నూతన ఉద్యోగాల కల్పన కొత్తపోస్టుల సృష్టి వంటివి పాలకమండలిలో చర్చకు వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలిసింది,ఇదిలా ఉండగా ప్రస్తుతం అధికారులంతా తాత్కాలికంగానే బాధ్యతలు నిర్వర్తించడం వల్ల ఈ అంశాలు పాలకమండలి చర్చిస్తుందా లేక వాయిదా వేస్తుందా అనేది బహిర్గతం కానుంది.



## విద్యతోనే ఉన్నత శిఖరాలు: మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

**మాచర్ల, మార్చి 27 (ప్రభాతవార్త):** విద్యతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం మాచర్ల మండలం అలుగురాజుపల్లి న్యూటన్స్ ఇంజినీరింగ్ కళాశాల 24వ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మంచి క్రమశిక్షణ, నడవడికతోనే చదువుల్లో, ఉన్నత ఉద్యోగాల్లో యువత రాణించగలరని పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ విద్యావ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారని నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా ఎన్డీయే ప్రభుత్వం పనిచేస్తుందని వెల్లడించారు. ఐటీ రంగంలో విస్తారమైన అవకాశాలు ఉన్నాయన్నారు. సాఫ్ట్‌వేర్ కోర్సుల్లో శిక్షణ పొంది, ఆరు నెలల్లో ఉద్యోగం సాధించవచ్చని విద్యార్థులకు వివరించారు. కష్టపడైనా ఇష్టంగా చదివితే, మంచి ఉద్యోగాలు సాధించడమే కాకుండా, పది మందికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదుగుతారని భరోసా ఇచ్చారు. ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డిని, జూలకంటి అక్కిరెడ్డిలను ఘనంగా సన్మానించింది. కార్యక్రమంలో మాచర్ల మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## జమ్మలమడక ఉపసర్పంచ్‌గా కొండా అక్కులు



**మాచర్ల, మార్చి 27 ప్రభాతవార్త:** మాచర్ల మండల పరిధిలోని జమ్మలమడక గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నికలు గురువారం నిర్వహించారు. 12 మంది వార్డు సభ్యులు ఉన్న గ్రామ పంచాయతీలో కొండా అక్కులును ఉపసర్పంచ్‌గా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పంచాయతీ ఎన్నికల అధికారి నరేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్‌గా ఎన్నికైన కొండ అక్కులుకు ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మాచర్ల రూరల్ సీఐ ఎస్‌కే నఫీజ్‌బాష పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పెట్రోల్ బంకులకు, సినిమా హాళ్లను పరిశీలించిన గురజాల ఈర్డీవో



**మాచర్ల, మార్చి 27 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలో గురువారం ఉదయం గురజాల రెవెన్యూ డివిజనల్ అధికారి, మాచర్ల తహశీల్దారు బి.కిరణ్‌కుమార్, ఆర్ఐ, సర్వేయర్‌లతో కలిసి పట్టణంలోని శ్రీనివాస మహల్, రామాటాకీస్ థియేటర్లను పరిశీలించారు. లైసెన్సు రెనునయవల్ నిమిత్తం తనిఖీ చేశారు. అలాగే భారత్ పెట్రోల్ బంకులను, ధ్రువీకరణ పత్రాలను తనిఖీ చేశారు.

## సీఎం సహాయనిధి పేదలపాలిట సంజీవని : ఎమ్మెల్యే జూలకంటి



**వెల్దుర్తి, మార్చి 27 ప్రభాతవార్త:** సీఎం సహాయనిధి పేదల పాలిటి సంజీవని అని మాచరన్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కొనియాడారు. గురువారం వెల్దుర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని 49 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్‌కు సంబంధించిన రూ.48 లక్షల 80 వేల నగదు చెక్కులను ఆయన అందజేశారు. నిరుపేదల వైద్య ఖర్చుల కోసం ఆపన్నహస్తంలా ఉన్న సీఎం సహాయనిధిని ఆపదలో ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓక్ బ్రిడ్జి స్కూల్ ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయం : చలమారెడ్డి

**మాచర్ల, మార్చి 27 ప్రభాతవార్త:** వెనుకబడిన పల్నాడు ప్రాంత విద్యార్థులు దేశంలో ప్రతిష్ట కలిగిన నవోదయ విద్యాసంస్థలో ప్రవేశం పొందడం, వారికి శిక్షణ ఇచ్చిన ఓక్ బ్రిడ్జి స్కూల్ ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయమని విద్యాసంస్థల ఛైర్మన్ కొమ్మారెడ్డి చలమారెడ్డి అన్నారు. పట్టణంలోని ఓక్ బ్రిడ్జి స్కూల్ విద్యార్థి షేక్ రెహనా నవోద ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరచి సీటు పొందిన వారిని అభినందించి ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరో తరగతి నుంచి ఇంటర్ వరకు సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ విద్యను ఉచితంగా అందిస్తారన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన విద్యార్థులను ఒకచోటకు చేర్చి విభిన్న భాష, వర్గాలను అనుసంధానం చేసి బోధన అందిస్తాయన్నారు. అధిక సౌకర్యాల మధ్య జాతీయ సమైక్యతను ప్రోత్సహించడం, సామాజిక భావనను సుసంపన్నం చేయడం నవోదయ విద్యాసంస్థల లక్షణమని చెప్పారు. ఇటువంటి సంస్థలో సీటు పొందడం, వారికి శిక్షణ అందించిన ఉపాధ్యాయుల బోధనా కృషిని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ దరయావలి, వైస్ ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి, పల్నాడు జూనియర్ కళాశాల కరస్పాండెంట్ షేక్ నాగూర్‌వలి, ఉపాధ్యాయులు రాజేశ్వరి, శ్రీనివాసరావు, అనుపమ, కవిత తదితరులు ఉన్నారు.




## మాచర్లలో నేడు స్వయం ఉపాధి రుణ అర్హత మేళా



**మాచర్ల, మార్చి 27 ప్రభాతవార్త:** స్వయం ఉపాధిలో భాగంగా బీసీ కార్పొరేషన్ల ద్వారా లబ్ధిదారులకు రుణ అర్హత మేళా ఈ నెల 28న మాచర్ల మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఫణికుమార్ తెలిపారు. ఈ మేళాలో బీసీ, ఈబీసీ, కాపు కార్పొరేషన్, జనరిక్ ఫార్మసీ లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. ఈ మేళాలో మాచర్ల పట్టణంలోని, మండలంలోని పలు బ్యాంకుల మేనేజర్లు, అధికారులు, ఎంపిక కమిటీ సభ్యులు పాల్గొంటారన్నారు. మండల పరిధిలోని లబ్ధిదారులు మాచర్ల మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగే రుణ అర్హత మేళాలో పాల్గొనాలని ఎంపీడీఓ కోరారు.

## నవోదయ పాఠశాలకు ఎంపికైన విద్యార్థి అకీరానందన్‌కు అభినందన



**నాదెండ్ల,మార్చి27,ప్రభాతవార్త:** మండలంలోని గణపవరం అంబేద్కర్ కాలనీలో ఉన్న మండల ప్రాథమిక పాఠశాల విద్యార్ది కె అకీరానందన్ నవోదయ పాఠశాలకు నిర్వహించిన పోటీ పరీక్షలలో ఎంపికయ్యారు. కాగా ఆ విద్యార్దిని గురువారం మండల విద్యాశాఖాధికారి వి కృష్ణారెడ్డి పాఠశాలకు వచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆలోకం మారుతీరావు, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు జి జయపాల్, ఎ అరుణకుమారి, ఎస్ రజిని కుమారి, విద్యార్ది తండ్రి నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## యువత నూతన ఆవిష్కరణలకు నాంది కావాలి

**-గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్**

**గుంటూరు తూర్పు, మార్చి 27 ప్రభాతవార్త :** విద్యార్థుల నూతన ఆవిష్కరణలు సామాన్యులకు చేరువయ్యేలా ఉండాలని, అలాంటప్పుడు గొప్ప విజన్ కు నాందిగా మారతాయని గుంటూరు



తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ అన్నారు. గుంటూరులోని మలినేని విద్యా సంస్థలు, జీవీఆర్ అండ్ ఎస్ కాలేజీలో నిర్వహించిన ఫెస్ట్ లకు ఎమ్మెల్యే నసీర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత మలినేని కాలేజీలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పాఠాలను మాత్రమే కాకుండా ఎంచుకున్న రంగాల్లో సరికొత్త ఆలోచనలు చేస్తే విజయాలు అందుకుంటారని తెలిపారు. ఫార్మాకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, దీనిని తమ జీవితాల్లోకి అన్వయించుకోవాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ లో ఫార్మాకు మంచి అవకాశాలు ఉన్నాయని, దేశంలోని వివిధ ప్రాంతాలకు 200 రకాలకుపైగా మందులను ఏపీ నుంచే ఎగుమతి చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం అందరి ఇళ్లలో మిగిలిపోయిన మందులు చాలా ఉంటున్నాయని, వీటిని ఎలా సద్వినియోగం చేయాలనే ఆలోచనలతో వస్తే స్టార్టప్ లకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. అనంతరం జీవీఆర్ అండ్ ఎస్ కాలేజీలో మాట్లాడుతూ టెక్నాలజీ ద్వారా ప్రపంచ దిశను మార్చేయొచ్చని, దీనిని యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సీఎం చంద్రబాబు నాయుడు 1995లోనే విజన్ 2020కి నాంది పలికారని, అప్పట్లో ప్రతి ఒక్కరూ దీనిని నమ్మలేదని చెప్పారు. కానీ నేడు హైదరాబాద్ లో హైటెక్ సిటీ రూపంలో లక్షల మంది జీవితాల్లో వెలుగులు నింపిందని తెలిపారు. ఇప్పుడు హైటెక్ సిటీ వైపు ప్రపంచం చూస్తోందని పేర్కొన్నారు. గతంలో ఏ సర్టిఫికెట్ కావాలన్నా కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి అని, కానీ విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తీసుకొచ్చిన వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అరచేతిలోనే ప్రభుత్వ సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. విద్యార్థులు కూడా ఇదే విధానంలో ఆలోచనలు చేసి ప్రపంచాన్ని మీ వైపు తిప్పుకోవాలని సూచించారు. జివిఆర్ అండ్ ఎస్ కాలేజ్ ఛైర్ పర్సన్ సింధూర, మలినేని కాలేజ్ ఛైర్ పర్సన్ పెరుమాళ్, శైలజ, కరీమును, భాస్కర్ నాయుడు, వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## సమాజవాది పార్టీ ఆధ్వర్యంలో బాపట్లలో చలివేంద్రం ఏర్పాటు



**బాపట్ల,మార్చి27,ప్రభాతవార్త:** స్థానిక జిబిసి రోడ్ లోని సమాజవాది పార్టీ జిల్లా కార్యాలయం దగ్గర (మేధ కాలేజ్ ప్రాంగణం) పాదచారులు ప్రయాణికులు మొదలైన వారికి చల్లని మంచి నీటిని ఉచితంగా సరఫరా చేసే చలి వేంద్రం ఏర్పాటు చేయడం అబినందనీయమని సాల్వేషన్ ఆర్మీ విలియం బూత్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దాసరి శ్యామ్ లివింగ్ స్టన్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజవాది పార్టీ బాపట్ల ప్రజల మన్నన పొందటం చాలా హర్షనీయమని పేర్కొన్నారు కార్యక్రమ నిర్వాహకుడు సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మేద శ్రీనివాసరావు మాట్లాడుతూ ములాయం సింగ్ యాదవ్ సోషలిస్ట్ ఆశయాలకు అనుగుణంగా మాజీ ముఖ్యమంత్రి జాతీయ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ నాయకత్వ అడుగుజాడలలో పయనిస్తూ సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా శాఖ సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతుందని తెలియజేశారు మంచినీరు కూడా డబ్బు పెట్టి కొనవలసిన పరిస్థితి ఏర్పడిన రోజులలో వేసవి కాలంలో ప్రయాణికుల దాహార్తి ని తీర్చడానికి చల్లని మంచి నీటిని ఉచితంగా ఏర్పాటు చేయడం జరిగిందని భవిష్యత్తులో పెద్దల సహకారంతో వివిధ సామాజిక కార్యక్రమంలు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు తదనంతరం చలివేంద్రం ప్రారంభ సందర్భంగా తొలిరోజు చల్లని మజ్జిగ సుమారుగా 500 మందికి పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జెట్టి జోసెఫ్ మద్ది బోయిన తాతయ్య పిన్ని బోయిన వెంకటేశ్వర్లు బోయిన సూరిబాబు కాండ్రు శరత్ కుమార్ మొర్ల చిన వెంకటేశ్వరరావు కొమ్మన బోయిన ఫణింద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు

## అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం

**కర్లపాలెం,మార్చి27,ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించి కట్టు బట్టలతో రోడ్డుపై నిలిచిన బాధిత కుటుంబానికి తమ వంతు



అండగా నిలుస్తామని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి బత్తుల యజ్ఞ సురేష్ అన్నారు. కర్లపాలెం మండలం దమ్మనవారిపాలెం గ్రామానికి చెందిన నలమోలు అర్జునరావు ఇల్లు మంగళవారం అర్ధరాత్రి అగ్ని ప్రమాదంలో పూర్తిగా ఇల్లు కాలిపోవడంతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ సభ్యులు గురువారం కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ అగ్ని ప్రమాదంలో బాధితులకు సుమారు పది లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లినదని వాపోతున్నారు. ఈ సందర్భంగా కార్యదర్శి బత్తుల సురేష్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి కట్టుబట్టలతో రోడ్డు మీద ఉన్న బాధితులకు ఆర్థిక సహాయం అందజేయటం జరిగినది అన్నారు. రాత్రి సమయంలో ప్రమాదం సంభవించడం వలన ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని రోడ్డుపై నిలుచున్నామని, ఇంట్లో ఉన్న సామాగ్రి మొత్తం, 10 సవర్ల బంగారం అగ్నికి ఆహుతి అయినాయని అన్నారు. బాధితులకు మరికొన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి సహాయం అందించాలని కోరారు. అధికారులు, ప్రభుత్వం స్పందించి తగిన న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు మద్దిబోయిన గోపి, ట్రెజరర్ జోగి సువర్ణ రాజు, సభ్యులు నందిపాటి శ్రీరాం సునీల్, మాడసాని బాలాజీ, విన్నకోట శ్రీనివాసరావు, యాసం రాజా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెసలు,మినుములకు ప్రభుత్వం కనీస మద్దతు ధర



**కర్లపాలెం,మార్చి27,ప్రభాతవార్త:** కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామం నందు పెసలు మరియు మినుములు కొనుగోలు కొరకు రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి వై. రామ కృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా పెసలు మరియు మినుములు కనీస మద్దతు ధరకు పంట నమోదు చేసుకున్న రైతుల వద్ద నుండి కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని తెలిపారు. మినుములకు 7400 రూ క్వింటాలుకు అలాగే పెసలకు 8682 రూ క్వింటాలుకు కనీస మద్దతు ధర ప్రభుత్వం కల్పిస్తుందని సూచించారు. ప్రస్తుతం పెసలుకు బయట తక్కువ రేటు ఉన్నదని కావున రైతులు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసుకోదలచిన రైతులు వెంటనే రైతు సేవా కేంద్రంలో సిబ్బందిని సంప్రదించి వారి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిర్ణయించిన నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పెసలు లేదా మినుములను ఉంచాలని, దాని కొరకు ఉపయోగపడే జల్లిడలు కొనుగోలు కేంద్రం వాళ్ళు ఏర్పాటు చేస్తారని తెలిపారు. రైతు సేవా కేంద్రం సిబ్బంది మరియు జిడిసిఎమ్ఎస్ ఏజెన్సీ వాళ్ళు చొరవ తీసుకొని రైతులకు విస్తృతంగా దీనిపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుమంత్ కుమార్, విస్తరణ అధికారి భాగ్యలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో రుణ అర్హత మేళాకు 280 దరఖాస్తులు

**వెల్దుర్తి, మార్చి 27 ప్రభాతవార్త:** స్వయం ఉపాధిలో భాగంగా బీసీ కార్పొరేషన్ల ద్వారా లబ్ధిదారులకు రుణ అర్హత మేళా వెల్దుర్తి ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం జరిగింది. ఈ మేళాకు 280 దరఖాస్తులు రాగా 215 మంది లబ్ధిదారులు హాజరైనట్లు ఎంపీడీఓ ప్రసాదరావు తెలిపారు. ఈ మేళాలో బీసీ, ఈబీసీ, కాపు కార్పొరేషన్, జనరిక్ ఫార్మసీ లబ్ధిదారుల ఎంపిక జరిగింది. ఈ మేళాలో వెల్దుర్తి మండలం పరిధిలోని పలు బ్యాంకుల మేనేజర్లు, అధికారులు, ఎంపిక కమిటీ సభ్యులు లబ్ధిదారులను ఎంపిక చేశారు.

## మహిళల ఛాలెంజ్ ట్రోఫీలో..
# జెమీమా టీమ్ 409 వద్ద డిక్లేర్

**న్యూఢిల్లీ:** జాతీయ సీనియర్ చాలెంజర్ ట్రోఫీలో స్నేహ రాణా సారథ్యంలోని గ్రూప్ డి 83 పరుగులతో వెనుకబడింది. జెమీమా రోడ్రిగ్స్ కెప్టెన్సీలోని టీమ్ సి 9 వికెట్ల నష్టానికి 409 పరుగులతో ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. ఈ మ్యాచ్‌లో రెండో రోజుఆట ముగిసే సమయానికి టీమ్ డి జట్టు 99 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 322 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో ధారా గుజ్జర్ ఎడాపెడా దుమ్మురేపింది. దీంతో (212 బంతుల్లో 103బ్యాటింగ్; 15 ఫోర్లు) అజేయ శతకంతో ధారా చెలరేగిం ది. ఇక తెలంగాణ ఆల్‌రౌండర్ గొంగడి త్రిష ఎర్రబంతితో 3రోజుల పాటు త్రుటిలో సెంచరీని చేజార్చుకుంది. త్రిష (137 బంతుల్లో 93; 15 ఫోర్లు, 1 సిక్స్) రాణించింది.కెప్టెన్ స్నేహ రాణా (28; 3 ఫోర్లు), నందిని (32; 5 ఫోర్లు), అమన్‌జ్యోత్ కౌర్ (34 బంతుల్లో 39 బ్యాటింగ్; 6 ఫోర్లు) ఫర్వాలేదనిపించారు.అంతకుముందు టీమ్ సి9 వికెట్లు కోల్పోయి 405 వద్ద తొలి ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసింది. జట్టులోనిహసబ్నిస్ సెంచరీ, అర్ధసెంచరీతో ప్రత్యర్థి గ్రూప్ డి ప్లేయర్లలో రైళ్లు పరుగెత్తించింది. హసబ్నిస్ (185 బంతుల్లో 169; 20 ఫోర్లు, 6సిక్సులు) చెలరేగగా, షఫాలీవర్మ (104 బంతుల్లో108; 19ఫోర్లు) సెంచ రీలతో కదంతొక్కారు. టీమ్ డిబౌలరల్లో త్రిష, కాశ్వీ గౌతమ్ చెరో 3 వికెట్లు పడగొట్టారు. ప్రస్తుతం చేతిలో 5 వికెట్లు ఉన్న టీమ్‌డి ప్రత్యర్థి స్కోరుకు ఇంకా 83 పరుగులు వెనుకబడి ఉంది. ధారా గుజ్జర్‌తో పాటు, అమన్‌జ్యోత్ కౌర్ క్రీజులో ఉంది.



## సెపక్‌తక్రా వరల్డ్ కప్ టోర్నీలో..
# చాంపియన్‌గా భారత్
### జపాన్‌ను ఓడించి స్వర్ణం కైవసం



**న్యూఢిల్లీ:** సెపక్‌తక్రా ప్రపంచ కప్‌లో భారత జట్టు చాంపియన్‌గా నిలిచింది. బీహార్ రాజధాని పట్నా వేదికగా జరిగిన ప్రపంచ కప్ పురుషుల రెగూ ఈవెంట్‌లో భారత జట్టు స్వర్ణ పతకం సాధించింది. సెపక్‌తక్రా ప్రపంచ కప్‌లో భారత్ పురుషుల జట్టుకు ఇదే తొలి పసిడిపతకం కావడం విశేషం. కాగా, స్వదేశంలో జరిగిన ఈ టోర్నమెంట్‌లో భారత్ ప్లేయర్లు మొత్తం 7 పతకాలు సాధించారు. పురుషుల రెగూ ఫైనల్లో భారత్ 11-15, 15-11, 17-14 తేడాతో జపాన్‌పై విజయం సాధించి బంగారు పతకం కైవసం చేసుకుంది. తొలి సెట్లో ఓడి వెనుకబడిన భారత జట్టు, ఆ తర్వాత పుంజుకొని వరుసగా రెండు సెట్లు నెగ్గి విజేతగా నిలిచింది. ఈ క్రీడలో భారత జట్టు చక్కటి ప్రదర్శన కనబర్చింది. కేవలం స్వర్ణంతో సరిపెట్టు కోకుండా, ఈ ప్రపంచ కప్‌లో మరో 6 పతకాలు కూడా కైవసం చేసుకుంది. మహిళల డబుల్స్ విభాగంలో రజతం, పురుషుల డబుల్స్, మహిళల రెగూ, మిక్స్డ్ క్వాడ్,మహిళల క్వాడ్, పురుషుల క్వాడ్ విభాగాల్లో కాంస్య పతకాలు నెగ్గింది. స్వదేశంలో జరిగిన సెపక్‌తక్రా ప్రపంచ కప్‌లో స్వర్ణం దక్కించుకుని భారత్ ప్రతిష్టను పెంచింది.




## మహిళల వన్డే వరల్డ్ కప్:
# 8 దేశాలు: 31 మ్యాచ్‌లు
### సెప్టెంబర్ 29 నుండి అక్టోబర్ 26 వరకు

**న్యూఢిల్లీ:** మహిళల వన్డే వరల్డ్ కప్-2025 టోర్నీకి భారత్ నాలుగో సారి ఆతిథ్యమివ్వనుంది. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఆధ్వర్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) నిర్వహించనున్న ఈ మహిళల వన్డే వరల్డ్ కప్ తేదీలు దాదాపు ఖరారయ్యాయి. ఈ ఏడాది సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 26 వరకు ఈ టోర్నమెంట్ జరగనుంది. ఈ తేదీలను ఐసీసీ, బీసీసీఐ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఎనిమిది దేశాలకు చెందిన జట్ల మధ్య ఈ వన్డే వరల్డ్ కప్ జరగనుంది. మొత్తం 31 మ్యాచ్‌లు జరుగుతా యి. ఆతిథ్యదేశం భారత్‌తో పాటు, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, దక్షి ణాఫ్రికా, శ్రీలంక జట్లు ఇప్పటికే ఈ మెగా టోర్నీకి అర్హత సాధించాయి. ఏప్రిల్ 9 నుంచి 19 వరకు లాహోర్‌లో జరిగే క్వాలిఫయింగ్ టోర్నీ ద్వారా చివరి రెండు జట్లు ఖరారవుతాయి. క్వాలిఫయింగ్ టోర్నీలో పాకిస్తాన్, వెస్టిండీస్, స్కాట్లాండ్, బంగ్లాదేశ్, ఐర్లాండ్, థాయ్‌లాండ్ జట్లు పోటీపడనున్నాయి. ఒకవేళ పాకిస్తాన్ వరల్డ్ కప్‌కు అర్హత సాధించినట్లయితే ఈ మెగా టోర్నీని హైబ్రిడ్ మోడల్లో నిర్వహిస్తారు.

పాకిస్తాన్ జట్టు ఆడే మ్యాచ్‌ను శ్రీలంక లేదా యూఏఈలలో నిర్వహిస్తారు. ఇక ఈ ఏడాది భారత్ ఆతిథ్యమివ్వనున్న మహిళల వన్డే వరల్డ్ కప్ క్రికెట్ టోర్నమెంట్ వేదికల వివరాలు కూడా బహిర్గతమయ్యాయి. పంజాబ్ రాష్ట్రం, ముల్లాన్పూర్ లోని మహారాజా యాదవేంద్ర సింగ్ అంతర్జాతీయ స్టేడియం ఈ మెగా టోర్నీ ఫైనల్ మ్యాచ్‌కు ఆతిథ్యమివ్వనున్నట్లు తెలుస్తోంది. 34 వేల మంది ప్రేక్షకుల సామర్థ్యం గల ఈ స్టేడియం ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో పంజాబ్ కింగ్స్ జట్టుకు రెండో హోంగ్రౌండ్‌గా ఉంది. ముల్లాన్‌పూర్‌తో పాటు, విశాఖపట్నం, తిరువనంతపురం, ఇండోర్, రాయ్‌పూర్లలో వరల్డ్ కప్ మ్యాచ్‌లను నిర్వహిస్తారు. ముల్లాన్పూర్, తిరువనంతపురం, రాయ్పూర్లలో ఇప్పటివరకు మహిళల అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లు జరగలేదు.

కాగా మహిళల వన్డే వరల్డ్ కప్ టోర్నీకి గతంలోనూ భారత్ ఆతిథ్యమిచ్చింది. గతంలో భారత్ 1978, 1997, 2013లలో ఈ మెగా టోర్నీని నిర్వహించింది. ఇప్పటి వరకు వన్డే వరల్డ్ కప్ 12 సార్లు జరగ్గా, భారత్ రెండు సార్లు (2005, 2017) రన్నరప్‌గా నిలిచింది.




## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 27:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. నిన్నటి భారీ నష్టాల నుంచి కోలుకున్నాయి. ఆటో దిగుమ తులపై 25 శాతం టారిఫ్‌లు విధిస్తామని ట్రంప్ పేర్కొనడంతో ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు, బ్యాంకింగ్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో రాణించాయి. ఆటో, ఫార్మా, టెలికమ్యూనికేషన్ షేర్లు మినహా మిగిలిన అన్ని రంగాల షేర్లు రాణించాయి. నిఫ్టీ స్మాల్, మిడ్‌క్యాప్ సూచీల్లోనూ కొనుగోళ్ల మద్దతు కనిపించింది. ట్రంప్ టారిఫ్ ఎఫెక్ట్ నేపథ్యంలో జాగ్వార్ ల్యాండ్ రోవర్ మాతృ సంస్థ అయిన టాటా



మోటార్స్ షేర్లు 6 శాతం మేర కుంగాయి. జాగ్వార్ ల్యాండ్ రోవర్‌కు అమెరికా కీలకమైన మార్కెట్ కావడం ఇందుకు కారణం. సెన్సెక్స్ ఉదయం 77,087.39 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 77,082.51 77,747.46 పాయింట్ల మధ్య కదలాడిన సూచీ.. చివరికి 317.93 పాయింట్ల లాభంతో 77,606.43 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 105.10 పాయింట్లు లాభపడి 23,591.95 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.79గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్ ఇండ్ బ్యాంక్, ఎన్టీపీసీ, ఎల్‌అండ్‌టీ, అల్ట్రాటెక్ సిమెంట్‌షేర్లు లాభపడ్డాయి. టాటా మోటార్స్, సన్‌ఫార్మా, కోటక్ మహీంద్రా బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 73.61 డాలర్లు వద్ద కొనసాగగా, బంగారం ధరలు మళ్లీ పెరిగి ఔన్సు 3087 డాలర్లు వద్ద ట్రేడయింది.






మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు మార్కెట్‌లోని సంక్షోభాలకు లోబడి ఉంటాయి, స్కీముకి సంబంధించిన అన్ని డాక్యుమెంట్స్‌నీ జాగ్రత్తగా చదవండి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14